ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
ప్రకాశం 1
జిల్లా వార్తలు
బుధవారం 5, జూన్ 2024


మాగుంట


దామచర్ల


డోలా


కనిగిరిలో గులాములు చల్లుకుని, స్వీట్లు తినిపించుకుంటున్న టీడీపీ శ్రేణులు


మర్రిపూడిలో సంబరాలు చేసుకుంటున్న టీడీపీ అభిమానులు

కట్టుదిట్టంగా.. ప్రశాంతంగా..

- భారీ భద్రత మధ్య ఓట్ల లెక్కింపు
- కలెక్టర్ దినేష్‌కుమార్, ఎస్పీ సుమిత్ నిరంతర పర్యవేక్షణ

వివరాలు లోపలి పేజీల్లో..

కూటమి ప్రభంజనం

- ఒంగోలు లోక్‌సభ, పది అసెంబ్లీ స్థానాల్లో టీడీపీ గెలుపు
- స్వల్ప ఆధిక్యంతో వైసీపీకి దక్కిన ఎర్రగొండపాలెం, దర్శి
- బెడిసికొట్టిన జగన్ బదిలీల వ్యూహం
- ఆ పార్టీలో ప్రముఖులకు పరాభవం
- ఇద్దరు మంత్రులతోపాటు బాలినేని, చెవిరెడ్డిలకు భారీ ఓటమి
- టీడీపీలో స్వామి, ఏలూరి హ్యాట్రిక్ విజయం
- ఐదోసారి గెలిచిన రవికుమార్
- రెండోసారి అసెంబ్లీకి దామచర్ల, ఉగ్ర, కందుల, అశోక్‌రెడ్డి, విజయ్‌కుమార్
- తొలిసారి కొండయ్య, ఇంటూరి విజయం
- రెండు దశాబ్దాల తర్వాత ఎస్ఎన్‌పాడు, గిద్దలూరు, కందుకూరుల్లో సైకిల్ హవా

వివరాలు లోపలి పేజీల్లో..


డాక్టర్ ఉగ్ర


ముత్తుముల


కందుల


బీఎన్

ఉమ్మడి జిల్లాలో మరోసారి తెలుగుదేశం పార్టీ ప్రభంజనం సృష్టించింది. 1983, 85, 94 సార్వత్రిక ఎన్నికల్లో లభించిన స్థాయి విజయాన్ని ఈ అసెంబ్లీ ఎన్నికల్లో సొంతం చేసుకుంది. ఒంగోలు లోక్‌సభ స్థానాన్ని కూడా టీడీపీ ఆవిర్భావం తర్వాత మూడోసారి కైవసం చేసుకుంది. మొత్తంగా ఉమ్మడి జిల్లాలో 12 అసెంబ్లీ స్థానాలకుగాను 10 చోట్ల టీడీపీ అభ్యర్థులు విజయకేతనం ఎగురవేశారు. ఎర్రగొండపాలెంలో వైసీపీ అభ్యర్థి గెలుపొందారు. నువ్వా? నేనా? అన్నస్థాయిలో టీడీపీ, వైసీపీ అభ్యర్థుల మధ్య పోటీ జరిగిన దర్శి అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్‌లో ఉత్కంఠ నెలకొంది. 17 రౌండ్లు పూర్తయ్యే సరికి అక్కడ టీడీపీ కూటమి అభ్యర్థి డాక్టర్ లక్ష్మి సుమారు 880 ఓట్ల ఆధిక్యతతో ఉన్నారు. మరో మూడు రౌండ్లు మిగిలి ఉన్న సమయంలో టీడీపీ శ్రేణులు రీకౌంటింగ్‌కు డిమాండ్ చేస్తూ ఆందోళనకు దిగాయి. అయినప్పటికీ అధికారులు లెక్కింపును కొనసాగించి అక్కడ వైసీపీ అభ్యర్థి గెలుపొందినట్లు ప్రకటించారు.

ఇది ప్రజల చారిత్రాత్మక తీర్పు : నూకసాని

ఒంగోలు(కార్పొరేషన్), జూన్ 4 : రాష్ట్రంలో టీడీపీ కూటమి విజయం ప్రజల చారిత్రాత్మక తీర్పు అని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు నూకసాని బాలాజీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాకంటక పాలనకు ప్రజలు స్వస్తి పలికారన్నారు. ప్రతి ఓటరుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.



నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకుంటాను

● ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల


ధృవీకరణపత్రం అందుకుంటున్న దామచర్ల

ఒంగోలు(కార్పొరేషన్), జూన్ 4: ఎన్నికల్లో తనపై నమ్మకముంచి అత్యధిక మెజారిటీతో గెలిపించిన ఒంగోలు నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని, ప్రజలకు ఇచ్చిన మా ట ప్రకారం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి రుణం తీర్చుకుంటానని ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక రైజ్ ఇంజనీరింగ్ కళాశాలలోని కౌంటింగ్ కేంద్రంలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ ముగిసిన తర్వాత ఆయన మీడియాతో మాటాడారు. రాష్ట్రంలో సైకో పాలనకు ప్రజలు చరమ గీతం పాడారన్నారు. గడిచిన ఐదేళ్లలో అనేక అరాచకాలు చేసిన వైసీపీకి, ఆ పార్టీ అభ్యర్థులకు ప్రజలు డిపాజిట్‌లు కూడా దక్కనీయలేదని, కనీసం ప్రతిపక్ష పాత్ర కూడా పోషించే పరిస్థితి లేదని దామచర్ల చెప్పారు. విజ్ఞులైన ఓటర్లు ఇచ్చిన తీర్పు వైసీపీకి తగిన గుణపాఠమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ విజయం సాధించడం విజన్ కలిగిన చంద్రబాబు పాలనకు నిదర్శనమన్నారు. సీఎంగా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో నియోజకవర్గ అభివృద్ధికి శక్తి వంచనలేకుండా కృషి చేస్తానని, తనపై నమ్మకముంచి గెలిపించిన ప్రతి ఓటరుకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు దామచర్ల వెల్లడించారు.

అరాచక పాలనపై తిరగబడ్డ జనం : ఎమ్మెల్యే బీఎన్


విజయసంకేతం చూపుతున్న బీఎన్

ఒంగోలు, జూన్ 4(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో జగన్ నేతృత్వంలో సాగిన వైసీపీ అరాచక పాలనపై జనం తిరగబడ్డారని టీడీపీ ఎస్ఎన్‌పాడు నియోజకవర్గ ఎమ్మెల్యే బీఎన్.విజయ్‌కుమార్ పేర్కొన్నారు. అందుకు నిదర్శనమే ఈ ఎన్నికల్లో టీడీపీ కూటమి ఘన విజయమని, అదేకోవలో తాను భారీ మెజార్టీతో సంతనూతలపాడు ప్రజలు తనను గెలిపించారన్నారు. మంత్రి మేరుగ నాగార్జునపై 30,385 ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొందిన అనంతరం స్థానిక రైజ్ ఇంజనీరింగ్ కళాశాలలోని కౌంటింగ్ కేంద్రం వద్ద బీఎన్ మీడియాతో మాట్లాడారు. ఐదేళ్లపాటు రాష్ట్రంలో అవినీతి, అరాచక పాలన రాజ్యమేలిందన్నారు. తాము అంచనా వేసిన దాని కన్నా చాలా ఎక్కువ ఆగ్రహం ప్రజల్లో ఉందన్న విషయం ఈ ఫలితాలతో స్పష్టంగా అర్థం అయిందన్నారు. నియోజకవర్గ ప్రజలతో నిరంతరం తాను కలిసిమెలిసి ఉండటం, టీడీపీ కార్యకర్తల శ్రమ, జనసేన మద్దతు తన విజయానికి కారణమని పేర్కొన్నారు. ఘనవిజయం చేకూర్చిన ప్రజల కోసం మరింత ఉత్సాహంగా పని చేస్తానని, నియోజకవర్గ అభివృద్ధి, ప్రజాసమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్యకర్తల శ్రమ, ప్రజల అభిమానం మరిచి పోలేనన్నారు. కాగా ఒంగోలులోని బీఎన్ కార్యాలయానికి భారీగా పార్టీ శ్రేణులు తరలివచ్చి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

దర్శి కౌంటింగ్ కేంద్రం వద్ద టీడీపీ ఏజెంట్ల ఆందోళన

ఒంగోలు(కలెక్టరేట్), జూన్ 4: దర్శి అసెంబ్లీ నియోజకవర్గ ఓట్ల లెక్కింపులో రిటర్నింగ్ అధికారి ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ మంగళవారం రాత్రి స్థానిక రైజ్ ఇంజనీరింగ్ కళాశాల వద్ద ఆందోళన చేశారు. ఓట్ల లెక్కింపులో అనేక అవకతవకలు జరిగాయని, అందువల్ల కౌంటింగ్‌ను మరలా నిర్వహించాలని డిమాండ్ చేశారు. దీంతో ఓట్ల లెక్కింపు కేంద్రం వద్ద కాసేపు ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. రీకౌంటింగ్ నిర్వహించే వరకు వెళ్ళేదిలేదని వారు భీష్మించుకున్నారు. అయితే కౌంటింగ్‌లో ఎలాంటి లోపాలు లేవని, ఏమైనా అనుమానాలు ఉంటే చూసుకోవచ్చని అధికారులు వారికి సర్దిచెప్పి మిగిలిన రౌండ్లను లెక్కించారు.





మాగుంట కార్యాలయం వద్ద కోలాహలం


దామచర్ల జనార్దన్‌ను అభినందిస్తున్న మాగుంట శ్రీనివాసులురెడ్డి

ఒంగోలు(కలెక్టరేట్), జూన్ 4 : ఒంగోలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి కౌంటింగ్‌లో అధిక్యంతో కొనసాగుతుండటంతో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఆయన అభిమానులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలతో స్థానిక రామనగర్‌లోని మాగుంట కార్యాలయం వద్ద కోలహలం నెలకొంది. ఓట్ల లెక్కింపులో ప్రతి రౌండ్‌లో మాగుంట అధిక్యంతో కొనసాగడం, జిల్లాలోని పలు నియోజకవర్గాల్లో టీడీపీ అభ్యర్థులు గెలుపొందడంతో మాగుంట కార్యాలయంలో సంబరాలు అంబరాన్ని అంటాయి. ఓట్ల లెక్కింపు జరుగుతున్న రైజ్ కళాశాల వద్ద శాసనసభ్యులుగా గెలుపొందిన వారు మాగుంటను కలిసి అభినందించారు. అంతకుముందు విజయం సాధించి ఎమ్మెల్యేలను మాగుంట అభినందించారు.









హృదయపూర్వక శుభాకాంక్షలు
నిస్వార్థ సేవాతత్పరులు,
ఒంగోలు నియోజకవర్గాన్ని
అన్నిరంగాలలో అభివృద్ధి చేసిన
యంగ్ & డైనమిక్ లీడర్
శ్రీ దామచర్ల జనార్ధన్‌రావు గారు
రెండవసారి శాసనసభ్యునిగా
ప్రకాశం జిల్లాలోనే అత్యధిక మెజారిటీతో
గెలుపొందిన శుభసందర్భంగా
వారికి నా హృదయపూర్వక
శుభాకాంక్షలు తెలియజేస్తూ...
మీ...
శ్రీ దామచర్ల జనార్ధన్‌రావు గారు
తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు
శాసనసభ్యులు, ఒంగోలు
పల్లపోతు దుర్గాప్రసాద్(నాని)
ఒంగోలు నగర కమిటీ కోశాధికారి
AP. ఆర్యవైశ్య యువజన సంఘం ఉపాధ్యక్షులు

నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా : బీఎన్


సంతనూతలపాడు, జూన్ 4 : సంతనూతలపాడు నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్ పేర్కొన్నారు. 30వేల పైచీలుకు మెజార్టీతో గెలుపొందిన తమ ఆత్మీయనాయకుడికి అభినందనలు తెలిపేందుకు ఎస్ఎన్‌పాడు నేతలు ఒంగోలులో బీఎన్ చేత కేక్ కట్ చేయించారు.













కట్టుదిట్టంగా.. ప్రశాంతంగా..



రైజ్ ఇంజనీరింగ్ కళాశాల వద్ద పోలీస్ బందోబస్తు

భారీ భద్రత మధ్య సాగిన ఓట్ల లెక్కింపు

కలెక్టర్, ఎస్పీ నిరంతర పర్యవేక్షణ

రైజ్ కళాశాల పరిసరాలలో మోహరించిన పోలీసులు

అడుగడుగునా తనిఖీలు, ట్రాఫిక్ నియంత్రణ

జిల్లా అంతటా ఆంక్షలు.. ఒంగోలులో మరింత అధికం, సంబరాలు నిషేధం

మందకొడిగా ప్రారంభమై ఊపందుకున్న కౌంటింగ్, రాత్రి వరకు సాగిన ప్రక్రియ

ఒంగోలు, జూన్ 4 (ఆంధ్రజ్యోతి) : సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు కట్టుదిట్టంగా, ప్రశాంతంగా సాగింది. ఒంగోలు నగర సమీపంలో ఉన్న రైజ్ కళాశాల ప్రాంగణంలో మంగళవారం రోజంతా ఓట్ల లెక్కింపు కొనసాగింది. భారీగా పోలీస్ బందోబస్తు, అడుగడుగునా లోపల తనిఖీలు మొదలు నిరంతరం నిఘా, ట్రాఫిక్ మళ్లింపుతో పాటు కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్, జిల్లా ఎస్పీ గరుడ్ సుమిత్‌సునీల్ స్వీయ పర్యవేక్షణలో రాత్రివరకు ప్రక్రియ సాగింది. జిల్లాలోని ఎనిమిది అసెంబ్లీ అలాగే ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గంతో పాటు బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని సంతనూతలపాడు సెగ్మెంట్‌కు సంబంధించి పార్లమెంట్ పరిధిలోని ఓట్ల లెక్కింపును కూడా ఇక్కడ నిర్వహించారు. అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గాల వారీ ఓట్ల లెక్కింపునకు అధికారులు విడివిడిగా హాళ్లను ఏర్పాటు చేశారు. ఒక్కొక్క హాలులో 14 టేబుళ్లను ఉంచారు. ఒక్కో టేబుల్‌కు ముగ్గురేసి సిబ్బందిని నియమించారు. అలాగే పోస్టల్ బ్యాలెట్ లెక్కింపునకు ఒక్కొక్క హాలుకు ఐదు టేబుళ్లను ఏర్పాటు చేసి నలుగురు సిబ్బందిని నియమించారు. గత నెల 13న పోలింగ్ జరిగిన అనంతరం ఆయా నియోజకవర్గాల నుంచి ఈవీఎంలను తెప్పించి రైజ్ కాలేజీలో స్ట్రాంగ్ రూములలో భద్రపరిచిన అధికారులు లెక్కింపు హాళ్లను వాటి పక్కనే ఏర్పాటు చేశారు. రిటర్నింగ్ అధికారి పర్యవేక్షణలో భద్రత నడుమ ఈవీఎంలను హాలులోకి తీసుకొచ్చి ఒక్కో రౌండ్‌కు 14 ఈవీఎంలను లెక్కించారు. ఉదయం 8గంటలకు తొలుత పోస్టల్ బ్యాలెట్‌లను, 8.30 గంటలకు ఈవీఎంలలో ఓట్ల లెక్కింపును చేపట్టారు. తొలి రెండు రౌండ్లు కాస్తంత మందకొడిగా సాగినా అనంతరం ఊపందుకొని మధ్యాహ్నానికి సగానికి పైగా లెక్కింపు పూర్తయింది. ఆయా నియోజకవర్గాల్లోని పోలింగ్ కేంద్రాల సంఖ్యను బట్టి 19నుంచి 22 రౌండ్లలో లెక్కింపు సాగగా మధ్యాహ్నం మూడు గంటలకు సంతనూతలపాడు అసెంబ్లీ ఫలితాన్ని తొలిగా అధికారులు ప్రకటించారు. సాయంత్రం ఐదు గంటలకు ఒంగోలు, కనిగిరి, కొండపి, మార్కాపురం నియోజకవర్గాల ఫలితాలు వెల్లడించగా అనంతరం గిద్దలూరు, దర్శి, వైపాలెం ఫలితాలు వచ్చాయి.

ఒంగోలు పార్లమెంట్ స్థానం ఓట్ల లెక్కింపు రాత్రి వరకు సాగింది. ఈవీఎంలలో ఓట్ల లెక్కింపు ఒకటి, రెండు చోట్ల కాస్తంత జాప్యం మినహా ఒకింత వేగంగానే సాగినా పోస్టల్ బ్యాలెట్ల ఓట్ల లెక్కింపు కొంత మేర ఆలస్యంగా సాగింది. ఉదయం ఐదు గంటల నుంచే ఒక వైపు సిబ్బంది, మరో వైపు కౌంటింగ్ ఏజెంట్లు వందలాది మంది వచ్చారు. అప్పటికే పూర్తి బందోబస్తు చర్యలలో ఉన్న పోలీసులు వారందరినీ అడుగడుగునా తనిఖీలు చేసి లోపలకు అనుమతించారు. రైజ్ కళాశాలకు రెండు కిలోమీటర్ల దూరం నుంచే ట్రాఫిక్‌ను మళ్లించి కేవలం లెక్కింపు కేంద్రాల పాసులు ఉన్నవారినే అనుమతించారు. వారి వాహనాలకు ప్రత్యేక పార్కింగ్‌లు ఏర్పాటు చేశారు. లెక్కింపు కేంద్రాలు, ప్రాంగణాల్లోనూ భారీగా బ్యారికేడ్లు పెట్టి రాకపోకలు నియంత్రించారు. కలెక్టర్, ఎస్పీలు నిరంతరం ప్రాంగణంలో కలియతిరుగుతూ పర్యవేక్షిస్తూ కనిపించగా మీడియా ప్రతినిధులను మినహా ఎవ్వరిని ప్రాంగణంలోకి సెల్‌ఫోన్లను తీసుకురానివ్వలేదు. అలా రాత్రి వరకు కౌంటింగ్ ప్రక్రియ కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు మధ్య ప్రశాంతంగా సాగింది.

ఇదిలా ఉండగా కౌంటింగ్ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. ఒంగోలులో ఆంక్షలు మరింత అధికంగా అమలు చేశారు. జిల్లా అంతటా 144 సెక్షన్ అమలుతోపాటు దుకాణాలు, వ్యాపార సంస్థలు మూత నుంచి ఒంగోలుకు జనం తరలిరాకుండా చర్యలు తీసుకున్నారు.


ఒంగోలు నగరంలో మూసివేసిన దుకాణాలు



ఒంగోలు నగరంలో టీడీపీ శ్రేణుల కేరింతలు

సంతనూతలపాడులో బీఎన్ ఘన విజయం

30,385 ఓట్ల మెజార్టీ కట్టబెట్టిన ఓటర్లు

అన్ని రౌండ్లలోనూ ఆధిక్యం

పలుచోట్ల వైసీపీ కోటలు బద్దలు,

నాలుగు మండలాల్లో అనూహ్య స్పందన

జిల్లాలో తొలి ఫలితంగా వెల్లడి

బీఎన్ కార్యాలయం వద్ద కోలాహలం

ఒంగోలు, జూన్ 4(ఆంధ్రజ్యోతి): సంతనూతలపాడు అసెంబ్లీ నియోజకవవర్గం నుంచి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసిన బీఎన్ విజయ్‌కుమార్ ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించారు. ఊహించిన దాని కన్నా నియోజకవర్గ ఓటర్లు అనూహ్యంగా స్పందించి 30,385 ఓట్ల భారీ మెజార్టీ కట్టబెట్టారు. వైసీపీ తరపున బరిలో దిగిన రాష్ట్ర మంత్రి మేరుగ నాగార్జునను ఓటర్లు పూర్తిగా తిరస్కరించారు. అన్ని రౌండ్లలోను, అలాగే పోస్టల్ బ్యాలెట్‌లోను బీఎన్‌కే ఆధిక్యం లభించింది. చీమకుర్తి పట్టణ, ఆయా మండలంలోని దక్షిణ ప్రాంత గ్రామాలు, అలాగే పేర్నమిట్ట మరికొన్ని వైసీపీకి గట్టి పట్టు ఉండే కోటలు. ఈ ఎన్నికల్లో ఆ కోటలు బద్దలయ్యాయి. నియోజకవర్గంలో మొత్తం 2,14,638 మంది ఓటర్లు ఉండగా, 1,87,714 ఓట్లు పోలయాయ్యాయి. అలాగే 2,304 బ్యాలెట్ ఓట్లు వచ్చాయి. చెల్లిన 2202 బ్యాలెట్ ఓట్లలో బీఎన్‌కు 1431 ఓట్లు రాగా, నాగార్జునకు 720 మాత్రమే వచ్చాయి. ఇక ఈవీఎంలలో నిక్షిప్తమైన ఓట్లను 19 రౌండ్లలో లెక్కింపు జరగ్గా అన్ని రౌండ్లలోను విజయ్‌కుమార్‌కే ఆధిక్యం లభించింది. విజయ్‌కుమార్‌కు మొత్తం 1,04,326 ఓట్లు రాగా, నాగార్జునకు 74,652 ఓట్లు వచ్చాయి. అలాగే పోస్టల్ బ్యాలెట్ ఓట్లు 1431తో కలిసి మొత్తం మీద 30,385 భారీ మెజార్టీతో బీఎన్ గెలుపొందారు. ఒంగోలులోని రైజ్ ఇంజనీరింగ్ కళాశాలలోని కౌంటింగ్ కేంద్రంలో రిటర్నింగ్ అధికారి అయిన జేసీ గోపాలకృష్ణ నేతృత్వంలో ఎస్ఎన్‌పాడు నియోజకవర్గ ఓట్లు లెక్కింపు జరిగింది. జిల్లాలోనే తొలి ఫలితంగా ఎస్ఎన్‌పాడు వెల్లడయింది. మధ్యాహ్నం 3 గంటల సమయానికి మొత్తం లెక్కింపు ప్రక్రియను పూర్తిచేసి 30,385 ఓట్ల మెజార్టీతో విజయ్‌కుమార్ గెలుపొందినట్లు ప్రకటించిన రిటర్నింగ్ అధికారి గోపాలకృష్ణ ఆ మేరకు ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు.

గత 2014, అలాగే 2019 సార్వత్రిక ఎన్నికలలో వరుసగా 1,280, 9,086 ఓట్లతో ఓటమి చెందిన బీఎస్.విజయ్‌కుమార్ ఆ ఓటములతో కుంగిపోకుండా ప్రజల మధ్యనే ఉంటూ, కార్యకర్తలకు నిరంతరం అందుబాటులో ఉండి పని చేశారు. నియోజకవర్గంలోని గ్రామగ్రామాన ఈ ఐదేళ్లలో అనేక మార్లు పర్యటించి ప్రజలతో మమేకమై ఆయన తిరిగి ఈ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిగా పోటీ చేశారు. మొత్తం పార్టీ క్యాడర్‌ను సమన్వయంతో నడిపించడంతోపాటు ఆర్థికపరమైన అంశాలలో ఏమాత్రం వెనుకబడకుండా సాగారు. ప్రత్యర్థిగా వైసీపీ తరపున మంత్రి మేరుగ నాగార్జున బరిలో దిగినా ఏమాత్రం లెక్క చెయ్యకుండా తనదైన శైలిలో బీన్ ప్రచారపర్వంలో సాగిపోయారు. ఇవన్నీ ఈ ఎన్నికల్లో బీఎన్‌కు కలిసిరాగా, వైసీపీ ప్రభుత్వ తీరు, ముఖ్యమంత్రి జగన్ పోకడపై ప్రజల్లో ఉన్నా తీవ్ర వ్యతిరేకత తోడై భారీ మెజార్టీతో గెలుపొందారు. అనేకచోట్ల వైసీపీకి పట్టు ఉన్న ప్రాంతాల్లోనూ బీఎన్ భారీ మెజార్టీ సాధించారు. కాగా చీమకుర్తి పట్టణంలో మూడున్నర వేలు, ఇదే మండలంలో రెండు వేలు వెరసి ఐదున్నవేలు చీమకుర్తి మండలంలో వైసీపీకి మెజార్టీ లభించింది. అలాగే పేర్నమిట్టలోను 1800 ఓట్లకు పైగా వైసీపీకి వచ్చాయి. అయితే ఈసారి ఆ ప్రాంతంలో పరిస్థితి తల్లకిందులైంది. చీమకుర్తి మండలంలో 7,640 ఓట్లు టీడీపీ ఆధిక్యం వచ్చింది. అలాగే పేర్నమిట్టలోను ఈసాది దాదాపు 2 వేల మెజార్టీ లభించింది. ఆ రెండు చోట్లనే కాక పలు ఇతర ప్రాంతాలలోను ఆధిక్యం లభించింది. గత ఎన్నికల్లో మైనంపాడులో వైసీపీకి 500 మెజార్టీ రాగా ఈసారి టీడీపీకి 900పైగా మెజార్టీ అభించింది. సంతనూతలపాడులో గతంలో 600 వైసీపీకి మెజార్టీ రాగా, ఈసారి టీడీపీకి 800 మెజార్టీ వచ్చింది. అలాగే ఇతర గ్రామాలలోను భారీ మెజార్టీలు వచ్చాయి. పేర్నమిట్టలాంటి చోట్ల జనసేన మద్దతు బాగా లభించింది. ఆయా మండలాలు వారీగా చూస్తే టీడీపీకి పట్టు ఉండే నాగులుప్పలపాడులో దాదాపు 10వేల మెజార్టీ రాగా, సంతనూతలపాడులో సుమారు 8వేలు, చీమకుర్తిలో ఏడున్నర వేలు, అలాగే మద్దిపాడు మండలంలో ఇంచుమించు 5 వేలకు పైగా మెజార్టీ బీఎన్‌కు వచ్చింది. నియోజకవర్గంలోని అన్ని స్థాయిల్లోని కార్యకర్తలు, నాయకులు ఐక్యంగా పని చేయ్యడం కూడా భారీ మెజార్టీకి కారణంగా కనిపిస్తున్నది.




ఒంగోలులో దామచర్ల భారీ గెలుపు

బాలినేనిపై 34,100 మెజారిటీ

నియోజకవర్గంలో తెలుగు తమ్ముళ్ల సంబరాలు

ఒంగోలు (కార్పొరేషన్), జూన్ 4 : సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ కూటమి ఒంగోలు అభ్యర్థి దామచర్ల జనార్దన్ ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో విజయాన్ని సాధించారు. ప్రత్యర్థి వైసీపీ అభ్యర్థి బాలినేని శ్రీనివాసరెడ్డిపై 34,100 మెజారిటీతో గెలుపొందారు. గత నెల 13న పోలింగ్ జరగ్గా, జూన్ 4వ తేదీ వరకు అటు అభ్యర్థులు, ఇటు ఓటర్లు ఉత్కంఠతతో ఎదురుచూశారు. ఇదిలా ఉండగా, స్థానిక రైజ్ ఇంజనీరింగ్ కాలేజీలో మంగళవారం జరిగిన ఓట్ల లెక్కింపులో ఒంగోలు నియోజకవర్గం నుంచి పోటీ చేసిన దామచర్ల ఊహించిన విధంగానే భారీ మెజారిటీ సాధించి విజయం కైవసం చేసుకున్నారు. మొత్తం 19 రౌండ్‌లు జరగ్గా, తొలి రౌండ్‌లో వైసీపీపై 35 ఓట్ల తేడాతో వెనుకబడ్డారు. ఆ తర్వాత జరిగిన వరుస రౌండ్‌లలో దామచర్ల తిరుగులేని ఆధిక్యతను ప్రదర్శించారు. మధ్యాహ్నం వరకు జరిగిన లెక్కింపులో ఎప్పటికప్పుడు రౌండ్‌ల ఆధిక్యతను తెలుసుకోవడంతోపాటు, నియోజకవర్గంలో తెలుగు తమ్ముళ్లు సంబరాలలో మునిగిపోయారు. అటు వైసీపీ శ్రేణుల్లో నిరుత్సాహానికి గురయ్యారు. పూర్తి స్థాయిలో ఫలితాలు వెలువడకముందే తెలుగు తమ్ముళ్లు సంబరాల్లో మునిగితేలారు. ఒకవైపు దామచర్లతోపాటు, ఆ పార్టీ ముఖ్య నేతలు ఒంగోలులో విజయంపై ముందే అంచనాలు వేసుకోగా, ఆధిక్యంవైపే అందరి దృష్టి నెలకొంది. ఎప్పటికప్పుడు ఎవరికి పరిధిలో వారు మెజారిటీని తెలుసుకోవడంతో ప్రతి రౌండ్‌కు ఆధిక్యం పెరగడంతో సంతోషాలలో మునిగి తేలారు. మూడో రౌండ్ ముగిసే సమయానికి దామచర్ల ఆధిక్యతలో ఉండటంతో కౌంటింగ్ కేంద్రానికి విచ్చేసిన వైసీపీ అభ్యర్థి బాలినేని పరిస్థితిపై అంచనా వేసి బయటకు వెళ్లిపోవడం చర్చనీయాంశమైంది. ఆ తర్వాత కొనసాగిన రౌండ్లలో దామచర్ల దూకుడు పెంచారు. 19 రౌండ్లకు గాను భారీ మెజారిటీ సాధించారు. ఒంగోలు నియోజకవర్గంలో మొత్తం 2,40,242 ఓట్లు ఉండగా, 2,40,143 ఓట్లు పోలయ్యాయి. దామచర్ల 34,100 మెజారిటీతో గెలుపు సాధించారు. ఇప్పటి వరకు ఒంగోలులో చరిత్రలో అత్యధిక మెజారిటీ సాధించిన తొలినేతగా దామచర్ల ప్రజల ప్రశంసలు అందుకుంటున్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా అత్యధిక మెజారిటీ రావడంతో నియోజకవర్గంలో ప్రజలు అంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు.


బీఎన్‌కు స్వీటు తినిపిస్తున్న నేతలు

వైసీపీ కంచుకోటలో టీడీపీ పాగా


డిక్లరేషన్ ఫాం అందుకుంటున్న అశోక్‌రెడ్డి

- ఉత్కంఠ పోరులో అశోక్‌రెడ్డి జయకేతనం
- 25 ఏళ్ల తరువాత గెలిచిన టీడీపీ
- పోస్టల్‌బ్యాలెట్ ఆధిక్యతతో గెలుపు

గిద్దలూరు, జూన్ 4 : వైసీపీ కంచుకోట గిద్దలూరు నియోకవర్గంలో టీడీపీ పాగా వేసింది. ఆ పార్టీ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి ఉత్కంఠ పోరులో విజయం సాధించారు. 25 ఏళ్ల తరువాత నియోజకవర్గంలో మళ్లీ టీడీపీ జెండా రెపరెపలాడింది. 1999లో పిడతల విజయ్‌కుమార్‌రెడ్డి టీడీపీ తరఫున గెలుపొంది కొద్ది కాలానికే గుండెపోటుతో మృతిచెందగా ఆ తరువాత ఆయన సతీమణి సాయికల్పనరెడ్డి ఉపఎన్నికలో గెలుపొందారు. ఆ తరువాత పోటీ జరిగిన ప్రతిసారి తెలుగుదేశం అభ్యర్థులు పరాజయం పాలవుతూనే ఉన్నారు. 1999 తరువాత మళ్లీ 2024లో వైసీపీ కంచుకోటను బద్దలు కొట్టి ముత్తుముల అశోక్‌రెడ్డి టీడీపీ జెండాను రెపరెపలాడించారు. స్థానిక నినాదంతో బరిలోకి దిగిన అశోక్‌రెడ్డి గత టీడీపీ హయాంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నపుడు చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించి ఓట్లు అడిగారు. భవిష్యత్తులో తాను చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు తెలియజేసి వారి మెప్పు పొందారు. అందుకే గత ఎన్నికలలో ఇక్కడి నుంచి 81వేల భారీ మెజారిటీతో ఓటమి పాలైనప్పటికీ ఈ పర్యాయం ఆ లోటు పూడ్చుకొని విజయం సాధించారు. మూడేళ్లుగా నియోజకవర్గంలోని ప్రతి పంచాయతీ నుంచి వైసీపీ నుంచి టీడీపీలోనికి వలసల పరంపర కొనసాగింది. ఆయన గతంలో ఎమ్మెల్యే గా ఉన్న సమయంలో కేవలం రూ.6 కోట్లు వెచ్చించి గుండ్లమోటు ప్రాజెక్టు వద్ద 15 డీప్‌బోర్లు వేయించి అక్కడి నుంచి ప్రత్యేక పైపులైన్ ద్వారా గిద్దలూరు పట్టణ ప్రజలకు నీరు అందించే ప్రాజెక్టును అశోక్‌రెడ్డి తన హయాంలోనే పూర్తి చేశారు. ఆ ప్రాజెక్టు పుణ్యమా అని పట్టణంలోని చాలా ప్రాంతాలకు నేటికీ నీటి సమస్య రాకుండా ప్రజల గొంతు తడుస్తోంది. పట్టణంలోని 1408 పేద కుటుంబాలకు సొంత ఇంటి కలను నెరవేర్చేందుకు కెఎస్‌పల్లి రోడ్డులో టిడ్కో హౌస్‌ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. 90శాతం పనులు కూడా పూర్తయ్యాయి. ఇంతలో వైసీపీ ప్రభుత్వం రావడం, టీడీపీ పథకాలకు నిధులు ఆపివేయడంతో నేడు అవి మొండి గోడలుగా మిగిలాయి. దాంతో ఈ గృహాల లబ్దిదారు లందరూ కసిగా వైసీపీని వ్యతిరేకించి అశోక్‌రెడ్డికి ఓట్లు వేశారు. అలాగే నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు వీలుగా తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో రూ.200 కోట్లు మంజూరు చేయించగా వైసీపీ ప్రభుత్వం ఈ నిధుల ను కూడా ఆపివేసింది. రూ.80 కోట్ల వ్యయంతో గిద్దలూరు పట్టణ ప్రజలకు రామన్నకతువ ద్వారా నీరు అందించే ప్రాజెక్టుకు అరకొర నిదులు కేటాయించడంతో ఈ ఐదేళ్లుగా నత్తనడకన పనులు జరుగుతూనే ఉన్నాయి. సగిలేరు ముంపు నుంచి పట్టణ ప్రజలను కాపాడేందుకు రూ.14 కోట్లు మంజూరు చేయించగా ఈ నిధులను కూడా వైసీపీ ప్రభుత్వం రద్దు చేసింది. బీసీభవన్‌లు, అంబేద్కర్ భవన్‌లు, కాపు భవన్‌లు మంజూరు చేయించగా నిధులను రద్దు చేయించింది. దీంతో వైసీపీకి వ్యతిరేకంగా ప్రజలు అశోక్‌రెడ్డికి జైకొట్టారు.

131 పోలింగ్ కేంద్రాలలో మెజారిటీ

గిద్దలూరు టౌన్ : నియోజకవర్గంలో టీడీపీ అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి 131 పోలింగ్ బూతులలో మెజారిటీ సాధించారు. మొత్తం 284 పోలింగ్ బూతులు ఉండగా ఇందులో 131 కేంద్రాల్లో ముత్తుముల అశోక్‌రెడ్డికి మెజారిటీ లభించింది. ఇందులో నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలలో అత్యధిక కేంద్రాల్లో అశోక్‌రెడ్డిని ప్రజలు అపూర్వంగా ఆదరించారు. కేవలం రెండు బూతులలో మాత్రమే సమాన ఓట్లు వచ్చాయి.

అంబరాన్ని అంటిన సంబరాలు

టీడీపీ అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి విజయం సాధించినట్లు ఒంగోలు నుంచి సమాచారం అందగానే టీడీపీ శ్రేణులు గిద్దలూరులో టపాసులు కాల్చి తమ ఆనందం పంచుకున్నారు. ఒకరికొకరు స్వీట్లు తినిపించుకుంటూ తమ ఆనందాన్ని పంచుకున్నారు. నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలలో, ముఖ్యగ్రామాలలో ప్రజలతో కలిసి టీడీపీ శ్రేణులు విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు.

విజయంలో పాత్ర

టీడీపీ అభ్యర్థి అశోక్‌రెడ్డి విజయంలో ప్రధానంగా గిద్దలూరు మున్సిపాలిటీ, అలాగే కంభం మండల మెజారిటీలే విజయతీరాలకు చేర్చాయి. మిగిలిన మండలాల్లో వైసీపీకి మెజారిటీలు వచ్చినప్పటికీ గిద్దలూరు మున్సిపాలిటీ, అలాగే కంభం మండలంతోపాటు కొమరోలు, రాచర్ల, బేస్తవారపేట, కంభం పట్టణాల్లో మెజారిటీ కూడా ఆయన గెలుపుకు దోహదం చేశాయి. పట్టణ ప్రాంతంలో టీడీపీ హవా కొనసాగగా గ్రామీణ ప్రాంతాల్లో మాత్రం వైసీపీ, టీడీపీలు పోటాపోటీగా నిలిచాయి. చివరకు పోస్టల్ బ్యాలెట్లు, సర్వీసు ఓటర్ల మద్దతుతో అశోక్‌రెడ్డి రెండవ పర్యాయం విజయం సాధించారు.

ప్రతి రౌండ్‌లోనూ ఉత్కంఠ

గిద్దలూరు : గిద్దలూరు అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి 21 రౌండ్లు ఉండగా 11 రౌండ్లలో టీడీపీ అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డికి ఆధిక్యత లభించింది. తీవ్ర ఉత్కంఠగా సాగిన ఈ పోటీలో ఇరుపార్టీల నాయకులు, కార్యకర్తలతోపాటు ప్రజలు కూడా విజయం కోసం ఎదురు చూశారు. పార్టీ శ్రేణులైతే నరాలు తెగే టెన్షన్‌తో ఉదయం నుంచి సాయంత్రం వరకు గడిపారు. చివరకు విజయం అశోక్‌రెడ్డిని వరించింది. 1వ రౌండ్‌లో వైసీపీకి 692 ఓట్లు, 2వ రౌండ్‌లో 1722 ఓట్లు వైసీపీకి లభించగా 3వ రౌండ్‌లో టీడీపీకి 11 ఓట్లు, 4వ రౌండ్‌లో 658 ఓట్లు, 5వ రౌండ్‌లో 611 ఓట్లు, 6వ రౌండ్‌లో 1581 ఓట్లు, 7వ రౌండ్‌లో 324 ఓట్లు టీడీపీకి ఆధిక్యత లభించింది. 8వ రౌండ్‌లో వైసీపీకి 1389 ఓట్లు, 9వ రౌండ్‌లో 963 ఓట్లు, 10వ రౌండ్‌లో 820 ఓట్లు ఆధిక్యత లభించింది. 11వ రౌండ్‌లో టీడీపీకి 138 ఓట్లు మెజారిటీ లభించగా 12వ రౌండ్‌లో వైసీపీకి 778 ఓట్ల మెజారిటీ వచ్చింది. 13వ రౌండ్‌లో టీడీపీకి 1082 ఓట్లు, 14వ రౌండ్‌లో 1964 ఓట్లు, 15వ రౌండ్‌లో 1115 ఓట్లు, 16వ రౌండ్‌లో 463 ఓట్లు మెజారిటీ లభించింది. 17వ రౌండ్‌లో వైసీపీకి 358 ఓట్లు, 18వ రౌండ్‌లో 354 ఓట్లు, 19వ రౌండ్‌లో 1315 ఓట్ల మెజారిటీ వైసీపీకి లభించడంతో ఉత్కంఠ పరిస్థితులు నెలకొన్నాయి. 20వ రౌండ్‌లో టీడీపీకి 79 ఓట్ల మెజారిటీ లభించగా 21వ రౌండ్‌లో వైసీపీకి 27 ఓట్లు మెజారిటీ వచ్చింది. పోస్టల్ బ్యాలెట్లు, హోం ఓటింగ్, సర్వీసు ఓట్ల లెక్కింపులో అత్యధిక ఓట్లు టీడీపీకి రావడంతో 973 ఓట్ల మెజారిటీతో టీడీపీ అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి విజయం సాధించారు. రౌండ్ రౌండ్‌కు మెజారిటీలు ఇరుపార్టీల వైపు దోబూచులాడాయి. ఒక దశలో 14వ రౌండ్ పూర్తయ్యే వరకు టీడీపీ, వైసీపీ అభ్యర్థుల మధ్య గెలుపు వ్యత్యాసం కేవలం ఐదు ఓట్లే ఉన్నాయి. దీంతో అందరిలోనూ టెన్షన్ నెలకొంది. ఆ తరువాత టీడీపీ పుంజుకొని వరసగా మెజారిటీలు సాధించడం, పోస్టల్ బ్యాలెట్లలోనూ మెజారిటీ రావడంతో అశోక్‌రెడ్డి విజయం సాధించారు.

నారాయణరెడ్డి ఘన విజయం

- మార్కాపురం నుంచి మరోసారి జయకేతనం
- మూడు రౌండ్లు మినహా అన్నిట ఆధిక్యం



మార్కాపురం, జూన్ 4: మార్కాపురం అసెంబ్లీ నియోజక వర్గంలో టీడీపీ అభ్యర్థి కందుల నారాయణరెడ్డి ఘన విజయం సాధించారు. ఒంగోలులోని రైజ్ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం ఓట్ల లెక్కింపు నిర్వహించారు. మొత్తం 27 మంది అభ్యర్థులు పోటీ పడ్డారు. టీడీపీ అభ్యర్థి కందుల నారాయణరెడ్డి, వైసీపీ అభ్యర్థి అన్నా రాంబాబు మధ్య ప్రధాన పోటీ నెలకొంది. నియోజకవర్గంలోని మార్కాపురం మున్సిపా లిటీ, మండలం, తర్లుపాడు, కొనకనమిట్ల, పొదిలి నగర పంచాయతీల పరిధిలో 257 పోలింగ్ కేంద్రాలలో 2,14,608 ఓట్లకు గాను 1,87,952 ఓట్లు పోలయ్యాయి. 14 టేబుళ్లపై మొత్తం 19 రౌండ్లలో ఓట్ల లెక్కింపు నిర్వహించగా, నారాయణరెడ్డి 16 రౌండ్లలో ఆధిక్యత ప్రదర్శించారు. కేవలం 3 రౌండ్లలో మాత్రమే వైసీపీ అభ్యర్థి అన్నా వెంకట రాంబాబు ఆధిక్యత కనబర్చారు.

మొత్తం 1,87,952ఓట్లు పోల్‌కాగా టీడీపీ అభ్యర్థి కందుల నారాయణ రెడ్డికి 97,365 ఓట్లు పోలయ్యాయి. వైసీపీ అభ్యర్థి అన్నా వెంకట రాంబాబుకు 83,948 ఓట్లు పోలయ్యాయి. పోస్టల్ ఓట్లలో కూడా స్వల్ప ఆధిక్యం టీడీపీకి దక్కింది. దీంతో టీడీపీ అభ్యర్థి కందుల నారాయణ రెడ్డి వైసీపీ అభ్యర్థి అన్నా వెంకట రాంబాబుపై 13,979 ఓట్ల మెజార్టీతో విజయం సాధించాడు. పోస్టల్ జాతీయ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సయ్యద్ జావిద్ అన్వర్‌కు 2088 ఓట్లు పోలయ్యాయి. నోటాకు 1327 ఓట్లు పోలయ్యాయి. రౌండ్ల వారీగా అభ్యర్థులకు పోలైన ఓట్లు, మెజార్టీలను పరిశీలిస్తే ఇలా ఉన్నాయి.

అంబరాన్నంటిన సంబరాలు

పొదిలి, జూన్ 4 : సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో టీడీపీ అపూర్వ విజయం సాధించడం పట్ల ఆ పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నెలకొంది. గ్రామగ్రామాన టీడీపీ శ్రేణులు రంగులు చల్లుకుంటూ బాణసంచా కాలుస్తూ విజయోత్సవాలను జరుపుకున్నారు. మండల కేంద్రమైన పొదిలి పట్టణంలో చినబస్టాండ్, పెద్దబస్టాండ్, విశ్వనాథపురం, కంభాలపాడు, ఉప్పలపాడు, గోగినేనివారిపాలెం, నిమ్మవరం, జువ్వలేరు, ఏలూరు, కాటూరివారిపాలెం, మాదాలవారి పాలెం, కొండాయపాలెం గ్రామాల్లో నాయకులు, కార్యకర్తల తోపాటు మహిళలు, వృద్ధులు, పిల్లలుసైతం రోడ్లపైకి వచ్చి సంబరాలు చేసుకున్నారు. ఇక మార్కాపురంపై వైసీపీ తరఫున భారీగా బెట్టింగ్‌లు పెట్టిన పందెరాయుళ్ల డబ్బునష్టపోయి ఇంటికే పరిమితం అయ్యారు.


విజయోత్సవ ర్యాలీలో టీడీపీ శ్రేణులు


విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్న రోహిత్‌రెడ్డి

తెలుగు తమ్ముళ్ల సంబరాలు

తర్లుపాడు : టీడీపీ అభ్యర్థి కందుల నారాయణరెడ్డి విజయం సాధించటంతో తెలుగు తమ్ముళ్లు తర్లుపాడులో సంబరాలు చేసుకున్నారు. బస్టాండ్ కూడలిలో బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. విజయోత్సవం సందర్భంగా యువనాయకుడు కందుల రోహిత్‌రెడ్డి కార్యక్రమంలో పాల్గొన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో తెలుగు తమ్ముళ్లు నారాయణరెడ్డి విజయం పట్ల సంబరాలు చేసుకున్నారు.

కనిగిరిలో ఉగ్ర ఘనవిజయం

- అంబరాన్నంటిన శ్రేణుల సంబరాలు
- బాణసంచా కాల్చి, రంగులు చల్లుకున్న శ్రేణులు

కనిగిరి, జూన్ 4: కనిగిరి నియోజకవర్గంలో టీడీపీ కూటమి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి గెలుపొందారు. టీడీపీ అభ్యర్థి డాక్టర్ ఉగ్రకు 1,05,060 ఓట్లు రాగా, 1742 పోస్టల్ ఓట్లు వేశారు. వైసీపీ అభ్యర్థి దద్దాల నారాయణకు 91,140 ఓట్లు రాగా, 923 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు వేశారు. దీంతో 14,739 ఓట్లు మెజార్టీతో టీడీపీ అభ్యర్థి డాక్టర్ ఉగ్ర తన సమీప అభ్యర్థిపై విజయం సాధించారు. టీడిపి విజయం సాధించటంతో డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి కనిగిరి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జాన్‌ఇర్విన్ డిక్లరేషన్ పారం అందచేశారు.

కనిగిరిలో సంబరాలు

టీడీపీ విజయం సాధించటంతో కనిగిరి పట్టణంతో పాటు నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో టీడీపీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. స్థానిక అమరావతి గ్రౌండ్, వైఎస్సార్ రోడ్డులోని ఎన్టీఆర్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో, పట్టణంలోని ప్రతివీధిలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, శ్రేణుల సంబరాలతో పండుగ వాతావరణం చోటుచేసుకుంది. అమరావతి గ్రౌండ్‌లో తెలుగుమహిళలు, టీడీపీ నాయకులు భారీ కేకును కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టారు. బాణసంచా కాలుస్తూ, పసుపు రంగులు చల్లుకుంటూ కేరింతలు, టీడీపీ నినాదాలతో ప్రాంగణం మారుమోగింది. స్థానిక వైఎస్సార్‌రోడ్డులో ఎన్టీఆర్ అభిమానం సంఘం నాయకులు, అమరావతి గ్రౌండ్‌లో టీడీపీ శ్రేణులుకేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

గిద్దలూరులో అభ్యర్థులు - ఓట్లు

గిద్దలూరు, జూన్ 4 : గిద్దలూరు అసెంబ్లీ నియోజకవర్గానికి 21 మంది అభ్యర్థులు పోటీ చేశారు. వీరిలో టీడీపీ-వైసీపీ మధ్య పోటీ నడవగా, ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పగడాల పెద్దరంగస్వామికి 2738 ఓట్లు లభించాయి. బహుజన్ సమాజ్‌వాజ్ పార్టీ అభ్యర్థి ఇసుకల జయరాజ్‌కు 1460 ఓట్లు, తెలుగు రాజ్యాధికార సమితి నుంచి చింతా శ్యాంసన్‌కు 237 ఓట్లు, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా జవ్వాజి పవన్‌కుమార్‌కు 336 ఓట్లు, లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ జానావత్ ఠాకూర్‌నాయక్‌కు 129 ఓట్లు, జైభీమ్‌రావ్ భారత్ పార్టీ అభ్యర్థిగా దాసరి బాబూరావుకు 156 ఓట్లు, స్వతంత్ర అభ్యర్థులుగా కొప్పుల నరసింహులుకు 115 ఓట్లు, టి.కోటేశ్వర్‌రెడ్డికి 77 ఓట్లు, పరిసనేని వెంకటేశ్వర్లుకు 572 ఓట్లు, పిడతల రమేష్‌రెడ్డికి 110 ఓట్లు, బట్టపోతుల ఓబులేసుకు 165 ఓట్లు, బాలసాని మాల్యాద్రిరెడ్డికి 176 ఓట్లు, బొంతా రంగారెడ్డికి 149 ఓట్లు, బొర్రా రాఘవేంద్రయాదవ్‌కు 507 ఓట్లు, మీనిగ మురళిమోహన్‌రెడ్డికి 611 ఓట్లు, ముడియం వెంకటరామిరెడ్డి 262 ఓట్లు, ఎం.లక్ష్మీరామనాయక్‌కు 368 ఓట్లు, వరికుంట్ల ప్రసాద్‌కు 149 ఓట్లు, వీరంరెడ్డి ఉషారాణికి 135 ఓట్లు, నోటాకు అత్యధికంగా 2233 ఓట్ల మెజారిటీ లభించింది. గ్లాస్ గుర్తు కేటాయించిన పరిసనేని వెంకటేశ్వర్లుకు 572 ఓట్లు లభించాయి.

దర్శిలో వైసీపీ విజయం

దర్శి, జూన్ 4: దర్శి అసెంబ్లీ స్థానాన్ని వైసీపీ కైవసం చేసుకుంది. ఆపార్టీ అభ్యర్థిగా పోటీచేసిన డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి సమీప ప్రత్యర్థి టీడీపీ కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మిపై 2597 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. 17వ రౌండ్ వరకు టీడీపీ ఆధిక్యంలో ఉన్నప్పటికీ చివరి నాలుగు రౌండ్లలో వైసీపీకి ఆధిక్యత లభించటంతో ఆపార్టీకి విజయం దక్కింది.

ఉత్కంఠభరితంగా సాగిన కౌటింగ్

దర్శి అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ ఉత్కంఠభరితంగా సాగింది. ఆరంభం నుంచి మెజార్టీలు మారుతూ వచ్చాయి. తొలుత వైసీపీకి ఆధిక్యం లభించగా, ఆతర్వాత టీడీపీ ఆధిక్యతలోకి వచ్చింది. ఆతర్వాత కూడా అటు ఇటు మారుతూ ఉత్కంఠభరితంగా సాగింది. ఎన్నికల కౌంటింగ్ దొనకొండ మండలం నుండి ఆరంభమైంది. 1వ రౌండ్ పూర్తయ్యే సరికి 916 వైసీపీ ఆధిక్యతలో ఉంది. 2వ రౌండ్‌లో వైసీపీ 434కు తగ్గింది. 3వ రౌండ్‌లో 269కి తగ్గింది. 4వ రౌండ్‌కు వచ్చేసరికి టీడీపీ 75 ఓట్లు ఆదిక్యతకు వచ్చింది. 5వ రౌండు పూర్తయ్యేసరికి సరికి టీడీపీకి 305 ఓట్లు ఆధిక్యత లభించింది. 6వ రౌండు పూర్తయ్యేసరికి 883కు పెరిగింది. 7వ రౌండ్ పూర్తయ్యేసరికి వైసీపీ ఆధిక్యతలోకి వచ్చింది. ఈ రౌండ్ పూర్తయ్యేసరికి 348 ఆధిక్యత లభించింది.

8వ రౌండ్ పూర్తయ్యేసరికి మళ్లీ టీడీపీ 814 ఓట్ల ఆధిక్యతలోకి వచ్చింది. 9వ రౌండ్ పూర్తయ్యేసరికి 1111 ఆధిక్యతలో ఉంది. 10వ రౌండ్ వచ్చేసరికి టీడీపీ ఆధిక్యత 60కి పడిపోయింది. 11వ రౌండ్ వచ్చేసరికి 1003 ఆధ్యితలో ఉంది. 12వ రౌండ్‌కు 1707కు చేరింది. 13వ రౌండ్‌కు 917 ఆధిక్యత ఉంది. 14వ రౌండ్‌కు 602 ఆధిక్యతలో ఉంది. 15వ రౌండ్‌కు 867 ఆధిక్యత ఉంది. 16వ రౌండ్ పూర్తయ్యేసరికి టీడీపీ ఆధిక్యత 295కు తగ్గింది. 17వ రౌండ్‌కు మళ్లీ పుంజుకొని టీడీపీ ఆధిక్యత 886కు పెరిగింది.

18వ రౌండ్ పూర్తయ్యేసరికి అనూహ్యంగా వైసీపీ 110 ఆధిక్యతకు వచ్చింది. 19వ రౌండ్‌కు వచ్చేసరికి వైసీపీ 1914 ఆధిక్యతకు చేరుకుంది. 20వ రౌండ్ పూర్తయ్యే సరికి వైసీపీకి 2,363 ఆధిక్యత లభించింది. 21వ రౌండ్‌లో వైసీపీకి 2,597 ఓట్ల ఆధిక్యత లభించడంతో ఆపార్టీ అభ్యర్థి శివప్రసాద్‌రెడ్డి విజయం సాధించినట్టు ఆధికారులు ప్రకటించారు. తొలుత దొనకొండ మండలంలో వైసీపీకి ఆధిక్యత లభించగా కురిచేడు, దర్శి మండలాల్లో టీడీపీకి ఆధిక్యత లభించింది. ముండ్లమూరు మండలంలో టీడీపీకి ఆధిక్యత లభిస్తుందని ఆశించినప్పటికీ, అనూహ్యంగా వైసీపీకి స్వల్ప ఆధిక్యత లభించింది. తాళ్లూరు మండలంలో వైసీపీకి ఆధిక్యత లభించింది. దర్శి అసెంబ్లీకి టీడీపీ అభ్యర్థిగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, వైసీపీ అభ్యర్థిగా డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థిగా పి.కొండారెడ్డితో పాటు మొత్తం 11 మంది అభ్యర్థులు బరిలో ఉన్న విషయం తెలిసిందే. రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ సునామీ సృష్టించినప్పటికీ దర్శిలో టీడీపీకి ఆశించిన ఫలితం దక్కలేదు.

కౌంటింగ్ మధ్యలో ఉద్రిక్తత

దర్శి అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ మధ్యలో కొంత ఉద్రిక్తత పరిస్థితి ఏర్పడింది. 14వ రౌండ్ కౌంటింగ్ పూర్తయిన అనంతరం ఈవీఎంలో వచ్చిన ఫలితాల్లో వీవీప్యాట్ స్లిప్పుల సంఖ్యలో తేడా ఉందనే అనుమానం టీడీపీ వర్గీయుల్లో కలిగింది. ముండ్లమూరు మండలానికి సంబంధించిన ఈవీఎంలను మళ్లీ లెక్కించాలని టీడీపీ వర్గీయులు పట్టుబట్టారు. ఈ సందర్భంగా టీడీపీ, వైసీపీ ఏజెంట్ల మధ్య ఘర్షణ నెలకొంది. దీంతో కలెక్టర్ దినేష్‌కుమార్, ఎస్పీ గరుడ సుమిత్‌సునీల్ అక్కడకు చేరుకొని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. అనవసరంగా గొడవ చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. అనంతరం కౌంటింగ్ పునఃప్రారంబించారు.

రాళ్లు రువ్విన వైసీపీ మూకలు

తర్లుపాడు : మండలంలోని గానుగపెంటలో మార్కాపురం ఎమ్మెల్యేగా కందుల నారాయణరెడ్డి గెలవడంతో విజయోత్సవం చేసుకుంటున్న సందర్భంలో వైసీపీ మూకలు తెలుగు తమ్ముళ్లపై రాళ్ల రువ్వారు. వైసీపీకి చెందిన కార్యకర్త మా ఇంటి ముందుకు రావొద్దంటూ కర్రపట్టుకుని ఘర్షణకు దిగారు. దీంతో కొందరు వైసీపీ వర్గీయులు టీడీపీ వర్గీయుల మధ్య ఘర్షణ చోటుచేసుకొంది. దీంతో ఇరువర్గాల వారికి స్వల్ప గాయాలయ్యాయి. దీంతో మార్కాపురం జిల్లా వైద్యశాలకు వెళ్లారు. విషయం తెలుసుకున్న ఏఎస్ఐ రామకృష్ణారెడ్డి గానుగపెంటకు వెళ్లి విచారణ చేపట్టారు.

టీడీపీ శ్రేణుల సంబరాలు

కొమరోలు, జూన్4: గిద్దలూరు అసెంబ్లీ నియోజకవర్గంలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ముత్తుముల అశోక్‌రెడ్డి గెలుపొందినందుకు ఆ పార్టీ నాయకులు, కార్యాకర్తలు మంగళవారం స్థానిక మాజీ ఎంపీటీసీ గృహంలో సంబరాలు చేసున్నారు. పార్టీ నాయకులకు కార్యకర్తలు ఓకొరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. స్థానిక ఆర్యామరాఠీకాలనీలో యువకులు కేక్ కట్‌చేసి సంభరాలు జరుపుకున్నారు. కొమరోలు మండలంలోని 14 గ్రామ పంచాయతీల్లో టీడీపీ 12,101ఓట్లు రాగ, వైసీపీకి 13,984 ఓట్లు వచ్చాయి, కాగా కొమరోలు మండలంలో 1886 ఓట్లు వైసీపీకి మోజార్టీ వచ్చింది.

బేస్తవారపేటలో టీడీపీ సంబరాలు

బేస్తవారపేట : నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యేగా ముత్తుముల అశోక్‌రెడ్డి ఘన విజయం సాధించడంతో మండలంలోని కూటమీ కార్యకర్తలు, అభిమానులు సంబరాలు చేసుకున్నారు. రాక్షస పాలనకు స్వస్తి చెప్పామంటూ కేరింతలు కొట్టారు. ఉదయం నుండి రోడ్లన్నీ నిశబ్ధంగా ఉన్నప్పటికి గిద్దలూరులో ముత్తుముల అశోక్‌రెడ్డి ఘనవిజయం సాధించారని తెలియడంతో కార్యకర్తలు రొడ్డపైకి వచ్చి సందడి చేశారు.



ఎర్రగొండపాలెంలో పట్టు నిలుపుకున్న వైసీపీ

ఆ పార్టీ నుంచి తాటిపర్తి చంద్రశేఖర్ గెలుపు

ఎర్రగొండపాలెం, జూన్ 4 : ఎర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ అభ్యర్థిగా వైసీపీ నుంచి పోటీచేసిన తాటిపర్తి చంద్రశేఖర్ మంగళవారం జరిగిన ఓట్లలెక్కింపులో విజయం సాధించారు. టీడీపీ కూటమి అభ్యర్థి గూడూరి ఎరిక్షన్‌బాబుపై 5477 ఓట్ల మెజారిటీతో వైసీపీ అభ్యర్థి చంద్రశేఖర్ విజయం సాధించారు. ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో 207214 మంది ఓటర్లు ఉండగా 185242మది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారు. 89.40శాతం ఓటింగ్ నమోదైంది. వైసీపీ అభ్యర్థి తాటిపర్తిచంద్రశేఖర్‌కు 90964ఓట్లు పోలుకాగా, టీడీపీ కూటమి అభ్యర్థి గూడూరి ఎరిక్షన్‌బాబుకు 85487ఓట్లు వచ్చాయి. కాంగ్రెసు నుంచి పోటీ చేసిన బూదాల ఆజితారావుకు 2166 ఓట్లు, నోటాకు 2222 ఓట్లు, బీఎస్పీ నుంచి కోటా పిచ్చయ్యకు 1327 ఓట్లు, స్వతంత్ర అభ్యర్థులు కె జయరావుకు 325 ఓట్లు,సిహెచ్ వెంకటేష్‌కు 82 ఓట్లు, టి ఐబ్సిరాణికి 81ఓట్లు, డి చంద్రబాబుకు 137 ఓట్లు, ఎం కృపయ్యకు 161ఓట్లు, డి వెంకటేశ్వర్లుకు 119ఓట్లు వి ఏలియాకు 92 ఓట్లు , కె రవి 147ఓట్లు, టి జాన్సన్ 168ఓట్లు వచ్చినవి.



వైసీపీకి 1503 మెజారిటీ

త్రిపురాంతకం : నియోజకవర్గంలోని ప్రధాన మండలమైన త్రిపురాంతకం మండలంలో వైసీపీ అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్‌కు 1503 ఓట్ల మెజారిటీ వచ్చింది. మండలంలోని 24 పంచాయితీలలో 11 పంచాయితీలలో టీడీపీకి, 13 పంచాయితీలలో వైసీపీకి ఆధిక్యత వచ్చింది. టీడీపీకి మేడపిలో 201, ఎండూరివారి పాలెంలో 148, సంఘంతండాలో 42, ముడివేములలో 233, కొత్త అన్నసముద్రంలో 12, కేశినేనిపల్లిలో 64, సోమేపల్లిలో 116, ఒడ్డుపాలెంలో 197, మిరియంపల్లిలో 57, మిట్టపాలెంలో 135, పాత అన్నసముద్రంలో 20 ఓట్ల ఆదిక్యం వచ్చింది. వైసీపీకి త్రిపురాంతకంలో 97, గుట్ల ఉమ్మడివరంలో 162, డీవీఎన్ కాలనీలో 53, రాజుపాలెంలో 116, గణపవరంలో 572, దూపాడులో 204, నడిగడ్డలో 11, గొల్లపల్లిలో 120, కంకణాలపల్లిలో 230, రామసముద్రంలో 197, లేళ్లపల్లిలో 328, వెల్లంపల్లిలో 533, విశ్వనాథపురంలో 97 ఓట్ల ఆదిక్యం వచ్చింది.

విజయోత్సవాలకు దూరంగా

పెద్దదోర్నాల: వైసీపీ ఎమ్మెల్యేగా గెలిచినా ఆ పార్టీ నాయకులు ఉత్సవాలకు దూరంగా ఉన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ ప్రబంజనం సృష్టించడంతో వై.పాలెం లో వైసీపీ గెలుపొందినా, వారు విజయోత్సవాలకు దూరంగా ఉన్నారు. నియోజకవర్గ ఓటర్లు వైసీపీకి 5200 ఓట్ల మెజార్టీతో గెలిపించారు. దీంతో రాష్ట్రంలో టీడీపీ క్లీన్‌స్విప్ చేసినా స్థానిక ఎమ్మెల్యే గెలవకపోవడంతో టీడీపీ కూటమి తమ్ముళ్లు నైరాశ్యంలో ఉన్నారు. అదేక్రమంలో వైసీపీ ఎమ్మెల్యే గెలిపొందినా ఫలితం లేకపోవడంతో మండలంలో ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు నిర్వహించలేదు.

అవీ..ఇవీ..

కందులకు జై కొట్టిన పట్టణ ఓటర్లు

- రెండు మినహా అన్ని బూతుల్లోనూ సైకిల్ హవా
- పట్టణంలో టీడీపీకి 8,196 ఓట్ల మెజార్టీ

మార్కాపురం, జూన్ 4: మార్కాపురం పట్టణం టీడీపీకి మళ్లీ కంచుకోటలా నిలిచింది. గత సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ ఈ సార్వత్రిక ఎన్నికల్లోనూ పురప్రజలు టీడీపీకే పట్టంకట్టారు. టీడీపీ అభ్యర్థి కందుల నారాయణరెడ్డి విజయంలో సింహభాగం మెజార్టీ పట్టణం నుంచే వచ్చింది. పట్టణంలోని అన్ని వార్డుల్లోనూ టీడీపీ స్పష్టమైన మెజార్టీ సాధించింది. ముఖ్యంగా వైసీపీకి కంచుకోటల్లాంటి వార్డుల్లోనూ తెలుగుదేశం పాగా వేసింది. మంత్రి, ఎమ్మెల్యేలు, ఛైర్మన్‌లు ఉన్న వార్డుల్లోనూ టీడీపీ వందల ఓట్ల మెజార్టీ సాధించడం గమనార్హం. మొత్తం 58 పోలింగ్ కేంద్రాలు పట్టణ పరిధిలో ఉంటే 56 కేంద్రాల్లో టీడీపీ మెజార్టీ సాధించింది. వైసీపీకి 31, 50 పోలింగ్ కేంద్రాల్లో మాత్రమే వందలోపు మెజార్టీ వచ్చింది. మున్సిపాలిటీ పరిధిలో 45,473 ఓట్లు పోల్‌కాగా టీడీపీ అభ్యర్థి కందుల నారాయణరెడ్డి 25,762 ఓట్లు సాధించారు. వైసీపీ అభ్యర్థి అన్నా రాంబాబుకు 17,566 ఓట్లు వచ్చాయి. కందుల నారాయణరెడ్డికి 8,196 ఓట్ల మెజార్టీ వచ్చింది. పోలైన ఓట్లలో నారాయణరెడ్డికి 56.65 శాతం ఓట్లు రాగా, రాంబాబుకు 38.62 శాతం ఓట్లు వచ్చాయి. అదే విధంగా పట్టణ పరిధిలో కాంగ్రెస్ అభ్యర్థి జావిద్ అన్వర్ 636 ఓట్లు సాధించారు. ముస్లింలు అధికంగా ఉన్న ఆరు వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థికి ఓట్లు పడ్డాయి. నోటాకు 271 మంది ఓటేశారు. అంతేకాక ఇతర ఇండిపెండెంట్ అభ్యర్థులకు 1,238 ఓట్లు పోలయ్యాయి.

టీడీపీకే మద్దతిచ్చిన ఆర్యవైశ్యులు

మొదటి నుంచి మార్కాపురం పట్టణంలోని ఆర్యవైశ్య సామాజిక ఓటర్లు టీడీపీ అండగా ఉండేవాళ్లు. 14 వార్డుల్లో ఆర్యవైశ్యుల ఓట్లు అధికంగా ఉన్నాయి. కానీ ఈ సారి ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా ఆర్యవైశ్య సామాజిక వర్గానికి చెందిన అన్నా రాంబాబు బరిలో ఉండటంతో ఆర్యవైశ్య ఓటర్లు ఎటు మొగ్గుచూపుతారో అని అందరూ ఉత్కంఠతో ఉన్నారు. సొంత సామాజికవర్గం వ్యక్తి పోటీలోవున్నా ఆర్యవైశ్యులు టీడీపీ అభ్యర్థి కందుల నారాయణరెడ్డి వైపే నిలిచారు. వారు బలంగా ఉన్న అన్ని వార్డుల్లోనూ టీడీపీకి భారీ మెజార్టీలు వచ్చాయి. ప్రధానంగా మున్సిపల్ ఛైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ ప్రాతినిధ్యం వహిస్తున్న 6వ వార్డు పరిధిలోని పోలింగ్ కేంద్రంలో 300 పైచిలుకు మెజార్టీ టీడీపీకి వచ్చింది. అంతేకాక ఆ సామాజికవర్గానికి చెందిన నలుగురు కౌన్సిలర్లు ప్రాతినిధ్యం వహిస్తున్న వార్డుల్లోనూ టీడీపీ వైపే మొగ్గుచూపారు.

ముస్లింల వార్డుల్లోనూ సత్తాచాటిన కందుల

పట్టణంలో అందరికంటే ముస్లింల ఓట్లే అధికం. మొదటి నుంచి కాంగ్రెస్‌కు, తర్వాత వైసీపీ వైపు వారంతా మొగ్గుచూపారు. కానీ ఈ పర్యాయం ఎన్నికల్లో బీజేపీతో టీడీపీ జతకట్టినా కూడా ముస్లింలు కందుల నారాయణరెడ్డికే మొగ్గుచూపారు. ప్రధానంగా 10 వార్డు పరిధిలో ఎక్కువ సంఖ్యలో ముస్లింలు ఉన్నారు. సుమారు 8 వార్డుల్లో వారి ఓట్లే అత్యధికంగా ఉంటాయి. ఆ ప్రాంతంలోని అన్ని వార్డుల్లోనూ తెలుగు దేశం పార్టీ హవా నడిచింది.

ప్రముఖుల వార్డుల్లోనూ కందుల సత్తా

పట్టణంలోని ప్రముఖులు నివసిస్తున్న వార్డుల్లోనూ టీడీపీ అభ్యర్థి కందుల నారాయణరెడ్డి సత్తా చాటారు. స్థానిక 41వ పోలింగ్ బూత్ పరిధిలో తాజా మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్, తాజా మాజీ ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి, మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి అల్లుడు, తర్లుపాడు మాజీ ఎంపీపీ గాయం శ్రీనివాసరెడ్డి తదితర ప్రముఖులు నివసిస్తున్నారు. ఇక్కడ ఉన్నత వర్గాలవారే ఎక్కువ. ఆ బూత్ పరిధిలో టీడీపీ 200 ఓట్ల మెజార్టీ సాధించింది. అదే విధంగా వైసీపీ అభ్యర్థి అన్నా రాంబాబు నివసిస్తున్న 35 వార్డు పరిధిలో కూడా టీడీపీకే మెజార్టీ వచ్చింది. వార్డు పరిధిలో 80, 81 పోలింగ్ బూత్‌లు ఉండగా రెండింటిలో కలిపి 489 ఓట్ల మెజార్టీ కందుల నారాయణరెడ్డి సాధించారు. అదే విధంగా ఏపీఐఐసీ ఛైర్మన్, మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి నివసిస్తున్న 33వ వార్డు పరిధిలోనూ 671 ఓట్ల మెజార్టీ కందుల సాధించారు.

మార్కాపురం మండలంలో టీడీపీకి ఆధిక్యం

మార్కాపురం రూరల్, జూన్ 4: మార్కాపురం రూరల్ మండలంలో టీడీపీ ఆధిక్యం కొనసాగించింది. మండలంలో వైసీపీ అభ్యర్థికి అన్నా రాంబాబుకు 17944 ఓట్లు రాగా.. టీడీపీ కందుల నారాయణరెడ్డికి 19856 ఓట్లు పోలయ్యాయి. దీంతో 1912 టీడీపీ ఆధిక్యం కొనసాగింది. ఇక మండలంలో వైసీపీకి కంచుకోటగా ఉన్న వేములకోట గ్రామంలో మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి స్వగ్రామంలో అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ కూటమి అభ్యర్థి కందుల నాయాణరెడ్డికి గ్రామ బ్రహ్మరథం పట్టారు. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో ఈ గ్రామంలో వైసీపీకి సుమారు 600 పైచిలుకు ఓట్లు మెజార్టీ రాగా.. ఇప్పుడు టీడీపీకి 296 ఓట్లు మెజార్టీ వచ్చింది. అలాగే మండలంలోని బోడపాడు మాజీ ఎంపీపీగా ప్రాతినిధ్యం వహించిన స్వగ్రామంలో ఈ ఎన్నికల్లో టీడీపీ మెజార్టీ సాధించింది. 2014, 2019 అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీకి మెజార్టీ రాగా.. ప్రస్తుత ఎన్నికల్లో టీడీపీకి 67 ఓట్లు మెజార్టీ వచ్చింది.

మండల కేంద్రాలలో టీడీపీ హవా

గిద్దలూరు, జూన్ 4 : మండల కేంద్రాలలో టీడీపీ తన హవా కొనసాగించింది. నియోజకవర్గంలో మొత్తం 6 మండలాలు ఉండగా కేవలం ఒక్క అర్థవీడులో మాత్రమే వైసీపీకి మెజారిటీ లభించింది. మిగిలిన ఐదు మండల కేంద్రాలలో టీడీపీ అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. 6 మండల కేంద్రాలలో 72 పోలింగ్ కేంద్రాలుండగా, ఇందులో 54 కేంద్రాల్లో టీడీపీ అభ్యర్థి అశోక్‌రెడ్డికి మెజారిటీ లభించింది. కేవలం 18 కేంద్రాల్లో మాత్రమే వైసీపీ అభ్యర్థి కె.నాగార్జునరెడ్డికి ఆధిక్యత లభించింది. నియోజకవర్గ కేంద్రం, మండల కేంద్రమైన గిద్దలూరులో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డికి 3622 ఓట్ల మెజారిటీ లభించగా కంభంలో 1303 ఓట్లు, బేస్తవారపేటలో 866 ఓట్లు, కొమరోలులో 550 ఓట్లు, రాచర్లలో 17 ఓట్ల ఆధిక్యత టీడీపీకి లభించింది. అర్థవీడులో వైసీపీ అభ్యర్థి నాగార్జునరెడ్డికి 663 ఓట్ల ఆధిక్యత లభించింది. మొత్తం మీద 5 మండల కేంద్రాలలో ప్రజలు టీడీపీని ఆదరించగా ఒక్క మండల కేంద్రంలో మాత్రమే ప్రజలు వైసీపీని ఆదరించారు.

మండలాల వారిగా మెజారిటీ

గిద్దలూరు మున్సిపాలిటీ పరిధిలో టీడీపీ అభ్యర్థి అశోక్‌రెడ్డికి 3622 ఓట్ల ఆధిక్యత లభించగా రూరల్ మండలంలో వైసీపీ అభ్యర్థి నాగార్జునరెడ్డికి 395 ఓట్ల ఆధిక్యత మాత్రమే లభించింది. కంభం మండలంలో టీడీపీకి 1668 ఓట్ల ఆధిక్యత లభించింది. అర్థవీడు మండలంలో వైసీపీకి 2553 ఓట్లు, బేస్తవారపేట మండలంలో 1204 ఓట్లు, రాచర్ల మండలంలో 1169 ఓట్లు, కొమరోలు మండలంలో 1344 ఓట్ల ఆధిక్యత లభించింది.

రెండు బూతుల్లో సమానంగా ఓట్లు

నియోజకవర్గంలోని 14 పోలింగ్ కేంద్రాల్లో అభ్యర్థులకు 10 ఓట్ల కంటే తక్కువ మెజారిటీ లభించగా రెండు పోలింగ్ బూతుల్లో టీడీపీ, వైసీపీ అభ్యర్థులు ఇరువురికి సమానంగా ఓట్లు లభించాయి. బేస్తవారపేట మండలంలోని పాపాయిపల్లెలోపి 87వ నెంబరు బూత్‌లో, గిద్దలూరు మండలం అంబవరంలోని 166వ నెంబరు బూతులో తెలుగుదేశం, వైసీపీ అభ్యర్థులు ముత్తుముల అశోక్‌రెడ్డి, కుందురు నాగార్జునరెడ్డిలకు సమానంగా ఓట్లు పడ్డాయి. దాంతో ఎవరికీ మెజారిటీ లభించలేదు. బేస్తవారపేట మండలం సలకలవీడులోని 94వ బూతులో వైసీపీ అభ్యర్థికి కేవలం ఒక్క ఓటు మాత్రమే ఆధిక్యత లభించింది. అలాగే గిద్దలూరు పట్టణంలోని 201 బూతులో సైతం వైసీపీ అభ్యర్థికి ఒక్క ఓటు ఆధిక్యత మాత్రమే లభించింది. అర్థవీడు మండలం కాకర్లలోని 9వ నెంబరు బూతులో 3 ఓట్లు, గిద్దలూరు మండలం తంబళ్లపల్లిలోని 216వ బూతులో 3 ఓట్లు, కొమరోలు పట్టణంలోని 265వ నెంబరు బూతులో 3 ఓట్ల మెజారిటీ వైసీపీ అభ్యర్థికి లభించింది. బేస్తవారపేట మండలం పెద్దఓబినేనిపల్లెలోని 91వ బూతులో, రాచర్లలోని 150వ నెంబరు బూతులో, దిగువమెట్టలోని 178వ బూత్‌లో 5 ఓట్ల తేడా కనిపించగా రాచర్ల మండలం జెపిచెరువులోని 140 నెంబరు బూతులో, కంచిపల్లిలోని 220 బూత్‌లో 6 ఓట్ల మెజారిటీ మాత్రమే లభించింది.

కంభంలో టీడీపీ అర్ధవీడులో వైసీపీ


కంభం, జూన్ 6 : గిద్దలూరు అసెంబ్లీ నియోజకవర్గంలో నీవా, నేనా అనే రీతిలో టీడీపీ - వైసీపీ అభ్యర్థులైన ముత్తుముల అశోక్‌రెడ్డి, కుందురు నాగార్జునరెడ్డిల మధ్యన పోటీ జరిగింది. ఈ రసవత్తర పోటీలో కంభం, మండలాల ప్రజలు స్వల్ప ఆధిక్యతను టీడీపీకి కట్టబెట్టారు. ఇక అర్ధవీడు మండలంలో వైసీపీకి స్పష్టమైన ఆధిక్యత వచిచంది. అయితే మిగిలిన మండలాల్లో టీడీపీకి వచ్చిన ఆధిక్యతతో ముత్తుముల విజయం సాధించారు. కంభం మండలంలో మొత్తం 37,860 మంది ఓటర్లు ఉండగా 15,819 మంది ఓటర్లు టీడీపీకి, 14,484 ఓట్లు వైసీపీకి వచ్చాయి. కాగా టీడీపీ 1726 ఓట్ల మెజారిటీ సాధించింది. ఇక అర్ధవీడు మండలంలో మొత్తం 27,951 మంది ఓటర్లు ఉండగా అందులో టీడీపీకి 10,634 ఓట్లు పోలు కాగా వైసీపీకి 13,152 ఓట్లు పోలయ్యాయి. 2468 ఓట్ల మెజారిటీ వైసీపీకి వచ్చింది. దీంతో ప్రతి గ్రామంలో ఉత్కంఠంగానే పోరు నడిచింది. ఈ పోరులో అశోక్‌రెడ్డి విజయం సాధించడంతో టీడీపీ శ్రేణులు సంబరాలు చేసుకున్నాయి.

వేటకు వేళాయె!

టీ20 ప్రపంచకప్‌లో తొలి పోరుకు భారత్ సై

నేడు ఐర్లాండ్‌తో ఢీ

రాత్రి 8 గం. నుంచి స్టార్‌స్పోర్ట్స్‌లో..


రోహిత్

న్యూయార్క్: భారత క్రికెట్ అభిమానులంతా ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్న తరుణం రానేవచ్చింది. టీ20 ప్రపంచకప్ గ్రూప్ 'ఏ'లో భాగంగా బుధవారం తమ తొలి మ్యాచ్‌ను ఐర్లాండ్‌తో ఆడనుంది. 2007లో తొలి ప్రపంచ కప్‌ను అందుకున్నాక భారత జట్టుకు ఈ మెగా టోర్నీ ఊరిస్తూనే ఉంది. కెప్టెన్ రోహిత్, విరాట్ కోహ్లీలాంటి అనుభవజ్ఞులు.. సూర్యకుమార్, పంత్, బుమ్రాలాంటి యువ ఆటగాళ్ల సహకారంతో ఈసారైనా కప్‌ను ఖాతాలో వేసుకోవాలనుకుంటోంది. ఇక తాజా టోర్నీలో చిన్న జట్లు అద్భుతంగా పోరాడుతున్న సమయంలో ఐర్లాండ్‌ను తక్కువగా అంచనా వేయడానికి లేదు. అలాగే ఈ జట్టుకు గతంలో పెద్ద జట్లకు షాకిచ్చిన అనుభవం కూడా ఉంది. ఆసీస్‌లో జరిగిన చివరి వరల్డ్‌కప్‌లో ఈ జట్టు ఇంగ్లండ్‌ను ఓడించింది. అలాగే ఇటీవల పాక్‌ను కూడా మట్టికరిపించింది. బల్బిర్నీ, స్టిర్లింగ్, వికెట్ కీపర్ టక్కర్‌లతో పాటు పేసర్ జోషువా లిటిల్ జట్టులో కీలక ఆటగాళ్లు. అటు స్థానిక నసౌ కౌంటీ క్రికెట్ స్టేడియంలో డ్రాప్ ఇన్ పిచ్ ఎలా స్పందిస్తుందనేది ఇరు జట్లకు సవాల్‌గా మారింది. ఐపీఎల్ మాదిరి ఇక్కడ బ్యాటర్లు చెలరేగుదామనుకుంటే బోర్లా పడక తప్పదు. మంగళవారం దక్షిణాఫ్రికా-శ్రీలంక మధ్య జరిగిన మ్యాచ్ ఇందుకు ఉదాహరణగా చెప్పవచ్చు. ఐర్లాండ్‌తో ఆడిన ఏడు టీ20ల్లోనూ భారత్ గెలిచింది.

ఓపెనింగ్ ఎవరో?: ఈ టోర్నీలో భారత్ ఓపెనర్లుగా ఎవరిని బరిలోకి దింపుతారనేది చర్చనీయాంశంగా మారింది. కోచ్ ద్రవిడ్ ఈ విషయమై స్పష్టత ఇవ్వకపోయినా.. రోహిత్‌కు జతగా కోహ్లీని ఆడించే అవకాశం ఉంది. అలా జరిగితే జైస్వాల్ బెంచీకే పరిమితమవుతాడు. ఐపీఎల్ ఫామ్‌ను విరాట్ ఇక్కడా కొనసాగిస్తే జట్టుకు లాభమే. వికెట్ కీపర్‌గా పంత్ ఆడడం ఖాయమే. సూర్యకుమార్‌తో పాటు శివమ్ దూబే, హార్దిక్ మిడిలార్డర్‌లో రానున్నారు. ఇక్కడి పిచ్ స్పిన్‌కు అనుకూలించనుండడంతో లెఫ్టామ్ స్పిన్నర్లు జడేజా, అక్షర్‌లతో పాటు కుల్దీప్‌ను సైతం ఆడించనున్నారు. అయితే బుమ్రాకు జతగా రెండో పేసర్‌గా సిరాజ్, అర్ష్‌దీప్‌లలో ఎవరిని ఎంపిక చేయాలనే డైలమాలో టీమ్ మేనేజ్‌మెంట్ ఉంది. హార్దిక్ మూడో పేసర్‌గా సేవలందించనున్నాడు.


స్టిర్లింగ్

తుది జట్లు (అంచనా)

భారత్: రోహిత్ (కెప్టెన్), విరాట్ కోహ్లీ, పంత్, సూర్యకుమార్, దూబే, హార్దిక్, జడేజా, అక్షర్, కుల్దీప్, బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్.

ఐర్లాండ్: బల్బిర్నీ, స్టిర్లింగ్ (కెప్టెన్), టక్కర్, టెక్టర్, కాంఫర్, డాక్‌రెల్, డిలానీ, అడెయిర్, మెక్‌కార్తి, యంగ్, లిటిల్.

పిచ్, వాతావరణం: పిచ్ స్పందనపై అనిశ్చితి కొనసాగుతోంది. చివరి మ్యాచ్‌లో శ్రీలంక 77 పరుగులకు కుప్పకూలింది. అటు సఫారీలు కూడా ఇబ్బందిపడ్డారు. స్పిన్, పేస్‌కు కూడా అనుకూలించడం సానుకూలాంశం.

అయ్యో.. జొకో

గాయంతో ఫ్రెంచ్ ఓపెన్ నుంచి అవుట్

సెమీస్‌కు గాఫ్, స్వియటెక్



పారిస్: ఫ్రెంచ్ ఓపెన్‌లో అనూహ్య పరిణామం. 25వ గ్రాండ్‌స్లామ్ వేటలోనున్న పురుషుల డిఫెండింగ్ చాంప్, వరల్డ్ నెంబర్‌వన్ నొవాక్ జొకోవిచ్ టోర్నీ నుంచి వైదొలిగాడు. కుడి మోకాలి గాయం కారణంగా జొకో క్వార్టర్‌ఫైనల్ మ్యాచ్ ఆడడం లేదని నిర్వాహకులు మంగళవారం ప్రకటించారు. ఫ్రాన్సిస్కోతో జరిగిన ప్రీక్వార్టర్స్ పోరును అతికష్టమ్మీద నెగ్గిన జొకోవిచ్.. ఆ మ్యాచ్‌లో పలుమార్లు ఇబ్బందిపడ్డాడు. ఈ క్రమంలో నొప్పితోనే ఆ మ్యాచ్‌ను కొనసాగించిన జొకో.. చివరకు ఐదుసెట్ల పాటు పోరాడి గట్టెక్కాడు. మ్యాచ్ తర్వాత ఎమ్ఆర్ఐ స్కానింగ్ తీయించగా, గాయమైనట్లు బయటపడింది. దీంతో జొకోతో క్వార్టర్‌ఫైనల్స్‌లో తలపడాల్సిన కాస్పర్ రూడ్ వాకోవర్‌తో నేరుగా సెమీఫైనల్ చేరాడు. క్వార్టర్స్‌కు ముందే నిష్క్రమించడంతో జొకోవిచ్ ప్రపంచ ర్యాంకింగ్స్‌లో తన నెంబర్‌వన్ స్థానాన్ని రెండోసీడ్ జానిక్ సిన్నర్‌కు కోల్పోనున్నాడు. ఇక, సిన్నర్ 6-2, 6-4, 7-6(3)తో దిమిత్రోవ్‌ను చిత్తుచేసి సెమీఫైనల్‌కు దూసుకెళ్లగా.. జ్వెరెవ్ 4-6, 6-1, 5-7, 7-6(2), 6-2తో హోల్గర్ రూన్‌ను ఓడించి క్వార్టర్స్ చేరాడు. మహిళల సింగిల్స్‌లో టాప్‌సీడ్ స్వియటెక్, మూడోసీడ్ కొకొ గాఫ్ సెమీఫైనల్లో అమీతుమీకి సిద్ధమయ్యారు. క్వార్టర్‌ఫైనల్స్‌లో స్వియటెక్ 6-0, 6-2తో ఐదోసీడ్ వొంద్రుసోవాను ఓడించగా.. గాఫ్ 4-6, 6-2, 6-3తో 8వ సీడ్ జెబ్యూర్‌పై విజయం సాధించింది.

ప్రణయ్‌కు రజావత్ షాక్

'ఇండోనేసియా'లో గాయత్రి జోడీ ముందంజ

జకార్తా: ఇండోనేసియా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో భారత స్టార్ హెచ్ఎస్ ప్రణయ్‌కు చుక్కెదురైంది. భారత్‌కే చెందిన యువ ఆటగాడు ప్రియాన్షు రజావత్ 21-17, 21-12తో మాజీ వరల్డ్ నెంబర్‌వన్ ప్రణయ్‌కు షాకిచ్చి రెండోరౌండ్ చేరాడు. మరో ఆరంభ రౌండ్ పోరులో లక్ష్యసేన్ 21-12, 21-17తో కెంటా సునెయామ (జపాన్)ను ఓడించాడు. ఇతర భారత షట్లర్లలో మహిళల డబుల్స్ ద్వయం గాయత్రి/ట్రీసా జాలీ, మిక్స్‌డ్ జోడీ సుమిత్/సిక్కి రెడ్డి ప్రత్యర్థులపై గెలిచి రెండోరౌండ్లో ప్రవేశించారు.

విహారికి ఎన్‌ఓసీ!

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): రంజీ జట్టు ఎంపికపై ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ)-క్రికెటర్ హనుమ విహారి మధ్య గత సీజన్‌లో జరిగిన వివాదం గుర్తుందిగా! అప్పటి నుంచి తాను వేరే రాష్ట్రానికి ఆడతానని, ఇందుకోసం ఎన్ఓసీ (నిరభ్యంతర పత్రం) ఇవ్వాలంటూ రెండు నెలల్లో విహారి నాలుగుసార్లు ఈమెయిల్స్ పంపించినా స్పందించని ఏసీఏ.. ఏపీలో ఎన్నికల ఫలితాల్లో వైసీపీ పార్టీ ఘోరంగా ఓడడంతో ఒక్కసారిగా దిగొచ్చింది. ఈనెల 3వ తేదీన ఎన్ఓసీ జారీ చేసినట్టు లేఖ తయారు చేసి, విహారికి పంపించింది. కాగా, ఏపీ ఎన్నికల్లో గెలిచిన ఎన్డీఏ కూటమికి 'ఎక్స్'లో అభినందనలు తెలిపిన విహారి.. 'కర్మ ఎవరినీ ఉపేక్షించదు' అని పోస్ట్ చేయడం గమనార్హం.

ఐదేసిన ఫరూఖీ

● అఫ్ఘానిస్థాన్ శుభారంభం

● 125 పరుగులతో ఉగాండా చిత్తు



ప్రావిడెన్స్ (గయానా): టీ20 వరల్డ్‌కప్‌ను అఫ్ఘానిస్థాన్ ఘన విజయంతో ఆరంభించింది. రహ్మనుల్లా గుర్బాజ్ (76), ఇబ్రహీం జద్రాన్ (70) అర్ధ శతకాలతోపాటు పేసర్ ఫజల్‌హక్ ఫరూఖీ (5/9) ఐదు వికెట్లతో విజృంభించడంతో.. గ్రూప్-సిలో మంగళవారం జరిగిన మ్యాచ్‌లో అఫ్ఘాన్ 125 పరుగుల తేడాతో ఉగాండను చిత్తు చేసింది. తొలుత అఫ్ఘాన్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 183 పరుగులు చేసింది. కాస్మాస్, మసాబా చెరో 2 వికెట్లు పడగొట్టారు. ఛేదనలో ఉగాండా 16 ఓవర్లలో 58 పరుగులకే కుప్పకూలింది. రాబిన్సన్ ఒబుయా (14), రియాజత్ అలీ షా (11) మాత్రమే డబుల్ డిజిట్ స్కోర్లు చేశారు. రషీద్, నవీనుల్ చెరో 2 వికెట్లు తీశారు.

బిజినెస్

మదుపరి షాక్.. సూచీలు షేక్



'పోల్' పంచ్‌కు రక్తమోడిన దలాల్‌స్ట్రీట్

- ఒకదశలో 6,234 పాయింట్లు పతనమై 70,000 స్థాయికి జారుకున్న సెన్సెక్స్
- చివరికి 4,390 పాయింట్ల నష్టంతో 72,079 స్థాయి వద్ద ముగిసిన సూచీ
- ఇంట్రాడేలో నిఫ్టీ దాదాపు 2,000 పాయింట్లు డౌన్
- చివర్లో 1,379 పాయింట్ల నష్టంతో 21,885 వద్ద క్లోజ్
- గడిచిన నాలుగేళ్లలో ఇదే అతిపెద్ద మార్కెట్ పతనం
- ఒకదశలో దాదాపు రూ.40 లక్షల కోట్ల సంపద ఉఫ్
- రూ.31 లక్షల కోట్ల నష్టంతో రూ.394.83 లక్షల కోట్లకు పడిపోయిన బీఎస్ఈ మార్కెట్ క్యాపిటలైజేషన్

ముంబై: లోక్‌సభ ఎన్నికల ఫలితాలు స్టాక్ మార్కెట్‌ను భారీగా కుదిపేశాయి. ఎన్డీఏకు సీట్లు 300 కంటే తగ్గడంతోపాటు బీజేపీకి పూర్తి మెజారిటీ లభించకపోవడం మార్కెట్ వర్గాలను తీవ్ర నిరాశకు గురిచేసింది. ఇన్వెస్టర్లు అమ్మకాలు పోటెత్తించడంతో మంగళవారం సూచీలు కుప్పకూలాయి. నాలుగేళ్లలో అతిపెద్ద నష్టాన్ని చవిచూశాయి. దాంతో ఎగ్జిట్ పోల్స్ జోష్‌తో సోమవారం ఆర్జించిన లాభాలన్నీ తుడిచిపెట్టుకుపోయాయి. బీఎస్ఈ సెన్సెక్స్ ఒకదశలో 6,234.35 పాయింట్ల (8.15 శాతం) వరకు క్షీణించి దాదాపు 5 నెలల కనిష్ఠ స్థాయి 70,234.43 వద్దకు పడిపోయింది. ఆ తర్వాత కాస్త కోలుకున్న సూచీ.. చివరికి 4,389.73 పాయింట్ల (5.74 శాతం) నష్టంతో రెండు నెలలకు పైగా కనిష్ఠ స్థాయి 72,079.05 వద్ద ముగిసింది. ఎన్ఎస్ఈలో నిఫ్టీ సైతం ఇంట్రాడేలో 1,982.45 పాయింట్లు (8.52 శాతం) పతనమై 21,281.45 వద్దకు పడిపోయింది. ట్రేడింగ్ నిలిచేసరికి సూచీ 1,379.40 పాయింట్ల (5.93 శాతం) నష్టంతో 21,884.50 వద్ద స్థిరపడింది. కరోనా వ్యాప్తిని అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం లాక్‌డౌన్ విధించడంతో 2020 మార్చి 23న సెన్సెక్స్, నిఫ్టీ 13 శాతం మేర క్షీణించాయి. ఆ తర్వాత సూచీలకు ఇదే అతిపెద్ద ఒక్కరోజు నష్టం. అమ్మకాల సునామీలో ఈక్విటీ మదుపరుల సంపదగా పరిగణించే బీఎస్ఈ నమోదిత కంపెనీల మొత్తం మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.31 లక్షల కోట్లకు పైగా హరించుకుపోయి రూ.394.83 లక్షల కోట్లకు (4.73 లక్షల కోట్ల డాలర్లు) పడిపోయింది. ఒకదశలోనైతే మార్కెట్ సంపద దాదాపు రూ.40 లక్షల కోట్ల మేర ఆవిరైంది.

మరిన్ని ముఖ్యాంశాలు..

- ఎన్నికల ఫలితాలు ఎగ్జిట్ పోల్స్ అంచనాలకు అనుగుణంగా లేకపోవడంతో ఇన్వెస్టర్లు ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రభుత్వ రంగ బ్యాంక్‌లు, పవర్, యుటిలిటీస్, ఎనర్జీ, ఆయిల్ అండ్ గ్యాస్, క్యాపిటల్ గూడ్స్ షేర్లలో భారీగా లాభాల స్వీకరణకు పాల్పడ్డారు. పలు ప్రభుత్వ రంగ షేర్లు పరిమితికి మించి పతనమవడంతో వాటిల్లో ట్రేడింగ్‌ను తాత్కాలికంగా నిలిపివేయాల్సి వచ్చింది.
- సెన్సెక్స్‌లోని 30 లిస్టెడ్ కంపెనీల్లో 27 నష్టపోయాయి. ప్రభుత్వ రంగ ఎన్‌టీపీసీ షేరు 15 శాతానికి పైగా క్షీణించి సూచీ టాప్ లూజర్‌గా మిగిలింది. ఎస్‌బీఐ, ఎల్ అండ్ టీ, పవర్‌గ్రిడ్ సైతం రెండంకెల స్థాయిలో నష్టపోయాయి. ఎఫ్ఎంసీజీ రంగ దిగ్గజం హెచ్‌యూఎల్ మాత్రం 6 శాతం లాభపడి సెన్సెక్స్ టాప్ గెయినర్‌గా నిలిచింది. నెస్లే ఇండియా 3 శాతానికి పైగా పెరిగింది.
- బీఎస్ఈలోని మిడ్‌క్యాప్ సూచీ 8.07 శాతం క్షీణించగా.. స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 6.79 శాతం నష్టపోయింది. ఎఫ్ఎంసీజీ మినహా మిగతా రంగాల సూచీలన్నీ నేలచూపులు చూశాయి. యుటిలిటీస్ 14.40 శాతం, పవర్ 14.25 శాతం పతనమవగా.. ఆయిల్ అండ్ గ్యాస్ 13.07 శాతం, సర్వీసెస్ 12.65 శాతం, క్యాపిటల్ గూడ్స్ 12.06 శాతం, ఎనర్జీ 11.62 శాతం నష్టపోయాయి.
- బీఎస్ఈలో 3,934 కంపెనీల షేర్లు ట్రేడవగా.. 3,349 కంపెనీల స్టాక్ నష్టాలు చవిచూశాయి. 488 మాత్రం లాభపడ్డాయి. 97 యథాతథంగా ముగిశాయి. కాగా, 292 కంపెనీల షేర్లు ఏడాది కనిష్ఠ స్థాయికి పడిపోగా.. 139 ఏడాది గరిష్ఠాన్ని చేరాయి.
- ఫారెక్స్ మార్కెట్లో డాలర్‌తో రూపాయి మారకం విలువ ఏకంగా 37 పైసలు క్షీణించి 83.51 వద్ద ముగిసింది. ఈక్విటీ మార్కెట్లో అమ్మకాలు పోటెత్తడంతో పాటు అంతర్జాతీయంగా డాలర్ బలపడటం ఇందుకు కారణమైంది.

అదానీ షేర్లు ఢమాల్ : నరేంద్ర మోదీకి అత్యంత సన్నిహిత కార్పొరేట్ ప్రముఖుడిగా పేరున్న గౌతమ్ అదానీకి చెందిన అదానీ గ్రూప్ షేర్లు మహా పతనాన్ని చవిచూశాయి. ఇంట్రాడేలో అదానీ పోర్ట్స్ 25 శాతం వరకు క్షీణించింది. పలు కంపెనీల షేర్లు లోయర్ సర్క్యూట్‌ను తాకాయి. దాంతో గ్రూప్‌లోని 10 లిస్టెడ్ కంపెనీల మార్కెట్ సంపద ఒక్కరోజులోనే రూ.3.64 లక్షల కోట్లు తగ్గి రూ.15.78 లక్షల కోట్లకు పడిపోయింది.

పీఎస్‌యూ స్టాక్స్ పరేషాన్ : ప్రభుత్వ రంగ సంస్థలు(పీఎస్‌యూ), ప్రభుత్వ రంగ బ్యాంక్‌ల(పీఎస్‌బీ) షేర్లు భారీగా కుదేలయ్యాయి. ఆర్ఈసీ షేరు ఏకంగా 24.07 శాతం క్షీణించగా.. పీఎఫ్‌సీ 21.62 శాతం, కంటైనర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా 19.43 శాతం, భారత్ ఎలక్ట్రానిక్స్ 19.21 శాతం, ఓఎన్‌జీసీ 16.23 శాతం, కోల్ ఇండియా 13.54 శాతం, ఎన్‌టీపీసీ 14.52 శాతం నష్టపోయాయి. దాంతో నిఫ్టీ పీఎస్ఈ ఇండెక్స్ 16.38 శాతం పతనమై 9,475 స్థాయికి జారుకుంది. పీఎస్‌బీలదీ అదే పరిస్థితి. యూనియన్ బ్యాంక్ 17.65 శాతం, బ్యాంక్ ఆఫ్ బరోడా, పంజాబ్ నేషనల్ బ్యాంక్ 15.15 శాతం చొప్పున నష్టపోయాయి. కెనరా బ్యాంక్ 13.45 శాతం, ఎస్‌బీఐ 13.37 శాతం తగ్గాయి. దాంతో నిఫ్టీ పీఎస్‌యూ బ్యాంక్ ఇండెక్స్ 15.14 శాతం దిగజారి 6,794.25 వద్దకు పడిపోయింది. పీఎస్‌బీలతోపాటు ప్రైవేట్ బ్యాంక్‌లూ భారీ నష్టాలను చవిచూశాయి. దాంతో నిఫ్టీ బ్యాంక్ సూచీ 7.95 శాతం క్షీణించి 46,928.60 వద్దకు జారుకుంది.

మోదీ సర్కారు హయాంలో నిఫ్టీ అతిపెద్ద నష్టాలు

తేదీ	నష్టం (పాయింట్లు)	నష్టం (శాతం)
2024 జూన్ 4	1,379.40	5.93
2022 ఫిబ్రవరి 22	531.95	3.06
2021 నవంబరు 26	509.80	2.91
2021 ఏప్రిల్ 12	524.05	3.53
2021 ఫిబ్రవరి 26	568.20	3.76
2020 మార్చి 23	1,135.20	12.98
2020 మార్చి 16	757.80	7.61
2020 మార్చి 12	868.25	8.30
2020 మార్చి 9	538.00	4.90

బంగారం ధరలు (10 గ్రాములకు రూ.లలో)

	24 క్యారెట్లు	22 క్యారెట్లు	కేజీ వెండి
హైదరాబాద్	72,870 ▲	66,800 ▲	98,500 ▲
ముంబై	71,969 ▲	65,924 ▲	88,837 ▲

ఫారం గేటు అమ్మకం ధరలు (నెక్ 100 గుడ్లు)

5వ తేదీ

హైదరాబాద్	480	విజయవాడ	450
వరంగల్	482	గోదావరి	445
చిత్తూరు	563	విశాఖపట్నం	450

డజను గుడ్లు రూ. 72

ఫామ్‌గేట్ ధర (కిలో) రూ. వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్

హైదరాబాద్	147	విజయవాడ	149
వరంగల్	147	గుంటూరు	149
కరీంనగర్	147	ఒంగోలు	149
మహబూబ్‌నగర్	147	చిత్తూరు	142
కర్నూలు	147	నెల్లూరు	142
విశాఖపట్నం	135	అనంతపురం	149
గోదావరి	149		

తమ్ముళ్ల జోష్

● ఫ్యాన్‌ను ఆటోకు కట్టి వీధుల్లో ఊరేగింపు

● 2వేల రూపాయల బాణసంచా కాల్చిన ఉపాధ్యాయుడు


ఎల్ఈడీ స్క్రీన్ మీద ఫలితాలను చూస్తున్న టీడీపీ శ్రేణులు

కొండపి,జూన్4: కొండపి నియోజకవర్గంలో టీడీపీ కూటమి తరుపున నాల్గో సారి పోటీ చేసిన కొండపి ఎమ్మెల్యే డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి మూడోసారి హ్యాట్రిక్ విజయం సాధించడంతో తెలుగుదేశం, బీజేపీ, జనసేన నాయకులు సంబరాలు చేసుకున్నారు. ఎక్కడికక్కడ గ్రామాల్లో టీవీల ముందు ప్రజలు కూర్చుని ఎన్నికల ఫలితాలను వీక్షించారు. కూటమి అభ్యర్థులు విజయంవైపు దూసుకుపోతుండటంతో కూటమి శ్రేణులు విజయోత్సవ సంబరాలు చేసుకున్నారు. ప్రధానంగా స్వామి విజయ పరంపరలో భాగంగా భారీ మెజార్టీలు రౌండ్‌ల వారీగా వస్తుండటంతో ఆనందోత్సాహాలు వ్యక్తం చేశారు. బాణ సంచా కాల్చి సంబరాలు జరిపారు. టంగుటూరు మండలంలోని ఐవోసీ ఎదురుగా దామచర్ల సత్య కార్యాలయం వద్ద ప్రత్యేకంగా ఎల్ఈడీ స్క్రీన్‌లు ఏర్పాటు చేశారు. టీడీపీ శ్రేణులు ఫలితాలను తిలకించారు. వారితో కలిసి టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి దామచర్ల సత్యన్నారాయణ ఫలితాలను వీక్షించారు. టీడీపీ సీనియర్ నాయకుడు దామచర్ల పూర్ణచంద్రరావు పార్టీ కార్యకర్తలతో కలిసి ఆనందోత్సాహాలు పంచుకున్నారు. స్వీట్లు పంచారు.

బాణసంచా కాల్చిన ఉపాధ్యాయుడు

కాగా ఎగ్జిట్ పోల్స్ అంచనాలను చూసి రెండు వేల రూపాయలకు బాణ సంచా కొనుగోలు చేసి పెట్టిన మండలంలోని ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడు మంగళవారం ఎన్నికల ఫలితాల అనంతరం బాణ సంచా కాల్చాడు. ఈసందర్భంగా ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ ఐదేళ్లలో ఎంత నష్టపోయామో, ఏమి కోల్పోయామో తలుచుకుంటే బాధేస్తుందని ఆయన వాపోయారు. ఫలితాలను చూసి ఆనందోత్సాహాలు వ్యక్తం చేశారు.

స్వామికి హ్యాట్రిక్ విజయం

● ప్రత్యర్థి, మంత్రి సురేష్‌పై 24,710 ఓట్ల ఆధిక్యం

● ఆద్యంతం కొనసాగిన మెజార్టీ

● టీడీపీ కంచుకోటగా కొండపి


ఫలితాల జోష్‌లో విక్టరీ సింబల్ చూపిస్తున్న దామచర్ల సత్య

కొండపి, జూన్4: కొండపి అసెంబ్లీ ఎమ్మెల్యేగా టీడీపీ అభ్యర్థి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి మూడోసారి భారీ మెజారిటీతో విజయం సాధించారు. మంగళవారం జరిగిన కౌంటింగ్‌లో పోస్టల్ బ్యాలెట్ ఓట్లు కాకుండా స్వామికి 1,15,310 ఓట్లు రాగా, రాష్ట్ర మంత్రి ఆదిమూలపు సురేష్‌కు 91,178 ఓట్లు వచ్చాయి. మొత్తం 21 రౌండ్లు నియోజకవర్గంలోని 283 పోలింగ్ బూత్‌లు లెక్కింపు పూర్తయ్యేసరికి స్వామికి 24,132 ఓట్లు మెజారిటీ దక్కింది. పోస్టల్ బ్యాలెట్లతో కలిపి 24,710 ఓట్లు మెజారిటీ సాధించారు. అంటే పోస్టల్ బ్యాలెట్ ఓట్లు 578 స్వామికి మెజార్టీ వచ్చాయి. నియోజకవర్గంలో తొలుత 1వ నెంబరు పోలింగ్ కేంద్రం మర్రిపూడి మండలం నుంచి ప్రారంభమై చివరి 283వ పోలింగ్ కేంద్రం సింగరాయకొండ మండలంతో ముగుస్తుంది. అందిన సమాచారం ప్రకారం మర్రిపూడి మండలంలో స్వామికి 1,557 ఓట్లు మెజారిటీ వచ్చింది. అదేవిధంగా పొన్నలూరు మండలంలో స్వామికి 2,132 ఓట్లు, జరుగుమల్లి మండలంలో స్వామికి 5,059 ఓట్లు, కొండపి మండలంలో స్వామికి 4,090 ఓట్లు మెజారిటీ వచ్చింది. టంగుటూరు, సింగరాయకొండ మండలాల్లో కూడా స్వామికి మెజారిటీ వచ్చింది. నియోజకవర్గంలో సింగరాయకొండ మండలంలో అత్యధిక మెజారిటీ వచ్చింది. దివంగత దామచర్ల ఆంజనేయులుకు 22వేల పైచిలుకు మెజార్టీ ఇప్పటి వరకు అత్యధికం కాగా, స్వామికి అంతకుమించి మెజార్టీ వచ్చింది.



డిక్లరేషన్ అందుకుంటున్న కొండపి ఎమ్మెల్యే స్వామి

సింగరాయకొండలో టీడీపీ హవా

రికార్డులు బద్దలు !

6,332 పైచిలుకు మెజారిటీ

నియోజకవర్గంలో ఆరు మండలాల ఆధిక్యతలో ప్రథమ స్థానం

తుడిచిపెట్టుకుపోయిన వైసీపీ

8 గ్రామాల్లో టీడీపీకి స్పష్టమైన ఆధిక్యత..

2 గ్రామాల్లో మాత్రమే వైసీపీకి సల్పం

సంబరాలు జరుపుకున్న టీడీపీ కూటమి నేతలు

సింగరాయకొండ, జూన్ 4 : సింగరాయకొండ మండలంలో వైసీపీపై టీడీపీకు 6,332 పైచిలుకు భారీ మెజారిటీని లభించింది. దీంతో కొండపి నియోజకవర్గంలోని ఆరు మండలాల ఆధిక్యతలో సింగరాయకొండ ప్రథమ స్థానంలో నిలిచింది. గత సార్వత్రిక ఎన్నికల్లో మండలంలో వైసీపీకి 4,085 మెజారిటీ లభించింది. దీంతో ఈ ఎన్నికల్లో కూడా మండల మెజారిటీపై వైసీపీ నేతలు భారీ ఆశలు పెట్టుకున్నారు. అందుకు భిన్నంగా ఓటర్లు మాత్రం వైసీపీని చావుదెబ్బ కొట్టారు. గత ఎన్నికల్లో ఎప్పుడూ లేని విధంగా భారీ మెజారిటీని టీడీపీకి కట్టబెట్టారు. 2019 ఎన్నికల్లో సింగరాయకొండ పంచాయతీలో వైసీపీకి 1,926 మెజారిటీ లభించగా ఈ ఎన్నికల్లో టీడీపీకి 1,609 ఓట్ల ఆధిక్యత వచ్చింది. పాకలలో గత ఎన్నికల్లో వైసీపీకి 1,551 భారీ మెజారిటీ రాగా ప్రస్తుతం కేవలం 303 ఓట్ల మెజారిటీ మాత్రమే వైసీపీ సాధించగలిగింది. ఊళ్లపాలెంలో గత ఎన్నికల్లో వైసీపీకి 474 ఆధిక్యత రాగా ఈ ఎన్నికల్లో 856 భారీ మెజారిటీ టీడీపీ కైవసం చేసుకుంది. కలికివాయిలో గత ఎన్నికల్లో వైసీపీకి 36 ఓట్లు మెజారిటీ రాగా ఈ ఎన్నికల్లో టీడీపీకి 359 ఓట్ల ఆధిక్యతతో ముందుకు దూసుకెళ్లింది. గత ఎన్నికలో మూలగుంటపాడులో వైసీపీకి 70 ఓట్ల స్వల్ప మెజారిటీ వచ్చింది. ఈ ఎన్నికల్లో 926 ఓట్ల భారీ ఆధిక్యతతో టీడీపీ విజయ దుందుభి మోగించింది. కనుమళ్లలో గత ఎన్నికల్లో టీడీపీ 156 ఓట్ల మెజారిటీ రాగా ఈ ఎన్నికల్లో 698 భారీ ఆధిక్యతను టీడీపీకి ఓటర్లు కట్టబెట్టారు. 2019 ఎన్నికల్లో పాతసింగరాయకొండలో టీడీపీకి 280 ఓట్ల మెజారిటీ వచ్చింది. ఈ ఎన్నికల్లో 761 ఓట్ల భారీ మెజారిటీని టీడీపీ సాధించింది. సోమరాజుపల్లిలో గత ఎన్నికల్లో వైసీపీకి 344 మెజారిటీ రాగా ప్రస్తుత ఎన్నికల్లో టీడీపీ 788 భారీ ఆధిక్యతను సాధించి వైసీపీకి షాక్ ఇచ్చింది. శానంపూడిలో గత ఎన్నికల్లో టీడీపీకి కేవలం 155 ఓట్లు మెజారిటీ సాధించగా ఈ ఎన్నికల్లో 745 భారీ మెజారిటీతో టీడీపీ దూసుకెళ్లింది.బింగినపల్లిలో గత ఎన్నికల్లో 275 వైసీపీకిరాగా ఈసారి 107 మాత్రమే వచ్చాయి.


సింగరాయకొండలో సంబరాలు జరుపుకుంటున్న టీడీపీ నేతలు

కూటమి ప్రభంజనం

ఆంధ్రజ్యోతి, ఒంగోలు

సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ జోరు కొనసాగింది. ఉమ్మడి జిల్లాలో 12 అసెంబ్లీ స్థానాలు ఉండగా పదింటిని టీడీపీ కూటమి కైవసం చేసుకుంది. వైసీపీ రెండింటికి మాత్రమే పరిమితమైంది. ఒంగోలు పార్లమెంట్ కూడా టీడీపీ కైవసం చేసుకుంది. ఫలితాలను పరిశీలిస్తే జిల్లాలో అత్యధికంగా ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గంలో టీడీపీకి 34,100 ఓట్ల ఆధిక్యం లభించింది. ఆ తర్వాత సంతనూతలపాడులో 30,385 ఓట్ల మెజారిటీ వచ్చింది. 20 వేలకు పైబడిన ఆధిక్యతలతో పర్చూరు, అద్దంకి, కొండపి, చీరాల నియోజకవర్గాలలో టీడీపీ అభ్యర్థులు విజయదుందుభి మోగించారు. మార్కాపురంలో 16,746 ఓట్ల ఆధిక్యతతో, కనిగిరిలో 14,739 ఓట్ల ఆధిక్యతతో గెలిచారు. గిద్దలూరులో 1,014 ఓట్ల స్వల్ప మెజారిటీతో టీడీపీ అభ్యర్థి గెలుపొందారు. ఎర్రగొండపాలెంలో 5,477 ఓట్లు, దర్శిలో 2,597 ఓట్ల స్వల్ప ఆధిక్యతతో వైసీపీ అభ్యర్థులు విజయం సాధించారు. దర్శిలో మరో మూడు రౌండ్ల లెక్కింపు మిగిలి ఉండగా రీకౌంటింగ్ కోరుతూ టీడీపీ నాయకులు ఆందోళనకు దిగారు. దీంతో కొద్దిసేపు లెక్కింపునకు బ్రేక్ పడింది. అనంతరం అధికారులు లెక్కింపును కొనసాగించి వైసీపీ అభ్యర్థి బూచేపల్లి విజయం సాధించినట్లు ప్రకటించారు.

టీడీపీలో ముఖ్యులంతా గెలుపు

కూటమి తరఫున ఉమ్మడి జిల్లాలోని 12 అసెంబ్లీ స్థానాలతో పాటు, ఒంగోలు లోక్ సభ నుంచి టీడీపీ అభ్యర్థులు పోటీ చేసిన విషయం విదితమే. వారిలో ముఖ్య నాయకులంతా విజయం సాధించారు. అద్దంకి నుంచి పోటీచేసిన గొట్టిపాటి రవికుమార్ వరుసగా ఐదోసారి గెలుపొందారు. ఆయన సమీప ప్రత్యర్థి అయిన వైసీపీ అభ్యర్థి హనిమిరెడ్డిపై 25,070 ఓట్ల ఆధిక్యం సాధించారు. 2004లో మార్టూరు నుంచి గెలుపొందిన రవికుమార్ 2009 నుంచి వరుసగా నాల్గోసారి అద్దంకి నుంచి గెలుపొందారు. పర్చూరులో ఏలూరి సాంబశివరావు హ్యాట్రిక్ విజయాన్ని సొంతం చేసుకున్నారు. సమీప ప్రత్యర్థి అయిన వైసీపీ అభ్యర్థి యడం బాలాజీపై 24,138 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. కొండపిలో హ్యాట్రిక్ విజయం సాధించిన స్వామికి సమీప ప్రత్యర్థి, వైసీపీ అభ్యర్థి అయిన మంత్రి సురేష్‌పై 24,710 ఓట్ల ఆధిక్యం లభించింది. శాసనసభకు రెండోసారి ఎన్నికైన బీఎన్ విజయ్‌కుమార్ వైసీపీ అభ్యర్థి మేరుగ నాగార్జునపై 30,385 ఓట్లతో గెలుపొందారు.. ఆతర్వాత చీరాలలో టీడీపీ అభ్యర్థి కొండయ్య యాదవ్ సమీప వైసీపీ అభ్యర్థి వెంకటేష్‌పై 20,558 ఓట్ల మెజారిటీతో విజయబావుటా ఎగురవేశారు. టీడీపీ తరఫున గెలుపొందిన విజయ్‌కుమార్, ఉగ్రనరసింహారెడ్డి, కందుల నారాయణరెడ్డి, అశోక్‌రెడ్డి శాసనసభకు ఎన్నికవడం ఇది రెండోసారి. కనిగిరి, మార్కాపురం నియోజకవర్గాల్లో కూడా టీడీపీ అభ్యర్థులు భారీ ఆధిక్యతలతో గెలుపొందడం గత మూడు దశాబ్దాల్లో ఇదే ప్రథమం. కందుకూరులో పోటీచేసి తొలిసారి గెలుపొందిన టీడీపీ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావుకు 17,813 ఓట్ల ఆధిక్యం లభించింది. ఆ నియోజకవర్గంలో టీడీపీకి ఈస్థాయి మెజారిటీ రావడం ఇదే ప్రథమం.

ఒంగోలు లోక్‌సభలో మూడోసారి టీడీపీ గెలుపు

ఒంగోలు లోక్‌సభ స్థానంలో టీడీపీ ఆవిర్భావం అనంతరం ఆ పార్టీ గెలవడం ఇది మూడోసారి 1985లో తొలిసారి ఇక్కడ విజయం సాధించింది. ఆతర్వాత 1999లో ఒకసారి గెలుపొందింది. తిరిగి నాలుగు పర్యాయాల అనంతరం ఈసారి టీడీపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులరెడ్డి విజయఢంకా మోగించారు.

మూడుచోట్ల రెండు దశాబ్దాల అనంతరం టీడీపీ గెలుపు

ఉమ్మడి జిల్లాలోని సంతనూతలపాడు, గిద్దలూరు, కందుకూరు అసెంబ్లీ నియోజకవర్గాల్లో రెండు దశాబ్దాల అనంతరం టీడీపీ అభ్యర్థులు విజయకేతనం ఎగురవేశారు. సంతనూతలపాడు, గిద్దలూరు, కందుకూరు నియోజకవర్గాల్లో 1999లో టీడీపీ అభ్యర్థులు గెలుపొందారు. గిద్దలూరులో విజయకుమార్‌రెడ్డి మృతితో 2001లో జరిగిన ఉప ఎన్నికల్లో ఆయన సతీమణి సాయికల్పనారెడ్డి విజయం సాధించారు. 2004 నుంచి ఇప్పటి వరకూ జరిగిన నాలుగు ఎన్నికల్లోనూ మూడు నియోజకవర్గాల్లో కాంగ్రెస్, వైసీపీ అభ్యర్థులే గెలుపొందారు. ఈ పర్యాయం మూడు చోట్ల టీడీపీ అభ్యర్థులు గెలుపొందగా, సంతనూతలపాడు, కందుకూరులలో భారీ ఆధిక్యతలు లభించాయి. గత ఎన్నికల్లో గిద్దలూరులో వైసీపీకి 81,000 ఓట్ల మెజారిటీ లభించగా, ఈ పర్యాయం ఆమొత్తం పోయి టీడీపీ అభ్యర్థి 1,014 ఓట్ల ఆధిక్యతతో గెలుపొందడం విశేషం.

ఫలించని జగన్ బదిలీల వ్యూహం

అభ్యర్థులను ఒక నియోజకవర్గం నుంచి మరో నియోజకవర్గానికి మార్పు చేసి తద్వారా స్థానికంగా అభ్యర్థులపై ఉన్న వ్యతిరేకతను అధిగమించి గెలుపొందాలని భావించిన వైసీపీ అధినేత జగన్ వ్యూహం బెడిసికొట్టింది. ఎర్రగొండపాలెం ఎమ్మెల్యేగా ఉన్న మంత్రి సురేష్‌ను కొండపికి, గుంటూరు జిల్లా మేమూరులో ఉన్న మంత్రి నాగార్జునను సంతనూతలపాడుకు మార్చి పోటీచేయించారు. అలాగే గిద్దలూరు ఎమ్మెల్యేగా ఉన్న అన్నా రాంబాబును మార్కాపురానికి, మార్కాపురం ఎమ్మెల్యే నాగార్జునరెడ్డిని గిద్దలూరుకు మార్చి రంగంలోకి దింపారు. నలుగురూ టీడీపీ చేతిలో ఘోరపరాజయం పాలయ్యారు. అలాగే పల్నాడు జిల్లా నుంచి అద్దంకికి బదిలీచేసిన హనిమిరెడ్డికి ఓటమి తప్పలేదు. ఒకచోట పనికిరాని చెత్త మరోచోట బంగారం అవుతుందా? అంటూ టీడీపీ అధినేత చంద్రబాబు చేసిన వ్యాఖ్యానాలు వారి ఓటమితో నిజమయ్యాయి.

వైసీపీలో ప్రముఖుల ఘోరపరాజయం

తెలుగుదేశంలో ప్రముఖ నాయకులంతా గెలుపొందగా, వైసీపీలో ముఖ్య నేతలందరూ ఓటమి చెందారు. ఆపార్టీలో కీలకంగా ఉన్న జగన్ సమీప బంధువు, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డికి ఒంగోలులో ఘోరపరాజయం ఎదురైంది. ఐదుసార్లు గెలుపొందిన తనకు తిరుగులేదని పదేపదే ఆయన చేసిన వ్యాఖ్యానాలు వికటించాయి. టీడీపీ అభ్యర్థి జనార్దన్‌కు 30 వేల ఆధిక్యం రావడం అందుకు నిదర్శనం. మంత్రి సురేష్‌పై టీడీపీ అభ్యర్థి స్వామి 24వేల ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. మరోమంత్రి నాగార్జున 30వేల ఓట్ల తేడాతో ఓటమిని చవిచూశారు. వైసీపీ నుంచి యర్రగొండపాలెంలో చంద్రశేఖర్ తొలిసారి గెలుపొందారు.

పార్టీ మారి..

ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డికి వైసీపీ టికెట్ నిరాకరించగా టీడీపీలో చేరి లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేశారు. ఆయన 48,911 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. గత ఎన్నికల్లో చీరాల నుంచి టీడీపీ అభ్యర్థిగా గెలుపొందిన కరణం బలరాం ఆతర్వాత పార్టీ మారి కుమారుడు వెంకటేష్‌ను వైసీపీ అభ్యర్థిగా రంగంలోకి దించగా ఓటమి ఎదురైంది. చీరాల్లో వైసీపీ నుంచి బయటకు వచ్చి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసిన ఆమంచి కృష్ణమోహన్ వైసీపీని ఓడించడంలో కీలకపాత్ర పోషించారు. చీరాల నుంచి గెలుపొందిన టీడీపీ అభ్యర్థి కొండయ్య యాదవ్‌కు 71,360 ఓట్లు రాగా, వైసీపీ అభ్యర్థి వెంకటేష్‌కు 50,802 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ అభ్యర్థి మూడో స్థానంలో ఉన్నప్పటికీ 41,295 ఓట్లు లభించాయి. గెలిస్తే తాను గెలవాలి? లేదా వైసీపీ ఓడిపోవాలి? అన్న తీరులో కృష్ణమోహన్ రాజకీయం చేశారు. దానికి తోడు టీడీపీ అభ్యర్థి బలహీన వర్గాలకు చెందినవారు కావడం. పట్టణాల్లో టీడీపీ కూటమికి లభించిన ఆదరణ తోడై కొండయ్య సునాయాసంగా గెలుపొందారు.

ఆంధ్రజ్యోతి
▲ తమసోమా జ్యోతిర్గమయ

పదును చూపిన ప్రజల విజ్ఞత

ఉత్కంఠకు, ఆకాంక్షలకు తగ్గట్టుగానే, ఎన్నికల ఫలితాలు సంభ్రమాశ్చర్యాలు కలిగించాయి. ఉక్కుపాదాల నుంచి, ఉక్కపోతల నుంచి, దుష్పరిపాలనల నుంచి ఉపశమనం కలిగించాయి. ఆగ్రహానికి, నిరాదరణకు పాత్రులైన నాయకులను, వారి ప్రభుత్వాలను నిర్దాక్షిణ్యంగా ప్రజారంగం నుంచి నెట్టివేశాయి. తిరుగులేని, ఎదురులేని నాయకులనుకున్న వారి ఒడ్డూపొడవూ కత్తిరించి బుద్ధి చెప్పాయి. 2024 ప్రజల తీర్పు భారత రాజకీయరంగాన్ని తిరిగి సంచలనశీలంగా మార్చింది. పదేళ్ల ఏకపక్ష పాలన స్థానంలో తిరిగి సంకీర్ణ రాజకీయాలను ప్రవేశపెట్టింది. జాతీయ రంగస్థలం మీద తెలుగువారి ప్రమేయానికి పట్టం కట్టింది.

భారతీయ జనతాపార్టీకి మెజారిటీ బహుదూరంలోనే నిలిచిపోయింది. ఎన్‌డీఏలోని భాగస్వామ్యపక్షాల సహకారంతో మాత్రమే తిరిగి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలదు. ఆంధ్రప్రదేశ్‌లో జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలోని వైసీపీ ప్రభుత్వాన్ని ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించి సాగనంపారు. తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి కనీవినీ ఎరుగని ఘనవిజయం సాధించింది. కేంద్రంలోని కొత్త ప్రభుత్వంలో తెలుగుదేశం, ఆ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు కీలకపాత్ర పోషించనున్నారు. తెలంగాణలో అధికార కాంగ్రెస్‌కు నిరుత్సాహకరమైన ఫలితాలు వచ్చాయి. గత లోక్‌సభలో నాలుగు స్థానాలు పొందిన తెలంగాణ బీజేపీ తన బలాన్ని రెట్టింపు చేసుకుంది. గత సభలో మూడు స్థానాల బలమే ఉన్నప్పటికీ, ఇటీవల రాష్ట్రంలో అధికారం పొందినందున, మెరుగైన ఫలితాలు సాధించవలసిన కాంగ్రెస్ తన సంఖ్యను ఎనిమిదికి మించి పెంచుకోలేకపోయింది.

వైసీపీ ప్రభుత్వం ఘోరపరాజయం పూర్తిగా స్వయంకృతం. ప్రత్యర్థులు ఎన్నికల ప్రచారంలో ఏకరువు పెట్టిన జగన్ ప్రభుత్వ దుర్మార్గాలకంటే, ప్రజల అనుభవంలోకి వచ్చినవి కొన్ని రెట్లు ఎక్కువ అని ఈ ఫలితాలు చెబుతున్నాయి. వైసీపీ ని అనేక జిల్లాలనుంచి ఏకమొత్తంగానూ తుడిచిపెట్టారంటే, దుష్పరిపాలన తీవ్రత ఎంతటిదో అర్థం చేసుకోవచ్చు. రెండంకెల సంఖ్యకు కూడా చేరుకోలేక కునారిల్లుతూ, ప్రతిపక్ష స్థాయి కూడా దక్కనంత స్వల్పమైన ఉనికి మిగిలిన ఆ పార్టీ తన దుస్థితికి కారణాలను సమీక్షించుకుని సుదీర్ఘ కాలం నిరీక్షించవలసిందే.

కూటమి 21 లోక్‌సభ స్థానాలను సాధించగా, అందులో తెలుగుదేశం సొంతంగా 16 స్థానాలు సంపాదించింది. కేంద్రంలో మెజారిటీ కొరవడిన బీజేపీకి టీడీపీ ఇప్పుడు అత్యంత అవసరమైన, కీలకమయిన భాగస్వామి. బీజేపీ తరువాత అత్యధిక స్థానాలు సాధించిన ఎన్‌డీఏ భాగస్వామి తెలుగుదేశమే. గత రెండు పదవీకాలాల్లో కూడా పేరుకు ఎన్‌డీఏ ప్రభుత్వమే అయినా, తనకు సొంతంగా మెజారిటీ ఉన్నందున నామమాత్రపు సంకీర్ణంగా మాత్రమే వ్యవహరించిన బీజేపీ, ఈసారి అనివార్యంగా భాగస్వామిక రాజకీయాలను అంగీకరించవలసి వస్తుంది. తెలుగుదేశంపార్టీకి, బిహార్‌కు చెందిన జనతాదళ్ యునైటెడ్‌కు వాస్తవ అర్థంలో తగినప్రాధాన్యం విధిగా ఇవ్వవలసి ఉంటుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి విషయంలో అలక్ష్యం చూపుతున్నందుకు, బీజేపీ ఇతర విధానాలపై నిరసనగానూ గతంలో ఎన్‌డీఏ ప్రభుత్వం నుంచి వెలుపలికి వచ్చిన తెలుగుదేశం పార్టీకి, ప్రస్తుత విజయాలు మంచి సానుకూలతను సమకూర్చాయి. రాజధాని, పోలవరం వంటి అభివృద్ధి అంశాల మీద కేంద్రం నుంచి తగిన స్పందనను రాబట్టగలిగే శక్తి టీడీపీకి ఇప్పుడున్నది. చంద్రబాబు నాయుడుకు ఉన్న అపారమైన అనుభవం, కార్యదక్షత వల్ల జాతీయ రంగంలో కూడా ఆయన క్రియాశీల బాధ్యతలు నిర్వహించగలరని, బీజేపీ ప్రభుత్వం దూకుడుకు కళ్లెం వేయగలిగేది కూడా చంద్రబాబేనని ఆశాభావాలు వ్యక్తమవుతున్నాయి.

బీజేపీ ఎనిమిది విజయాలను, బీఆర్ఎస్ సున్నా స్కోర్‌తో కలిపి చూస్తేనే తెలంగాణ ఫలితాలు అర్థమవుతాయి. గత ఏడాది చివరలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో పరాజిత బీఆర్ఎస్‌కు వచ్చిన సుమారు 37 శాతం ఓట్లు పార్లమెంటు ఎన్నికలలో ఎవరికి మళ్లుతాయన్న చర్చ జరుగుతూ వచ్చింది. గణనీయభాగం బీజేపీకి పోయినట్టు అర్థమవుతోంది. కేంద్రంలో మహాబలంతో బీజేపీ ప్రభుత్వం ఉండి ఉంటే, ఈ గెలుపులు రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఇబ్బందులు కలిగించి ఉండేవి. ఇప్పుడు, పరిమిత బలం కలిగిన కేంద్రమే ఉంటుంది కాబట్టి, తక్షణ ప్రమాదం లేదు కానీ, పరిస్థితిని మెరుగుపరుచుకోకపోతే కాంగ్రెస్‌కు, బీఆర్ఎస్‌కు కూడా ఇబ్బందులే ఎదురవుతాయి.



తెలుగు రాష్ట్రాల పరిణామాలకు మించిన ప్రాధాన్యం కలిగినవి, దేశ రాజకీయాల గతినే మార్చగలిగేవి పదిహేడో లోక్‌సభ ఎన్నికల ఫలితాలు. తెలంగాణలో బీజేపీ, ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే కూటమి ఘనవిజయం సాధించాయి కానీ, జాతీయస్థాయిలో బీజేపీకి తీవ్రమైన ఎదురుదెబ్బలు తగిలాయి. ఆంధ్రప్రదేశ్, ఒడిశా రాష్ట్రాలలో ఆ పార్టీ కొత్తగా అధికారంలోకి రాగలుగుతోంది, మధ్యప్రదేశ్, గుజరాత్, ఒడిశా, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాలలోనూ ఘనవిజయాలు సాధించింది. కేరళ వంటి రాష్ట్రంలో ఒక స్థానం గెలవగలిగింది. ఈ విజయాలన్నిటి కంటె, మెజారిటీ ఎదురైన కొరతే బీజేపీకి అతి పెద్ద నష్టం. గత లోక్‌సభలో 303 స్థానాల బలమున్న బీజేపీ, కొత్త లోక్‌సభలో 240 దరిదాపుల్లో సంతృప్తిపడవలసి వచ్చింది. మైనారిటీ ప్రభుత్వాన్ని నడపడం బీజేపీకి కొత్త కాదు. 1999 ఎన్నికలలో బీజేపీ 182 స్థానాలు మాత్రమే గెలుచుకుంది. అయినా మిత్రపక్షాలతో కలిసి ఒకటో ఎన్‌డీఏ ప్రభుత్వం నడిపింది. కానీ, 2014లో 282, 2019లో 303 స్థానాలను గెలుచుకుని సంకీర్ణ ప్రభుత్వాల పేరుతో తన సొంత ప్రభుత్వాలనే నడిపింది. ఈసారి, సొంతంగా 370 స్థానాలు గెలవాలని, మిత్రులతో కలసి 400 గెలవాలని ఆశించింది. అవి కేవలం సంఖ్యలు కావు. మూడింట రెండు స్థానాల మెజారిటీ కోసం 370, కాంగ్రెస్ 1984 రికార్డును అధిగమించడం కోసం 400 అంకెలను ఎంచుకున్నారు. అధిక మెజారిటీ కోరుకున్నది రాజ్యాంగ సవరణలకు వెసులుబాటు కోసమే కావచ్చు. ప్రతిపక్ష 'ఇండియా' కూటమికి అదే ఆయుధంగా మారింది. రాజ్యాంగాన్ని మార్చబోతున్నారని, రాజ్యాంగం అట్టడుగు వర్గాలకు కల్పించిన ప్రత్యేక రక్షణలను తొలగించబోతున్నారని ప్రతిపక్షం చేసిన ఆరోపణ ఓటర్ల మీద తీవ్రంగా ప్రభావం చూపినట్టు, సామాజికవర్గాల వారీ ఓటింగ్ శాతాలు సూచిస్తున్నాయి.

పదిహేనేళ్ల తరువాత కాంగ్రెస్ పార్టీ తన బలాన్ని దాదాపు రెట్టింపు చేసుకోగలగడానికి ఆ పార్టీ మిత్రపక్షాలతో చూపించిన సర్దుబాటు వైఖరి, రాహుల్ జోడో యాత్రలు, విస్పష్టమైన విధానాలతో వైఖరుల రూపకల్పన ముఖ్యమైన కారణాలు. బీజేపీ విస్తరణను అడ్డుకోగలిగిన మమతా బెనర్జీ, అఖిలేశ్ యాదవ్, శరద్ పవార్, ఉద్ధవ్ ఠాక్రేలను ప్రధానంగా చెప్పుకోవాలి. ప్రతిపక్ష పార్టీలను, మాజీ మిత్రపక్షాలను చీలికల ద్వారా బలహీనపరచాలనే ఆలోచనను ప్రజలు సమ్మతించరని మహారాష్ట్ర నిరూపించింది. ద్రవిడ వాదానికి తాను పెట్టనికోటనని తమిళనాడు మరోసారి నిరూపించుకుంది. దేశంలోని ఈ నాయకబాహుళ్యం ఎక్కడికక్కడ ఆత్మరక్షణ చేసుకోవడంతో పాటు, అవాంఛనీయమైన అధిక మెజారిటీలను నిరోధించగలిగింది. పాపం, నవీన్ పట్నాయక్ బీజేపీని సొంతంగా ఢీకొని, నష్టపోయారు.

ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నాటికి, బీజేపీ ఘనవిజయమే ఖాయమన్న అభిప్రాయం దేశంలో నెలకొని ఉన్నది. అధికారపక్షం తగిన రాజకీయ నినాదాలతో సర్వసన్నద్ధంగా ఉన్నట్టు కనిపించింది. మొదటి రెండు దశల ప్రచారంలో సాధారణ అంశాలే వినిపించగా, మూడోదశనుంచి ప్రధాని మాటలో తీవ్రత, విభజనవాదం పెరిగాయి. ప్రధానిహోదాను కూడా ఖాతరు చేయకుండా, ఊహించని రీతిలో నరేంద్రమోదీ మాట్లాడసాగారు. ఆయన అట్లా మాట్లాడడానికి, ఓటర్లలో కనిపిస్తున్న అనాసక్తి కారణమన్న విశ్లేషణలు మొదలయ్యాయి. తక్కిన అన్నిదశలలోను, చివరి రోజుతో సహా, నరేంద్రమోదీ వివాదాస్పదమైన అంశాలే మాట్లాడుతూ వచ్చారు. మోదీ రాజ్యాంగాన్ని మార్చాలనుకుంటున్నారని ఇండియా కూటమి, కాంగ్రెస్ కూటమి బీసీ, ఎస్సీల రిజర్వేషన్లు తగ్గించి ముస్లిములను ఇవ్వాలనుకుంటున్నదని మోదీ పరస్పర ఆరోపణలు సంధించుకున్నారు. మోదీ విభజన వాదానికి పెద్దగా ఆమోదం లభించలేదని ఫలితాలు సూచిస్తున్నాయి. అంతేకాదు, రామమందిర ప్రతిష్ఠను, రాజకీయాలను ప్రజలు వేరువేరుగానే పరిగణించారని తెలుస్తోంది. అయోధ్య (ఫైజాబాద్) స్థానంలో బీజేపీ ఓడిపోయిందంటే అర్థం ఏమిటి?

ఉమ్మడి పౌరస్మృతి, రాజ్యాంగం నుంచి సెక్యులర్ పదం తొలగింపు, ఒకే దేశం–ఒకే ఎన్నిక, నియోజకవర్గాల పునర్విభజన, జీఎస్టీ పరిధిలోకి పెట్రో ఉత్పత్తులు వంటి అనేక అంశాలు బీజేపీ ఎజెండాలో ఉన్నాయి. ఈ అంశాలపై ప్రతిపక్షాలకు, ప్రాంతీయ పార్టీలకు భిన్నాభిప్రాయాలు, సొంత ప్రతిపాదనలు ఉన్నాయి. వీటికి సొంతంగా అధిక మెజారిటీ కావాలి, రాష్ట్రాలలో కూడా సొంతప్రభుత్వాలు ఉండాలి. ప్రాంతీయ పార్టీలను సాధ్యమైనంతగా అప్రధానం, బలహీనం చేయాలన్నది మోదీ నాయకత్వంలోని బీజేపీ ఆశయం. తమ ప్రభుత్వాలు ఉన్నచోట తప్ప, ఇతర ప్రభుత్వాలు ఉన్న చోట, ముఖ్యంగా ప్రాంతీయపార్టీలు ఉన్న ప్రభుత్వాలు ఉన్నచోట నిధుల పంపకంలో గానీ, గవర్నర్‌ల జోక్యంతో కానీ ఇబ్బందులు కల్పించడం గత పదేళ్లుగా చూస్తూ ఉన్నదే. అయితే, అనుకున్నంత బలం సమకూరదేమోనన్న భయం ఏ మూలో ఉండడంతో బీజేపీ ఆంధ్రప్రదేశ్‌లో ప్రాంతీయపార్టీలతో కూటమిలోకి వచ్చింది.

ఎవరిమీదా ఆధారపడనక్కరలేని స్థితిలో, కేంద్రప్రభుత్వ దర్యాప్తు ఏజెన్సీలను ప్రతిపక్షాల మీద ప్రయోగించడానికి, రాజకీయనేతలను జైళ్లలో పెట్టడానికి బీజేపీ ప్రభుత్వానికి వెసులుబాటు లభించింది. రాష్ట్రాల అధికారాలను కుదించే అనేక నిర్ణయాలను కూడా గత పదేళ్లలో యథేచ్ఛగా తీసుకోగలిగారు. సంకీర్ణ ప్రభుత్వాలను నడిపేవారు ఏకాభిప్రాయ సాధనలో నిమగ్నం కావలసి ఉంటుంది. అందుకు వాజపేయి, మన్మోహన్ సింగ్‌కు ఉన్నటువంటి మృదు స్వభావం అవసరం. నరేంద్ర మోదీ తానే మూడోసారి ప్రధాని కాదలచుకున్నట్టు, మంగళవారం సాయంత్రం ఢిల్లీలో పార్టీ కార్యక్రమంలో ఇచ్చిన సందేశం సూచిస్తోంది. ప్రస్తుత విజయాన్ని ఎన్డీఏ విజయంగానే చెబుతున్నారు, రాబోయే ప్రభుత్వాన్ని ఎన్‌డీఏ ప్రభుత్వంగానే సంబోధించారు. అవినీతిపై చండశాసనంలో తగ్గేదే లేదని, వికసిత్ భారత్ లక్ష్యాల సాధనలో ముందుకే వెడతామని ఆయన గట్టిగా చెప్పారు. 2019 నాటి సంబరాలతో పోల్చినప్పుడు, ఇప్పటి పార్టీ కార్యక్రమం నీరసంగానే కనిపించింది.

లోక్‌సభ ఫలితాలు మోదీ పరాజయాన్నే సూచిస్తున్నాయని కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే అన్నారు. బీజేపీ ఎన్నికల ప్రచారం అంతా మోదీ వ్యక్తి ప్రతిష్ఠచుట్టూ జరిగినందున, మెజారిటీ పొందలేకపోవడం మోదీ వ్యక్తిగత అపజయంగా పరిగణించడంలో తప్పేమీ లేదు. మోదీ, అమిత్ షా ఇద్దరే మొత్తం పరిపాలనాచక్రాన్ని, రాజకీయచక్రాన్ని ఇంత కాలం తిప్పుతూ వచ్చినందున, సంప్రదింపులు, సమన్వయం అవసరమైన నూతన ప్రభుత్వాన్ని వారు సౌకర్యంగా నిర్వహించగలరా అన్న అనుమానం రావడం సహజం. తాను తప్పుకుంటానని మోదీ పార్టీ ముఖ్యుల ముందు ప్రస్తావించారేమో తెలియదు కానీ, ప్రస్తుతానికి పాత నాయకద్వయమే అగ్రపీఠాలపై కొనసాగుతారనిపిస్తోంది.

ఇండియా కూటమి నుంచి చంద్రబాబు నాయుడుకు, నితిశ్ కుమార్‌కు సూచనలు వెళ్లాయని చెబుతున్నారు కానీ, వారు అందుకు అంగీకరించే అవకాశం లేదు. ఈ తరుణంలో వారు తమ భాగస్వాములను మార్చుకోవడం నైతికం కాదు. కాకపోతే, ప్రజాస్వామిక సంప్రదాయాలను అనుసరించేట్టు, విభేదించేవారితోనూ విపక్షాలతోనూ వేధింపు ధోరణిలో వ్యవహరించకుండా బీజేపీని మిత్రపక్షాలు కట్టడి చేయగలిగితే బాగుండునని ప్రజాస్వామికవాదులు ఆశిస్తున్నారు.

ఈ ఎన్నికలు నిరూపించిన మరొక ముఖ్యమైన అంశం, మతం పేరుతో, జాతీయత పేరుతో ఎంతటి ఉద్వేగాలను వ్యాపింపజేసినా, అవి దైనందిన జీవన సమస్యల నుంచి ప్రజలను ఎంతోకాలం దృష్టి మళ్లించలేవు. ఈ ఎన్నికలఫలితాలు గ్రామీణ భారతంలోని సంక్షోభపరిస్థితులను సూచిస్తున్నాయని, ప్రజలు స్పష్టంగా ఒక సంకేతం పంపించారని విశ్లేషకులు చెబుతున్నారు.


ప్రజాప్రతినిధుల అరాచక హింసోన్మాదాన్ని, అవినీతిని ఓటు ఆయుధంతో తిప్పి కొట్టిన ఆంధ్రప్రదేశ్ ప్రజలు, తమ కొత్త ప్రభుత్వం ద్వారా విభజనానంతర సమస్యల పరిష్కరించుకుంటారని, అన్ని హంగుల రాజధానితో సహా అభివృద్ధి ఆకాంక్షలన్నిటిని సాధించుకుంటారని ఆశిద్దాం. ●

బాబు నాయకత్వానికి, కూటమి దక్షతకు పట్టం

చంద్రబాబు పాలనలో 2014–19 మధ్య అన్ని వర్గాలు, అన్ని ప్రాంతాలు లబ్ధిపొందాయి. అభివృద్ధి, సంక్షేమం, సామాజిక న్యాయం సమపాళ్లలో జరిగింది. ప్రజాస్వామ్యయుతంగా పాలన నడిచింది. 2019–24 మధ్య జగన్ పాలన చంద్రబాబు పాలనకు పూర్తి విరుద్ధంగా నడిచింది. ఆ తేడాను ప్రజలు అనుభవపూర్వకంగా అర్థం చేసుకున్నారు. జగన్‌ను గెలిపించి మోసపోయామని ప్రజలు బాధపడుతున్న సమయంలో అక్రమ కేసులతో చంద్రబాబును 53 రోజులు జైల్లో నిర్బంధించారు. భువనేశ్వరిని శాసనసభలో అవమానపరచడాన్ని ప్రజలు జీర్ణించుకోలేకపోయారు. లోకేష్ ప్రజాగళాన్ని అడ్డుకోవడం, పవన్‌కళ్యాణ్ వ్యక్తిత్వంపై దాడి చేయడం ప్రజలకు కోపాగ్ని రగిల్చింది. అంతిమ నిర్ణేతలు ప్రజలేగాని నిర్బంధాలు, మద్యం పీపాలు కాదని ఈ ఎన్నికలు రుజువు చేశాయి.

ఆంధ్ర రాష్ట్ర చరిత్రలో ఇది అతిపెద్ద ప్రజా తీర్పు. జగన్‌కు ప్రతిపక్ష హోదాను కూడా ప్రజలు ఇవ్వలేదు. విధ్వంసం నుండి రాష్ట్రాన్ని చంద్రబాబు పాలన మాత్రమే గట్టెక్కించగలదని ప్రజలు భావించి ఇచ్చిన తీర్పు ఇది. మోసపోయిన పేదలు ఇచ్చిన తీర్పు. భవిత కోసం యువత ఇచ్చిన తీర్పు. అభివృద్ధి, సంక్షేమం, సామాజిక న్యాయం కోసం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు ఇచ్చిన తీర్పు. తమ ఆస్తులు, ప్రాణాలు కాపాడుకోవడానికి సకల జనులు ఇచ్చిన తీర్పు. ప్రజాస్వామ్య పరిరక్షణకు మేధావులు ఇచ్చిన తీర్పు. మోదీ, చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ నాయకత్వాలకు ప్రజలు పట్టం కట్టిన తీర్పు.

ఈ అధికారం చంద్రబాబుకు పూలబాట కాదు. రూ. 13 లక్షల కోట్లు అప్పుతో ఏడాదికి రూ.50 వేల కోట్ల వడ్డీ, అసలు వాయిదాల చెల్లింపు భారం మోయాల్సి వుంది. వివిధ వర్గాలకు జగన్ పెట్టిన బకాయిలు రూ.2 లక్షల కోట్ల చెల్లింపులు చేయాల్సి వుంది. మేనిఫెస్టో హామీలు అమలు చేయాలి. పోలవరం పూర్తి చేసి నదుల అనుసంధానం చేయాల్సి వుంది. అమరావతి నిర్మాణం చేసి ఉద్యోగాలు, సంపద సృష్టి చేయాల్సి ఉంది. నీలి మీడియా, జగన్ మాఫియా దుష్ప్రచారాలు, దాడులు ఎదుర్కోవాల్సి వుంటుంది. ఈ విజయంతో కూటమి శ్రేణులు నమ్రత పెంచుకుని ప్రజాభిమానాన్ని మరింత పెంచుకోవాలి.



2004లో చంద్రబాబు ఓడిపోకుండా వుంటే నేడు ప్రతి జిల్లా కేంద్రం మరో సైబరాబాద్ అయి వుండేది. 2019లో ఓడిపోకుండా వుంటే నేటికి 175 నియోజకవర్గ కేంద్రాలు ఉపాధి కల్పనా కేంద్రాలుగా అభివృద్ధి అయి వుండేవి. రాష్ట్రానికి జగన్ విధ్వంసం వల్ల కలిగిన నష్టాన్ని అధిగమించాలి. అందుకు చంద్రన్న నాయకత్వమే తగినదని ప్రజలు నిర్ణయించారు. అందుకే, క్లాసు, మాసు ఒక్కటై బందిపోట్ల ముఠాను చిత్తుచిత్తుగా ఓడించాయి. జగన్ అండ్ కో ఒక్కో కుటుంబంపై రూ.8 లక్షల భారం మోపాడు. విషపూరిత మద్యం పోసి 35 లక్షల మంది పేదల ఆరోగ్యాలను పాడు చేశాడు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు, అగ్రవర్ణ పేదల అసైన్‌మెంట్ భూములు 10 లక్షల ఎకరాలు కొల్లగొట్టారు. లక్ష కోట్ల సబ్‌ప్లాన్ నిధులు దారి మళ్లించాడు. పంచాయతీలు, మున్సిపాలిటీల నిధులు దారిమళ్లించి స్థానిక పాలనను నిర్వీర్యం చేశారు. పోలవరాన్ని గండికొట్టి కరువుకోరలకు ప్రజల్ని బలిపెట్టాడు. విశాఖ భూ కబ్జాల కోసం అమరావతిపై నిందలు మోపి ఉద్యోగాలు, సంపద సృష్టించే రాజధాని లేకుండా చేశాడు. ల్యాండ్, శాండ్, వైన్, మైన్, గంజాయి, డ్రగ్స్, ఎర్రచందనం మాఫియాగా మారి రూ.10 లక్షల కోట్లు విలువ గల ప్రకృతి వనరుల్ని, ప్రభుత్వ ఖజానాను కొల్లగొట్టారు. ప్రయివేట్ ఆస్తుల్ని, భూముల్ని కబ్జా చేయడానికి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తెచ్చారు. ప్రశ్నించిన పౌరుల్ని, మీడియాను, మేధావుల్ని, ప్రతిపక్షాలపై అక్రమ కేసులు పెట్టి జైళ్లలో తోయించాడు. చిన్నాన్న హంతకుల్ని కూడా కాపాడే దుర్మార్గ స్థితికి దిగజారాడు. తన నేరాలు, ఘోరాల నుండి ప్రజల దృష్టి మళ్ళించడానికి కుల, మత, ప్రాంతీయ విద్వేషాల్ని రెచ్చగొట్టాడు. పదిచ్చి వంద గుంజుకొన్న వైనాన్ని పేదలు అర్థం చేసుకున్నారు. తన స్వార్థ రాజకీయం కోసం 30 మందికి పైగా పింఛన్‌దారుల ప్రాణాలు పోగొట్టి శవ రాజకీయం చేశాడు. గులకరాయి దాడి కథ నడిపి ఓ బీసీ బిడ్డను 45 రోజులు జైలుపాలు చేశాడు. కోడికత్తి డ్రామాతో దళిత యువకుణ్ణి ఐదేళ్ళు జైలుపాలు చేశాడు. పేదల్ని ఇలా కాల్చుకు తిని పేదల మనిషిగా కపట ప్రేమ ఒలకబోశాడు. పేదల ద్రోహి జగన్ అని, పేదల పెన్నిధి చంద్రన్న అని గుర్తించి వైకాపాకు పేదలు తగిన శాస్తి చేశారు. అన్ని వర్గాలు, అన్ని ప్రాంతాలు కూటమికి అఖండ విజయం చేకూర్చాయి. రాష్ట్ర చరిత్రలో ప్రతిపక్ష నాయకత్వ హోదా కోల్పోయింది జగన్ ఒక్కడే.

– గురజాల మాల్యాద్రి
టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి

మోదీ మ్యాజిక్ ఏమయింది?



■ ఎ. కృష్ణారావు
ఇండియాగేట్


'రా'సిన అక్షరం కన్నా ఉపన్యాసాలే జనాన్ని ప్రభావితం చేస్తాయని నాకు తెలుసు. మహా మహా రచయితలు సాధించలేని మార్పు ఈ భూమిపై గొప్ప వక్తలే సాధించారు' అని జర్మనీ నియంత హిట్లర్ తన ఆత్మకథ 'మెయిన్ కాంఫ్' (ఆంగ్లంలో 'మై స్ట్రగుల్') ముందుమాటలో రాశారు. కాని నేతలు ఎంత గొప్ప వక్తలైనా వారి మాటల్లో నిజాయితీ లేకపోతే, రోజుకో రకంగా మాట్లాడితే, మాట్లాడిన మాటల్లో అబద్ధాలున్నాయని తెలితే ప్రజలు ఆ మాటల్ని విశ్వసించరని ఎవరికి ఎప్పుడు ఎలా బుద్ధి చెప్పాలో వారికి బాగా తెలుసని మంగళవారం నాడు వెల్లడైన 18వ సార్వత్రిక ఎన్నికల ఫలితాలు నిరూపించాయి. భారత ప్రజాస్వామ్య చరిత్రలో ఈ ఫలితాలను సువర్ణ ఘట్టంగా భావించవచ్చు.

ఒక దశాబ్ద కాలం (2014–24)లో దేశంలో అన్ని వ్యవస్థలపై పట్టు సాధించిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ తానేమి చేసినా ప్రజలు హర్షిస్తారని, కేవలం తన ప్రచారంతోనే వారు మైమరిచిపోయి బీజేపీకి పట్టం కడతారని ఆశించినట్లు అర్థమవుతోంది. ఈ ఏడాది దేశ వ్యాప్తంగా ఆయన దాదాపు 200 ఎన్నికల సభల్లో ప్రసంగించారు. వివిధ భాషల్లో కనీసం 50 టీవీ చానెల్స్‌కు ఇంటర్వ్యూలు ఇచ్చారు. ఎన్నికలు లేనప్పుడు కూడా ఆయన నెలకు కనీసం 20 ప్రసంగాలు చేశారు. టీవీ చానెల్స్, సోషల్ మీడియా యుగం కనుక తన హావభావాలతోనూ, ధ్యానముద్రలతోనూ కూడా జనాన్ని ఆయన ప్రభావితం చేయాలనుకున్నారు. తన పేరును తానే వందలసార్లు ఉచ్చరించారు. బీజేపీకి స్టార్ క్యాంపెయినర్లు ఎంతో మంది ఉన్నప్పటికీ మోదీయే అసలైన స్టార్ క్యాంపెయినర్‌గా వ్యవహరించారు. నూతన పార్లమెంట్ భవనం ప్రారంభం నుంచి రాముడి ప్రాణప్రతిష్ఠ వరకు తానొక్కడే అన్నట్లుగా వ్యవహరించారు. పదే పదే ఒకే మాట చెబితే జనం నమ్ముతారేమోనని భావించి చార్ సౌ పార్ (400కు పైగా) సీట్లు సాధిస్తామని చెప్పుకున్నారు. కాంగ్రెస్ ఈ సారి 50 సీట్లు కూడా దాటదని చెప్పారు. తానేది చెబితే జనం అది నమ్ముతారని పరిపూర్ణంగా విశ్వసించిన మోదీ ప్రతిపక్షాలు ప్రజల వనరులను ముస్లింలకు పంచిపెడతారని చెప్పేందుకు కూడా వెనుకాడలేదు. మహాత్ముడిపై రిచర్డ్ అటెన్ బరో సినిమా తీయక ముందు గాంధీ ఎవరో లోకానికి తెలియదని చెప్పేందుకు కూడా ఆయన తెగించారు!

రోజురోజుకూ ఒక వ్యక్తి కేంద్రీకృత వ్యవస్థగా మారిన భారతీయ జనతా పార్టీకి మోదీ తిరుగులేని నాయకుడే కావచ్చు, ఆయన నాయకత్వానికి ఆయనే ముగ్ధుడై తనది కారణ జన్మ అని, దేవుడే తనను పంపించాడని చెప్పుకున్నారు. పూరీ జగన్నాధుడే మోదీ భక్తుడని బీజేపీ అధికార ప్రతినిధి ఒకరు వాక్రుచ్చారు. మోదీ నేతృత్వంలో భారతీయ జనతా పార్టీ నిర్మాణపరంగా ఎంతో ఎదిగిపోయిందని, దానికి ఆర్ఎస్ఎస్ వంటి సంస్థ అవసరం ఇక ఏ మాత్రం లేదని భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు జగత్ ప్రకాశ్ నడ్డాయే ప్రకటించారు. గంటకు పైగా ఇంటర్వ్యూలు చేయడం తప్ప ప్రజల మనసుల్లో ఉన్న ప్రశ్నలను లేవనెత్తాలని జర్నలిస్టుల రూపంలో వచ్చిన టీవీ ప్రతినిధులు కూడా అనుకోలేదు. ఏమైతేనేం దాదాపు 80 రోజులుగా జరిగిన ఎన్నికల ఘట్టంలో ఎన్నో నాటకీయ దృశ్యాలు, భావోద్వేగ ప్రసంగాలు, ఉత్కంఠభరితమైన సన్నివేశాలు చూసే అవకాశం కలిగింది. అంతిమంగా ఎగ్జిట్ పోల్స్ నిర్వహించిన దాదాపు డజన్ సంస్థలు ఎన్డీఏకు 350కి పైగా స్థానాలు లభిస్తాయని, మోదీ అన్నట్లుగా 400 దాటినా ఆశ్చర్య పోనక్కర్లేదని ప్రకటించడంతో ఈ దేశంలో మీడియా సంస్థల దైర్యం ఎంత దిగజారిపోయిందో, ఎందుకు వారు భయోత్పాతానికి గురయ్యారో అర్థం అవుతుంది. కేవలం షేర్ మార్కెట్ పతనం కాకుండా ఉండేందుకే వారు అలా చేశారా అన్న అనుమానాలూ లేకపోలేదు.

నిజానికి మోదీని ఢీకొనడం అంత సులభం కాదని, ఆయన ఏ విధంగానైనా తాను అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తారని అనుకున్నవారే ఎక్కువగా ఉన్నారు. చండీగఢ్‌లో మేయర్ ఎన్నికల్లో బ్యాలట్ పేపర్లలో మార్పులు చేయడం, సూరత్‌లో కాంగ్రెస్ అభ్యర్థి పేరును ప్రతిపాదించినవారు రిటర్నింగ్ అధికారి వద్దకు రాలేకపోవడం, ఇండోర్‌లో నామినేషన్ వేసిన కాంగ్రెస్ అభ్యర్థి చివరి నిమిషంలో నామినేషన్ ఉపసంహరించుకోవడం, ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన తర్వాత ఇద్దరు ముఖ్యమంత్రులు అరెస్టు కావడం వంటి ఘట్టాల తర్వాత ఇక మోదీ ఘన విజయాన్ని ఎవరు ఆపగలరులే అని చాలా మంది భావించారు. ఈడీ, సీబీఐ వంటి సంస్థలు సృష్టించిన భయోత్పాతం అంతా ఇంతా కాదు. పార్లమెంట్‌లో చర్చలు లేకుండా, ప్రతిపక్షాలు లేకుండా బిల్లులు ఆమోదించడంతో ప్రజాస్వామ్యం అపహాస్యం పాలైందనిపించింది. ఎన్నికల బాండ్లపై సుప్రీం తీర్పుతో బీజేపీ అక్రమ నిధుల వసూళ్ల గురించి జనానికి తెలిసినా పెద్దగా పట్టించుకోరేమో అనిపించింది. కాని ఆశ్చర్యకరంగా ఎన్నికల ఫలితాలను చూస్తే మోదీ మాయాజాలం చాలా మటుకు మాయమైపోయినట్లు అర్థమవుతోంది.

నిజానికి ఈ ఎన్నికల్లో ప్రతిపక్షాలు అవసరమైనంత



నిజానికి బీజేపీ నుంచి గెలిచిన వారిలో ఒరిజినల్ బీజేపీ నేతలకన్నా బయటి పార్టీల నుంచి వచ్చిన వారు చెప్పుకోదగ్గ సంఖ్యలోనే ఉన్నారు. మోదీ మూలంగానే బీజేపీకి ప్రాభవం ఏర్పడిందని చెప్పడానికి వీల్లేదు. 2014లో కొన్ని సామాజిక, చారిత్రక, ఆర్థిక కారణాల వల్ల బీజేపీకి ప్రజలు పట్టం కట్టారు. పుల్వామా, బాలాకోట్ సంఘటనలు జరగకపోతే 2019లో బీజేపీకి మెజారిటీ వచ్చేది కాదేమో? కేవలం మోదీ పేరును మార్మోగిస్తే సరిపోదని 2024లో తేలిపోయింది.

సంఘటితంగా పనిచేయలేదు. ఇండియా కూటమి ఏర్పాటైన కొద్ది రోజుల్లోనే ఆ పార్టీలో సీనియర్ నాయకుడు నితీశ్ కుమార్ ప్లేటు ఫిరాయించి మరోసారి బీజేపీతో చేతులు కలిపారు. తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ పశ్చిమ బెంగాల్‌లో ఇండియా కూటమి సభ్యులకు తగినన్ని సీట్లు ఇచ్చేది లేదని చెప్పేశారు. పంజాబ్‌లో కూడా కాంగ్రెస్ ఒంటరిగా పోటీ చేయాల్సి వచ్చింది. కాంగ్రెస్ ఖాతాలను స్తంభింపచేయడంతో ఆ సంస్థ ఆర్థికంగా బలహీనపడింది. మధ్యప్రదేశ్, హర్యానాలాంటి చోట్ల బలమైన కాంగ్రెస్ నేతల్ని బీజేపీ తన వైపునకు తిప్పుకుంది. పశ్చిమ బెంగాల్‌లో ప్రతిపక్ష పార్టీలను నిలువునా చీల్చారు. ఎన్నో బలహీనతలు, సమస్యలు, వనరుల లోపాల మధ్య కొట్టుమిట్టాడుతూ ప్రతిపక్షాలు ప్రచారాన్ని నిర్వహించాయి. మోదీ, ఆయన దళం చేసిన భారీ ప్రచారం ముందు ప్రతిపక్షాల ప్రచారం వెలవెలబోయినట్లు కనిపించింది. అయినప్పటికీ ఇవాళ బీజేపీ గత రెండు ఎన్నికల్లో మాదిరి మెజారిటీ సీట్లు సాధించలేకపోవడం, ఇండియా కూటమికీ, ఎన్డీఏకు మధ్య సీట్ల వ్యత్యాసం బాగా తగ్గిపోవడం మోదీ ఏకచత్రాధిపత్యాన్ని జనం కోరుకోవడం లేదని అనుకోవడానికి ఆస్కారం కలిగిస్తుంది.

ఉత్తరప్రదేశ్ లాంటి బీజేపీ కంచుకోటలో సగానికి సగం సీట్లు కోల్పోవడం, అయోధ్య భాగంగా ఉన్న ఫైజాబాద్‌లోనే బీజేపీ అభ్యర్థి ఓడిపోవడం దేనికి సంకేతం? గతంలో కూడా బాబ్రీ మసీదు కూల్చివేత తర్వాత జరిగిన నాలుగు రాష్ట్రాల ఎన్నికల్లో బీజేపీ పరాజయం పాలైంది. అయోధ్యలో నాడు కూడా బీజేపీ అభ్యర్థి ఓటమి పాలయ్యారు. ఇప్పుడు రామమందిర నిర్మాణం తర్వాత కూడా యూపీలో బీజేపీ ప్రాభవం తగ్గిపోవడం ఏ సంకేతాలు పంపిస్తున్నాయి? రామమందిర నిర్మాణం కల్పించిన భావోద్వేగాలు పొంగే కాని, వాపు కాదని, ఈ దేశంలో మతాన్ని రాజకీయాలతో సమ్మిళితం చేయడాన్ని రాజ్యాన్ని ప్రజలు విశ్వసించడం లేదని అనుకోవాలా? లేక ప్రధానమంత్రి నరేంద్రమోదీ మతాన్ని తన స్వంత రాజకీయాలకు ఉపయోగించుకోవడాన్ని జనం హర్షించడం లేదని భావించాలా? నిజానికి మోదీ వన్ మాన్ షోను కొందరు ఆర్ఎస్ఎస్ నేతలే హర్షించలేదు. ఈ ఎన్నికల్లో మోదీకి సంపూర్ణ మెజారిటీ రాకపోతేనే మంచిదని, వస్తే తమను కూడా లెక్కచేయరని అనుకున్న ఆర్ఎస్ఎస్ పెద్దలు కూడా ఉన్నారు. ఎందుకో నాగపూర్ కూడా ఈ సారి అన్యమనస్కంగానే వ్యవహరించింది. ఆర్ఎస్ఎస్ పూర్తిగా బీజేపీని వదిలేస్తే ఈ 240 సీట్లు కూడా వచ్చేవి కావని అనుకునేవారు ఉన్నారు.

నిజానికి బీజేపీ నుంచి గెలిచిన వారిలో ఒరిజినల్ బీజేపీ నేతలకన్నా బయటి పార్టీ నుంచి వచ్చిన వారు చెప్పుకోదగ్గ సంఖ్యలోనే ఉన్నారు. ఉదాహరణకు తెలంగాణలో బీజేపీ నుంచి గెలిచిన వారిలో సగానికి పైగా ఇతర పార్టీల నుంచి వచ్చినవారే. కేరళలో సినీనటుడు సురేష్ గోపి బీజేపీ బలంతో కన్నా తన వ్యక్తిగత ఆకర్షణ ఆధారంతో గెలిచారనవచ్చు. ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం మద్దతు లేకపోతే బీజేపీకి అసెంబ్లీలో కాని, పార్లమెంట్‌లో కాని ఒక్క సీటు కూడా వచ్చే అవకాశం లేదు. అందువల్ల మోదీ మూలంగానే బీజేపీకి ప్రాభవం ఏర్పడిందని చెప్పడానికి వీల్లేదు. 2014లో కొన్ని సామాజిక, చారిత్రక, ఆర్థిక కారణాల వల్ల భారతీయ జనతా పార్టీకి ప్రజలు పట్టం కట్టారు. పుల్వామా, బాలాకోట్ సంఘటనలు జరగకపోతే 2019లో కూడా బీజేపీకి మెజారిటీ వచ్చేది కాదని చెప్పేవారు కూడా లేకపోలేదు. 2024లో కేవలం మోదీ పేరును మార్మోగిస్తే సరిపోదని తేలిపోయింది.

ఏమైతేనేం పది సంవత్సరాల తర్వాత దేశంలో మళ్లీ సంకీర్ణ రాజకీయాలు ప్రారంభమయ్యాయి. రెండుసార్లు అఖండమైన మెజారిటీతో బీజేపీని గెలిపించినప్పటికీ మోదీ మళ్లీ దేశం సంకీర్ణ యుగంలోకి వెళ్లకుండా చేయలేకపోయారు. ఇది కూడా మంచి పరిణామమే. రాష్ట్రాల ఆకాంక్షలను విస్మరించకుండా ఉండేందుకు ఇది తోడ్పడుతుంది. నిజానికి ఈ పదేళ్లు ప్రజాస్వామికంగా, ఏకాభిప్రాయ సాధనతో పరిపాలన సాగించి ఉంటే, ప్రతిపక్షాలనూ విశ్వాసంలోకి తీసుకుని ఉంటే, అన్ని వ్యవస్థల్నీ నియంత్రణలోకి తీసుకోకుండా వాటిని పారదర్శకంగా స్వేచ్ఛగా పని చేయించి ఉంటే, ఏడాదికి కనీసం ఒక్క విలేఖరుల సమావేశమైనా నిర్వహించి అరమరికలు లేకుండా మాట్లాడి ఉంటే, ప్రతిపక్షాలను అణచివేయాలన్న ఆలోచనను వదిలిపెట్టి ఉంటే మోదీ మళ్లీ భారీ మెజారిటీతో తిరిగి వచ్చేవారేమో. ఒక బలమైన వ్యవస్థ, బలమైన భావజాలం ఉన్నప్పటికీ అవి ఒక వ్యక్తి చుట్టూ తిరిగితే విజయవంతం కాలేవని ఈ ఎన్నికలు స్పష్టం చేశాయి.

(ఆంధ్రజ్యోతి ఢిల్లీ ప్రతినిధి)

స్వచ్ఛమైన పర్యావరణమే గొప్ప వారసత్వ ఆస్తి!

భూమిపై ఉన్న అన్ని జీవులకు పర్యావరణం ప్రాథమిక జీవన సహాయక వ్యవస్థ. ఇది సహజ, మానవ నిర్మిత భాగాల కలయిక. సహజ భాగాలలో గాలి, నీరు, భూమి, జీవులు ఉన్నాయి. రోడ్లు, పరిశ్రమలు, భవనాలు మొదలైనవి మానవ నిర్మిత భాగాలు. సహజ వాతావరణాన్ని నాలుగు ప్రధాన భాగాలుగా విభజించవచ్చు – బయోస్ఫియర్, లిథోస్ఫియర్, హైడ్రోస్ఫియర్, అట్మాస్ఫియర్. భూమిపై పొరను లిథోస్ఫియర్ అని పిలుస్తారు. ఇది రాళ్ళు, ఖనిజాలతో చేసిన నేల పలుచని పొర. హైడ్రోస్ఫియర్ సముద్రాలు, మహాసముద్రాలు, నదులు, సరస్సులు, చెరువులు మొదలైన నీటి వనరులను కలిగి ఉంటుంది. నీటి ఆవిరి, వాయువులు, ధూళి కణాలతో కూడిన వాతావరణం భూమిని చుట్టుముట్టే గాలి పొర. మానవులు, మొక్కలు, జంతువులతో కూడిన జీవ ప్రపంచం జీవగోళాన్ని ఏర్పరుస్తుంది. పర్యావరణాన్ని తయారు చేయడంలోను, విచ్ఛిన్నం చేయడంలోనూ మానవులు భారీ పాత్ర పోషిస్తున్నారు. భూమిపై అత్యున్నత మేధోశక్తిగా, మానవులు పర్యావరణ క్షేమాన్ని చాలావరకు ప్రభావితం చేస్తారు. అన్ని జీవులపై పర్యావరణ ప్రభావం మానవులు పర్యావరణంతో వ్యవహరించే విధానానికి నేరుగా అనులోమానుపాతంలో వుంటుంది. గాలి, నీరు లేదా భూమి లేకుండా ఎలాంటి ఉనికి సాధ్యం కాదు.

భూమిపై సంచరించే అన్ని రకాల ప్రాణుల ఉనికికి పర్యావరణమే ప్రాథమిక మూలం. అయితే, నేడు పర్యావరణం విపరీతంగా దోపిడీ చేయబడుతోంది, దీని కారణంగా పర్యావరణ పరిస్థితులు రోజురోజుకు అధ్వాన్నంగా మారుతున్నాయి. గాలి, నీరు మరియు భూమి కాలుష్యం, మైనింగ్, పారిశ్రామికీకరణ, ఆధునిక పట్టణీకరణ, అటవీ నిర్మూలన, రసాయన వ్యర్థాల విడుదల వంటివి పర్యావరణం క్రమంగా క్షీణించడానికి కారణమయ్యే కొన్ని ప్రధాన కారకాలు.

పర్యావరణపు వేగవంతమైన క్షీణతను తగ్గించడానికి ప్రపంచ నాయకులు కృషి చేస్తున్నారు. అలాగే ఐక్యరాజ్యసమితి వంటి సంస్థలు పర్యావరణ సమస్యలను అరికట్టడానికి ప్రజలకు అవగాహన కల్పించడానికి, చర్యలు తీసుకోవడానికి చొరవతో ముందుకు వచ్చాయి. ఈ కార్యక్రమాల్లో కొన్ని 2019 సస్టెయినబుల్ డెవలప్మెంట్ సమ్మిట్, 2019 క్లయిమేట్ యాక్షన్ సమ్మిట్, సస్టెయినబుల్ డెవలప్‌మెంట్ కోసం 2030 ఎజెండా, పారిస్ ఒప్పందం, ఇంకా నదుల సంరక్షణ, అటవీ పెంపకం, తీర నిర్వహణ, చిత్తడి నేల పరిరక్షణ మొదలైన అనేక ఇతర కార్యక్రమాలు చేపట్టాయి. తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వాలు మొక్కుబడి కార్యక్రమాలు చేస్తున్నాయి. ప్రచార ఆర్భాటంగా పర్యావరణ దినోత్సవం రోజున కొన్ని మొక్కలు నాటుతున్నాయి. నాయకుల పర్యటనల సందర్భంగా అవి అడ్డుగా ఉంటున్నాయని అధికారులు కొన్ని చెట్లను నరికేస్తున్నారు. ఇలాంటి విధానాలకు స్వస్తి చెప్పాలి. చిత్తశుద్ధితో మొక్కలు నాటి, వాటి పోషణ భారాన్ని కూడా ప్రభుత్వాలు చిత్తశుద్ధితో స్వీకరించాలి. కవులు, రచయితల నుండి పర్యావరణ సాహిత్యాన్ని ఆహ్వానించి, ప్రోత్సహించి పుస్తకాలుగా అచ్చేసి రేపటితరానికి అందించాలి. పర్యావరణం కేంద్రంగా పాఠ్యపుస్తకాలను రూపొందించాలి.

వన్యప్రాణులు, వివిధ జాతుల మనుగడ కోసం పర్యావరణాన్ని పరిరక్షించడం అవసరం. వాతావరణ మార్పుల వినాశకరమైన వేగంతో, కాలుష్యం – పర్యావరణం దోపిడీ ఫలితంగా, పర్యావరణానికి మరింత నష్టం జరగకుండా రక్షించే మార్గాలను కనుగొనడం మొదటి ప్రాధాన్యతగా వుండాలి. పర్యావరణాన్ని మానవ దోపిడీకి ముందున్న పూర్వ స్థితికి తీసుకురావడం చాలా ముఖ్యమైన, ఏకైక పరిష్కారం.

కొందరు తమ స్వార్థం కోసం కొండల్ని పిండి చేస్తున్నారు, చెట్లన్నీ నేల కూలుస్తున్నారు, నీటి నిల్వల్ని పీల్చేస్తున్నారు, జంతువుల్ని వేటాడి చంపుకు తింటున్నారు, పక్షుల్ని కాల్చుకు తింటున్నారు. మొత్తం పర్యావరణాన్ని దోచేసి ఆర్థిక నిల్వల్ని పెంచుకుంటున్నారు. రేపటి తరానికి అసలు పర్యావరణ పచ్చదనపు ఆనవాలు లేకుండా చేస్తున్నారు. మంచి గాలి, నీరు, భూమి, ఆహ్లాదం లేకుండా రేపటితరం ఎలా జీవించగలుగుతుంది? ఆస్తులుంటే సరిపోతుందా? పీల్చేందుకు ఆక్సిజన్ అవసరం లేదా? పర్యావరణ పరిరక్షణంతా ప్రభుత్వ బాధ్యతగానే భావించకుండా ప్రజలు కూడా తమవంతుగా కృషి చేయాల్సిన అవసరం వుంది. పచ్చని పర్యావరణాన్ని కొల్లగొట్టడం మాని, మనిషికొక మొక్కయినా నాటాలి. ఆ కోట్లాది మొక్కలు నేలపై తల ఎత్తుకు నిలబడి, మన ఆరోగ్యాన్ని అనారోగ్యం వైపునకు వాలిపోకుండా నిలబెడతాయి.

– కలిమిశ్రీ, నవ్యాంధ్ర రచయితల సంఘం
(నేడు ప్రపంచ పర్యావరణ దినోత్సవం)

వ్యాసాలు, ఉత్తరాలు పంపవలసిన చిరునామా: ఎడిటోపేజీ, ఆంధ్రజ్యోతి, ప్లాట్–76, అశ్వినీ లే ఔట్, హుడా హైట్స్, రోడ్ నంబరు–70, జూబ్లీహిల్స్, హైదరాబాద్–500033. మెయిల్:editpage@andhrajyothy.com

'దద్దాల' సొంత మండలంలో టీడీపీకే ఆధిక్యం

వెలిగండ్ల, జూన్ 4: కనిగిరి అసెంబ్లీ వైసీపీ అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ సొంత మండలంలో టీడీపీ ఆధిక్యత చాటుకుంది వెలిగండ్ల మండలంలో పెరుగుపల్లి నారాయణ స్వగ్రామం. ఆయన భార్య మంజుభార్గవి హుస్సేన్‌పురం సర్పంచ్‌గా ఉన్నారు. వారి సొంత మండలంలో టీడీపీ 346 ఓట్ల మెజార్టీతో టీడీపీ ఘనవిజయం సాధించింది. 2019లో వైసీపీ 5,650 మెజారిటీ సాధించింది. ఈసారి 346 ఓట్లతో టీడీపీ విజయం సాధించింది. మండలంలో 28,655 మంది ఓటర్లు ఉండగా, 25,168 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం ఓటర్లలో మహిళలు 12,176 మంది, పురుషులు 12,992 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలో కార్యకర్తలు టీడీపీ అభిమానులు బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు.

ఉగ్రకు జై కొట్టిన పీసీపల్లి

పీసీపల్లి, జూన్ 4: పీసీపల్లి మండలంలో టీడీపీ కూటమి అభ్యర్థి ఉగ్ర నరసింహారెడ్డికి జై కొట్టారు. మండలంలో మొత్తం 39 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు జరిగాయి. 16 పోలింగ్ కేంద్రాల పరిధిలో వైసీపీకి ఆధిక్యత రాగా, 23 పోలింగ్ కేంద్రాల్లో టీడీపీ ఆధిక్యత సాధించింది. మండలం మొత్తంమీద టీడీపీకి 2,700పైగా ఓట్ల మెజారిటీ వచ్చింది. మండలంలో అత్యధికంగా పెదఅలవలపాడు పంచాయతీలో టీడీపీకి 1061 ఓట్ల మెజారిటీ వచ్చింది. కనిగిరి ఎమ్మెల్యేగా ఉగ్ర నరసింహారెడ్డి విజయం సాధించడంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ కూటమి ఘనవిజయం సాధించడంతో మండలంలోని టీడీపీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు.





కనిగిరి నగర పంచాయతీ, పామూరులో సైకిల్ పైచేయి

- 15 రౌండ్లలో టీడీపీ హవా
- 7 రౌండ్లలో వైసీపీ స్వల్ప అధిక్యత

కనిగిరి, జూన్ 4: కనిగిరి నియోజకవర్గంలో టీడీపీ కూటమి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఘనవిజయం సాధించారు. 15 రౌండ్లలో టీడీపీ అధిక్యత సాధించగా, ఐదు రౌండ్లలో మాత్రమే వైసీపీకి స్వల్ప మెజార్టీ వచ్చింది. కనిగిరి నగర పంచాయతీతో పాటు పామూరు మండలంలో సైకిల్ హవా కొనసాగింది. వైసీపీ అభ్యర్థి దద్దాల నారాయణకు 91,140 ఓట్లు, పోస్టల్ ఓట్లు 923 రాగా మొత్తం 92,063 ఓట్లు వచ్చాయి. టీడీపీ అభ్యర్థి డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డికి 1,05,060 ఓట్లు, పోస్టల్ ఓట్లు 1742, మొత్తం 1,06,802 వచ్చాయి. 14,739 ఓట్ల మెజార్టీతో టీడీపీ అభ్యర్థి ఉగ్ర విజయం సాధించారు.

రౌండ్లవారీగా ఓట్ల వివరాలు ..

రౌండ్	టీడీపీ	వైసీపీ	అధిక్యత
1	4593	4668	75 (వైసీపీ)
2	4551	5138	587 (వైసీపీ)
3	5593	5412	181 (టీడీపి)
4	4605	4714	109 (వైసీపీ)
5	5266	4806	460 (టీడీపీ)
6	5157	4035	1112 (టీడీపీ)
7	4411	4107	304 (టీడీపీ)
8	4083	4266	183 (వైసీపీ)
9	6201	4595	1606 (టీడీపీ)
10	6377	3246	3131 (టీడీపీ)
11	6475	5047	1428 (టీడీపీ)
12	4984	5116	132 (వైసీపీ)
13	3525	4574	1049 (వైసీపీ)
14	4794	3702	1092 (టీడీపీ)
15	4580	3603	977 (టీడీపీ)
16	4626	4260	366 (టీడీపీ)
17	4869	4044	825 (టీడీపీ)
18	4093	3707	386 (టీడీపీ)
19	4338	3724	614 (టీడీపీ)
20	5646	4166	1480 (టీడీపీ)
21	5362	3064	2298 (టీడీపీ)
22	952	1126	174 (వైసీపీ)

ఉగ్రకు శుభాకాంక్షలు తెలిపిన కోటపాటి

పామూరు, జూన్ 4: కనిగిరి శాసనసభ్యులుగా ఎన్నికైన డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డిని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్దనరావు శుభాకాంక్షలు తెలిపారు. ఉగ్రను కలిసి అభినందించిన వారిలో ఇరిగినేని రవీంద్రబాబు, గుర్రం వెంకటేశ్వర్లు, కోటపాటి నరసింహారావు ఉన్నారు.

తెలుగుమహిళల హర్షం

పామూరు, జూన్ 4: సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో టీడీపీ కూటమి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్రనరసిం హారెడ్డి విజయ కేతనం ఎగుర వేయడంతో పామూరు మండల తెలుగు మహిళలు హర్షం వ్యక్తం చేశారు. పామూరు మండలంలో ఉగ్రకు సుమారుగా ఐదు వేలకు పైగా మెజార్టీ రావడానికి ప్రధాన కారణం చంద్ర బాబు ప్రకటించిన సూపర్‌సిక్స్ పథకాలను కూటమి శ్రేణులతో పాటు తెలుగు మహిళలు ప్రజల్లో విస్తృ తంగా ప్రచారం చేయడమేనన్నారు.

హర్షం వ్యక్తం చేసినవారిలో మాజీ జడ్పీటీసీ బొల్లా మహాలక్ష్మమ్మ, బి.మున్ని, ఎం.రమాదేవి, ఆవుల రమణమ్మ, షేక్ రహీమున్ని, జగదాబి రమణమ్మ, నూర్‌బి, తదితరులు ఉన్నారు.











ఒంగోలులో టీడీపీ నేతల ఆనందం

చరిత్ర సృష్టించిన ఏలూరి

నియోజకవర్గంలో టీడీపీ రికార్డ్ స్థాయి విజయం

హ్యాట్రిక్ సాధించిన సాంబన్న

ఎమ్మెల్యే ఏలూరి

పర్చూరు, జూన్ 4 : పర్చూరు నియోజకవర్గంలో 2024 సార్వత్రిక ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ 24,138 ఓట్లు సాధించి ఎమ్మెల్యే ఏలూరి చరిత్రను సృష్టించారు. పర్చూరు నియోజకవర్గం ఏర్పాటు అయిన తరువాత ఈ స్థాయిలో మెజార్టీ సాధించిన దాఖలాలు లేవు. కౌంటింగ్ ప్రారంభం నుంచి ప్రతి రౌండ్‌లో ఏలూరి హవా నడిచింది. రాజకీయ చైతన్యానికి ప్రతీకగా నిలిచే పర్చూరు నియోజకవర్గంలో ప్రతి ఎన్నికల్లో పోటీ నువ్వా నేనా అన్నట్లు ఉండేది. ఏ అభ్యర్థి గెలిచినా రెండు వేల ఓట్లు అటూ ఇటూ ఉండేది. అప్పటి కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ వెంకటేశ్వరావు టీడీపీ అభ్యర్థి బాచిన చెంచు గరటయ్యపై 15,546 ఓట్లు సాధించారు. 2014లో వైసీపీ అభ్యర్థి గొట్టిపాటి భరత్‌పై ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు 10,775 ఓట్లతో విజయం సాధించారు. ఈ రెండు ఎన్నికలు మినహా చెప్పుకోదగ్గ మెజార్టీ దాఖలు కాలేదు. ఈ తరుణంలో ప్రస్తుత ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఏలూరి అత్యధిక మెజార్టీలో ఓట్లు సాధించి చిత్రను కాలరాసారు.

ప్రతి మండలంలోనూ కూటమిదే హవా

పర్చూరు నియోజకవర్గంలో ఉన్న ఆరు మండలాలకు సంబంధించి ప్రతి మండలంలోనూ కూటమి అభ్యర్థి ఏలూరి సాంబశివరావు అధిక్యతను ప్రదర్శిస్తూ విజయం వైపు సాగారు. మార్టూరు, యద్దనపూడి, పర్చూరు, కారంచేడు, ఇంకొల్లు, చినగంజాం మండలాల్లో టీడీపీ అభ్యర్థి ఏలూరి మెజార్టీ సాధించి సత్తా చాటారు. 2014 ఎన్నికల్లో మొత్తం ఆరు మండలాలలో కూడా టీడీపీ హవానే సాగింది. తరువాత జరిగిన 2019 ఎన్నికల్లో యద్దనపూడి, పర్చూరు, కారంచేడు మండలాల్లో పూర్తిగా టీడీపీ హవా సాగింది. మార్టూరు, ఇంకొల్లు, చినగంజాం మండలాల్లో వైసీపీ అధిక్యత చూపినా విజయం మాత్రం ఏలూరికే దక్కింది. ప్రస్తుతం జరిగిన 2024 ఎన్నికల్లో ఆరు మండలాల్లో విజయం సాధించడంతోపాటు, ప్రతి మండలంలో ప్రత్యర్థి వైసీపీ అభ్యర్థిపై అనూహ్య మెజార్టీ సాధించి ఏలూరి సత్తాచాటారు.

మార్టూరు మండలంలో ఏలూరికి భారీ మెజారిటీ

మార్టూరు, జూన్ 4 : పర్చూరు నియోజకవర్గంలో టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు వైసీపీ అభ్యర్థి బాలాజీపై మార్టూరు మండలంలో భారీ మెజారిటీ సంపాదించారు. మంగళవారం బాపట్లలో జరిగిన ఓట్ల లెక్కింపులో మండలంలో టీడీపీ అభ్యర్థికి భారీ మెజారిటీ దక్కడంతో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. 2014, 2019లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కూడా టీడీపీకి మండలంలో ఇంత మెజారిటీ రాలేదు. 2019 ఎన్నికల్లో మండలంలో టీడీపీ, వైసీపీ కంటే 445 ఓట్లు వెనుకంజలో పడింది. ప్రస్తుత ఎన్నికల్లో ఏలూరి సాంబశివరావు మండలంలో వైసీపీపై 5398 ఓట్లు ఆధిక్యతను పొందారు. అంతేగాకుండా గత అసెంబ్లీ ఎన్నికల్లో మార్టూరుటౌన్‌లో టీడీపీ 44 ఓట్లు వెనుకంజలో ఉండగా, ప్రస్తుతం 2050 ఓట్లు ఆధిక్యతను ఏలూరి సాధించారు. టీడీపీ మండల మెజారిటీ భారీగా పెరగడానికి మార్టూరు టౌన్ మెజారిటీ సపోర్టుగా నిలిచిందని టీడీపీ శ్రేణులు బావిస్తున్నారు.

గ్రామాలవారీగా టీడీపీ మెజారిటీ

మండలంలో 16 గ్రామాలలో 14 చోట్ల టీడీపీకి వైసీపీ పార్టీపై మెజారిటీ లభించింది. వైసీపీకి కేవలం రెండు గ్రామాలలో మాత్రమే బొబ్బేపల్లి 29, లక్కవరం 73 ఓట్లు ఆధిక్యత లభించింది. ఇక టీడీపీకి మెజారిటీ పరంగా గ్రామాలైన నాగరాజుపల్లి 213, రాజుపాలెం 34, డేగరమూడి 179, మార్టూరు 2050, ద్రోణాదుల 783, చిమ్మిరి బండ 148, జొన్నతాళి 64, ఇసుకదర్శి 163, వలపర్ల 944, కోలలపూడి 356, బొల్లాపల్లి 163, తాటివారిపాలెం 20, రాజుగారిపాలెం 223, కోనంకి 160 ఓట్లు ఆధిక్యత లభించింది.

యద్దనపూడి మండలంలో 2464 మెజారిటీ

యద్దనపూడి, (మార్టూరు) జూన్ 4 : యద్దనపూడి మండలంలో పర్చూరు శాసనసభ్యునిగా తెలుగుదేశం కూటమి అభ్యర్థిగా పోటీ చేసిన ఎమ్మెల్యే ఏలూరికి వైసీపీ పార్టీపై 2464 ఓట్లు ఆధిక్యత లభించింది. 2019లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మండలంలో టీడీపీకి 779 ఓట్లు ఆధిక్యత లభించింది. ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల్లో దాదాపుగా గత ఎన్నికల్లో వచ్చిన మెజారిటీ కన్న మూడు రెట్లు మెజారిటీ లభించడంతో టీడీపీ శ్రేణులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మండలంలో అనంతవరం గ్రామంలో టీడీపీకి 669 ఓట్లు ఆధిక్యత లభించింది. మండలంలో మెజారిటీ రావడంలో అనంతవరం గ్రామం సపోర్టుగా నిలిచిందని నాయకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

గ్రామాలవారీగా

యద్దనపూడి మండలంలో 14 గ్రామాలు ఉండగా వాటిలో 11 చోట్ల టీడీపీకి మెజారిటీ రాగా మిగిలిన మూడు గ్రామాలలో వైసీపీకి ఆధిక్యత లభించింది. ఇక టీడీపీకి మెజారిటీ వచ్చిన గ్రామాలవారీగా సూరవరపుపల్లెలో 134 ఓట్లు, అనంతవరం 669, చింతపల్లిపాడు 391, యద్దనపూడి 198 యనమదల 234, వింజనంపాడు 74, పోలూరు 372, జాగర్లమూడి 248, గన్నవరం 311, పూనూరు 38, చిమటావారిపాలెం 120 ఓట్లు మెజారిటీ లభించింది. అదేవిధంగా వైసీపీకి శ్యామలవారిపాలెంలో 123 ఓట్లు, మున్నంగివారిపాలెంలో 90, తనుబొద్దివారిపాలెంలో 112 ఓట్లు ఆధిక్యత లభించింది.

ఎమ్మెల్యేగా ధ్రువీకరణపత్రం అందుకున్న కొండయ్య

చీరాల, జూన్ 4 : టీడీపీ కూటమి అభ్యర్థి ఎంఎం కొండయ్య తన కుమారులు గౌరీఅమర్‌నాథ్, మహేంద్రనాథ్‌లతో కలసి మంగళవారం రిటర్నింగ్ అధికారి సూర్యనారాయణరెడ్డి నుంచి ఎమ్మెల్యే గెలుపొందినట్లు ధ్రువీకరణ పత్రం అందుకున్నారు. ఓట్ల లెక్కింపు అననంతరం ఆర్‌వో నిబంధనల మేరకు కొండయ్యకు ఎమ్మెల్యేగా గెలుపొందినట్లు ధ్రువీకరణ పత్రం అందజేశారు. అనంతరం కొండయ్య మాట్లాడుతూ తన గెలుపునకు, కూటమి గెలుపు కృషి చేసిన, సహకరించిన పార్టీల శ్రేణులకు, నాయకులకు, కార్యకర్తలకు, శ్రేయోభిలాభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు.

కృతజ్ఞతలు తెలిపిన గొట్టిపాటి

టీడీపీ కూటమికి ఘన విజయం అందించిన రాష్ట్ర ప్రజలకు, అద్దంకి నియోజకవర్గంలో 4వ సారి భారీ మెజార్టీతో తనను గెలిపించిన ప్రజలకు, టీడీపీ, జనసేన, బిజేపీ శ్రేణులకు ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ కృతజ్ఞతలు తెలిపారు. తన శక్తి మేర అద్దంకి నియోజకవర్గాన్ని అభివృద్ధి పధంలో నడిపించేందుకు కృషి చేస్తానని గొట్టిపాటి తెలిపారు.

కట్టుదిట్టంగా.. ప్రశాంతంగా..



రైజ్ ఇంజనీరింగ్ కళాశాల వద్ద పోలీస్ బందోబస్తు

భారీ భద్రత మధ్య సాగిన ఓట్ల లెక్కింపు
కలెక్టర్, ఎస్పీ నిరంతర పర్యవేక్షణ
రైజ్ కళాశాల పరిసరాలలో మోహరించిన పోలీసులు
అడుగడుగునా తనిఖీలు, ట్రాఫిక్ నియంత్రణ
జిల్లా అంతటా ఆంక్షలు.. ఒంగోలులో మరింత అధికం, సంబరాలు నిషేధం
మందకొడిగా ప్రారంభమై ఊపందుకున్న కౌంటింగ్, రాత్రి వరకు సాగిన ప్రక్రియ

ఒంగోలు, జూన్ 4 (ఆంధ్రజ్యోతి) : సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు కట్టుదిట్టంగా, ప్రశాంతంగా సాగింది. ఒంగోలు నగర సమీపంలో ఉన్న రైజ్ కళాశాల ప్రాంగణంలో మంగళవారం రోజంతా ఓట్ల లెక్కింపు కొనసాగింది. భారీగా పోలీస్ బందోబస్తు, అడుగడుగునా లోపల తనిఖీలు మొదలు నిరంతరం నిఘా, ట్రాఫిక్ మళ్లింపుతో పాటు కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్, జిల్లా ఎస్పీ గరుడ్ సుమిత్‌సునీల్ స్వీయ పర్యవేక్షణలో రాత్రివరకు ప్రక్రియ సాగింది. జిల్లాలోని ఎనిమిది అసెంబ్లీ అలాగే ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గంతో పాటు బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని సంతనూతలపాడు సెగ్మెంట్‌కు సంబంధించి పార్లమెంట్ పరిధిలోని ఓట్ల లెక్కింపును కూడా ఇక్కడ నిర్వహించారు. అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గాల వారీ ఓట్ల లెక్కింపునకు అధికారులు విడివిడిగా హాళ్లను ఏర్పాటు చేశారు. ఒక్కొక్క హాలులో 14 టేబుళ్లను ఉంచారు. ఒక్కో టేబుల్‌కు ముగ్గురేసి సిబ్బందిని నియమించారు. అలాగే పోస్టల్ బ్యాలెట్ లెక్కింపునకు ఒక్కొక్క హాలుకు ఐదు టేబుళ్లను ఏర్పాటు చేసి నలుగురు సిబ్బందిని నియమించారు. గత నెల 13న పోలింగ్ జరిగిన అనంతరం ఆయా నియోజకవర్గాల నుంచి ఈవీఎంలను తెప్పించి రైజ్ కాలేజీలో స్ట్రాంగ్ రూములలో భద్రపరిచిన అధికారులు లెక్కింపు హాళ్లను వాటి పక్కనే ఏర్పాటు చేశారు. రిటర్నింగ్ అధికారి పర్యవేక్షణలో భద్రత నడుమ ఈవీఎంలను హాలులోకి తీసుకొచ్చి ఒక్కో రౌండ్‌కు 14 ఈవీఎంలను లెక్కించారు. ఉదయం 8గంటలకు తొలుత పోస్టల్ బ్యాలెట్‌లను, 8.30 గంటలకు ఈవీఎంలలో ఓట్ల లెక్కింపును చేపట్టారు. తొలి రెండు రౌండ్లు కాస్తంత మందకొడిగా సాగినా అనంతరం ఊపందుకొని మధ్యాహ్నానికి సగానికి పైగా లెక్కింపు పూర్తయింది. ఆయా నియోజకవర్గాల్లోని పోలింగ్ కేంద్రాల సంఖ్యను బట్టి 19నుంచి 22 రౌండ్లలో లెక్కింపు సాగగా మధ్యాహ్నం మూడు గంటలకు సంతనూతలపాడు అసెంబ్లీ ఫలితాన్ని తొలిగా అధికారులు ప్రకటించారు. సాయంత్రం ఐదు గంటలకు ఒంగోలు, కనిగిరి, కొండపి, మార్కాపురం నియోజకవర్గాల ఫలితాలు వెల్లడించగా అనంతరం గిద్దలూరు, దర్శి, వైపాలెం ఫలితాలు వచ్చాయి.

ఒంగోలు పార్లమెంట్ స్థానం ఓట్ల లెక్కింపు రాత్రి వరకు సాగింది. ఈవీఎంలలో ఓట్ల లెక్కింపు ఒకటి, రెండు చోట్ల కాస్తంత జాప్యం మినహా ఒకింత వేగంగానే సాగినా పోస్టల్ బ్యాలెట్ల ఓట్ల లెక్కింపు కొంత మేర ఆలస్యంగా సాగింది. ఉదయం ఐదు గంటల నుంచే ఒక వైపు సిబ్బంది, మరో వైపు కౌంటింగ్ ఏజెంట్లు వందలాది మంది వచ్చారు. అప్పటికే పూర్తి బందోబస్తు చర్యలలో ఉన్న పోలీసులు వారందరినీ అడుగడుగునా తనిఖీలు చేసి లోపలకు అనుమతించారు. రైజ్ కళాశాలకు రెండు కిలోమీటర్ల దూరం నుంచే ట్రాఫిక్‌ను మళ్లించి కేవలం లెక్కింపు కేంద్రాల పాసులు ఉన్నవారినే అనుమతించారు. వారి వాహనాలకు ప్రత్యేక పార్కింగ్‌లు ఏర్పాటు చేశారు. లెక్కింపు కేంద్రాలు, ప్రాంగణాల్లోనూ భారీగా బ్యారికేడ్లు పెట్టి రాకపోకలు నియంత్రించారు. కలెక్టర్, ఎస్పీలు నిరంతరం ప్రాంగణంలో కలియతిరుగుతూ పర్యవేక్షిస్తూ కనిపించగా మీడియా ప్రతినిధులను మినహా ఎవ్వరిని ప్రాంగణంలోకి సెల్‌ఫోన్లను తీసుకురానివ్వలేదు. అలా రాత్రి వరకు కౌంటింగ్ ప్రక్రియ కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు మధ్య ప్రశాంతంగా సాగింది.

ఇదిలా ఉండగా కౌంటింగ్ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. ఒంగోలులో ఆంక్షలు మరింత అధికంగా అమలు చేశారు. జిల్లా అంతటా 144 సెక్షన్ అమలుతోపాటు దుకాణాలు, వ్యాపార సంస్థలు మూత నుంచి ఒంగోలుకు జనం తరలిరాకుండా చర్యలు తీసుకున్నారు.



ఒంగోలు నగరంలో మూసివేసిన దుకాణాలు










ఒంగోలు నగరంలో టీడీపీ శ్రేణుల కేరింతలు

సంతనూతలపాడులో బీఎన్ ఘన విజయం

30,385 ఓట్ల మెజార్టీ కట్టబెట్టిన ఓటర్లు
అన్ని రౌండ్లలోనూ ఆధిక్యం
పలుచోట్ల వైసీపీ కోటలు బద్దలు, నాలుగు మండలాల్లో అనూహ్య స్పందన
జిల్లాలో తొలి ఫలితంగా వెల్లడి
బీఎన్ కార్యాలయం వద్ద కోలాహలం

ఒంగోలు, జూన్ 4(ఆంధ్రజ్యోతి): సంతనూతలపాడు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసిన బీఎన్ విజయ్‌కుమార్ ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించారు. ఊహించిన దాని కన్నా నియోజకవర్గ ఓటర్లు అనూహ్యంగా స్పందించి 30,385 ఓట్ల భారీ మెజార్టీ కట్టబెట్టారు. వైసీపీ తరఫున బరిలో దిగిన రాష్ట్ర మంత్రి మేరుగ నాగార్జునను ఓటర్లు పూర్తిగా తిరస్కరించారు. అన్ని రౌండ్లలోను, అలాగే పోస్టల్ బ్యాలెట్‌లోను బీఎన్‌కే ఆధిక్యం లభించింది. చీమకుర్తి పట్టణ, ఆయా మండలంలోని దక్షిణ ప్రాంత గ్రామాలు, అలాగే పేర్నమిట్ట మరికొన్ని వైసీపీకి గట్టి పట్టు ఉండే కోటలు. ఈ ఎన్నికల్లో ఆ కోటలు బద్దలయ్యాయి. నియోజకవర్గంలో మొత్తం 2,14,638 మంది ఓటర్లు ఉండగా, 1,87,714 ఓట్లు పోలయాయ్యాయి. అలాగే 2,304 బ్యాలెట్ ఓట్లు వచ్చాయి. చెల్లిన 2202 బ్యాలెట్ ఓట్లలో బీఎన్‌కు 1431 ఓట్లు రాగా, నాగార్జునకు 720 మాత్రమే వచ్చాయి. ఇక ఈవీఎంలలో నిక్షిప్తమైన ఓట్లను 19 రౌండ్లలో లెక్కింపు జరగ్గా అన్ని రౌండ్లలోను విజయ్‌కుమార్‌కే ఆధిక్యం లభించింది. విజయ్‌కుమార్‌కు మొత్తం 1,04,326 ఓట్లు రాగా, నాగార్జునకు 74,652 ఓట్లు వచ్చాయి. అలాగే పోస్టల్ బ్యాలెట్ ఓట్లు 1431తో కలిసి మొత్తం మీద 30,385 భారీ మెజార్టీతో బీఎన్ గెలుపొందారు. ఒంగోలులోని రైజ్ ఇంజనీరింగ్ కళాశాలలోని కౌంటింగ్ కేంద్రంలో రిటర్నింగ్ అధికారి అయిన జేసీ గోపాలకృష్ణ నేతృత్వంలో ఎస్ఎన్‌పాడు నియోజకవర్గ ఓట్లు లెక్కింపు జరిగింది. జిల్లాలోనే తొలి ఫలితంగా ఎస్ఎన్‌పాడు వెల్లడయింది. మధ్యాహ్నం 3 గంటల సమయానికి మొత్తం లెక్కింపు ప్రక్రియను పూర్తిచేసి 30,385 ఓట్ల మెజార్టీతో విజయ్‌కుమార్ గెలుపొందినట్లు ప్రకటించిన రిటర్నింగ్ అధికారి గోపాలకృష్ణ ఆ మేరకు ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు.

గత 2014, అలాగే 2019 సార్వత్రిక ఎన్నికలలో వరుసగా 1,280, 9,086 ఓట్లతో ఓటమి చెందిన బీఎన్.విజయ్‌కుమార్ ఆ ఓటములతో కుంగిపోకుండా ప్రజల మధ్యనే ఉంటూ, కార్యకర్తలకు నిరంతరం అందుబాటులో ఉండి పని చేశారు. నియోజకవర్గంలోని గ్రామగ్రామాన ఈ ఐదేళ్లలో అనేక మార్లు పర్యటించి ప్రజలతో మమేకమై ఆయన తిరిగి ఈ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిగా పోటీ చేశారు. మొత్తం పార్టీ క్యాడర్‌ను సమన్వయంతో నడిపించడంతోపాటు ఆర్థికపరమైన అంశాలలో ఏమాత్రం వెనుకబడకుండా సాగారు. ప్రత్యర్థిగా వైసీపీ తరఫున మంత్రి మేరుగ నాగార్జున బరిలో దిగినా ఏమాత్రం లెక్క చెయ్యకుండా తనదైన శైలిలో బీఎన్ ప్రచారపర్వంలో సాగిపోయారు. ఇవన్నీ ఈ ఎన్నికల్లో బీఎన్‌కు కలిసిరాగా, వైసీపీ ప్రభుత్వ తీరు, ముఖ్యమంత్రి జగన్ పోకడపై ప్రజల్లో ఉన్నా తీవ్ర వ్యతిరేకత తోడై భారీ మెజార్టీతో గెలుపొందారు. అనేకచోట్ల వైసీపీకి పట్టు ఉన్న ప్రాంతాల్లోనూ బీఎన్ భారీ మెజార్టీ సాధించారు. కాగా చీమకుర్తి పట్టణంలో మూడున్నర వేలు, ఇదే మండలంలో రెండు వేలు వెరసి ఐదున్నవేలు చీమకుర్తి మండలంలో వైసీపీకి మెజార్టీ లభించింది. అలాగే పేర్నమిట్టలోను 1800 ఓట్లకు పైగా వైసీపీకి వచ్చాయి. అయితే ఈసారి ఆ ప్రాంతంలో పరిస్థితి తల్లకిందులైంది. చీమకుర్తి మండలంలో 7,640 ఓట్లు టీడీపీ ఆధిక్యం వచ్చింది. అలాగే పేర్నమిట్టలోను ఈసాది దాదాపు 2 వేల మెజార్టీ లభించింది. ఆ రెండు చోట్లనే కాక పలు ఇతర ప్రాంతాలలోను ఆధిక్యం లభించింది. గత ఎన్నికల్లో మైనంపాడులో వైసీపీకి 500 మెజార్టీ రాగా ఈసారి టీడీపీకి 900పైగా మెజార్టీ అభించింది. సంతనూతలపాడులో గతంలో 600 వైసీపీకి మెజార్టీ రాగా, ఈసారి టీడీపీకి 800 మెజార్టీ వచ్చింది. అలాగే ఇతర గ్రామాలలోను భారీ మెజార్టీలు వచ్చాయి. పేర్నమిట్టలాంటి చోట్ల జనసేన మద్దతు బాగా లభించింది. ఆయా మండలాలు వారీగా చూస్తే టీడీపీకి పట్టు ఉండే నాగులుప్పలపాడులో దాదాపు 10వేల మెజార్టీ రాగా, సంతనూతలపాడులో సుమారు 8వేలు, చీమకుర్తిలో ఏడున్నర వేలు, అలాగే మద్దిపాడు మండలంలో ఇంచుమించు 5 వేలకు పైగా మెజార్టీ బీఎన్‌కు వచ్చింది. నియోజకవర్గంలోని అన్ని స్థాయిల్లోని కార్యకర్తలు, నాయకులు ఐక్యంగా పని చేయ్యడం కూడా భారీ మెజార్టీకి కారణంగా కనిపిస్తున్నది.



బీఎన్‌కు స్వీటు తినిపిస్తున్న నేతలు



విక్టరీ సింబల్ చూపిస్తున్న దామచర్ల

ఒంగోలులో దామచర్ల భారీ గెలుపు

బాలినేనిపై 34,100 మెజారిటీ
నియోజకవర్గంలో తెలుగు తమ్ముళ్ల సంబరాలు

ఒంగోలు (కార్పొరేషన్), జూన్ 4 : సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ కూటమి ఒంగోలు అభ్యర్థి దామచర్ల జనార్దన్ ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో విజయాన్ని సాధించారు. ప్రత్యర్థి వైసీపీ అభ్యర్థి బాలినేని శ్రీనివాసరెడ్డిపై 34,100 మెజారిటీతో గెలుపొందారు. గత నెల 13న పోలింగ్ జరగ్గా, జూన్ 4వ తేదీ వరకు అటు అభ్యర్థులు, ఇటు ఓటర్లు ఉత్కంఠతతో ఎదురుచూశారు. ఇదిలా ఉండగా, స్థానిక రైజ్ ఇంజనీరింగ్ కాలేజీలో మంగళవారం జరిగిన ఓట్ల లెక్కింపులో ఒంగోలు నియోజకవర్గం నుంచి పోటీ చేసిన దామచర్ల ఊహించిన విధంగానే భారీ మెజారిటీ సాధించి విజయం కైవసం చేసుకున్నారు. మొత్తం 19 రౌండ్‌లు జరగ్గా, తొలి రౌండ్‌లో వైసీపీపై 35 ఓట్ల తేడాతో వెనుకబడ్డారు. ఆ తర్వాత జరిగిన వరుస రౌండ్‌లలో దామచర్ల తిరుగులేని ఆధిక్యతను ప్రదర్శించారు. మధ్యాహ్నం వరకు జరిగిన లెక్కింపులో ఎప్పటికప్పుడు రౌండ్‌ల ఆధిక్యతను తెలుసుకోవడంతోపాటు, నియోజకవర్గంలో తెలుగు తమ్ముళ్ల సంబరాలలో మునిగిపోయారు. అటు వైసీపీ శ్రేణుల్లో నిరుత్సాహనికి గురయ్యారు. పూర్తి స్థాయిలో ఫలితాలు వెలువడకముందే తెలుగు తమ్ముళ్ల సంబరాల్లో మునిగితేలారు. ఒకవైపు దామచర్లతోపాటు, ఆ పార్టీ ముఖ్య నేతలు ఒంగోలులో విజయంపై ముందే అంచనాలు వేసుకోగా, ఆధిక్యంవైపే అందరి దృష్టి నెలకొంది. ఎప్పటికప్పుడు ఎవరికి పరిధిలో వారు మెజారిటీని తెలుసుకోవడంతో ప్రతి రౌండ్‌కు ఆధిక్యం పెరగడంతో సంతోషాలలో మునిగి తేలారు. మూడో రౌండ్ ముగిసే సమయానికి దామచర్ల ఆధిక్యతలో ఉండటంతో కౌంటింగ్ కేంద్రానికి విచ్చేసిన వైసీపీ అభ్యర్థి బాలినేని పరిస్థితిపై అంచనా వేసి బయటకు వెళ్లిపోవడం చర్చనీయాంశమైంది. ఆ తర్వాత కొనసాగిన రౌండ్లలో దామచర్ల దూకుడు పెంచారు. 19 రౌండ్లకు గాను భారీ మెజారిటీ సాధించారు. ఒంగోలు నియోజకవర్గంలో మొత్తం 2,40,242 ఓట్లు ఉండగా, 2,40,143 ఓట్లు పోలయ్యాయి. దామచర్ల 34,100 మెజారిటీతో గెలుపు సాధించారు. ఇప్పటి వరకు ఒంగోలులో చరిత్రలో అత్యధిక మెజారిటీ సాధించిన తొలినేతగా దామచర్ల ప్రజల ప్రశంసలు అందుకుంటున్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా అత్యధిక మెజారిటీ రావడంతో నియోజకవర్గంలో ప్రజలు అంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

కడుపు'మంట'!

బైక్‌ను తగులబెట్టి వైసీపీపై కసి తీర్చుకున్న వ్యవసాయ కూలీ

పందిళ్లపల్లి (చీరాలటౌన్), జూన్ 4 : అసెంబ్లీ ఫలితాలను చూసి ఓ వ్యవసాయ కూలీ తన బైక్‌ను తగులబెట్టి వినూత్న రీతిలో హర్షం వ్యక్తం చేశాడు. టీడీపీ విజయంతో ఆనందం, వైసీపీపై తనకున్న వ్యతిరేకతను ఈ విధంగా ఆయన తెలియజేశారు. ఈ ఘటన బాపట్ల జిల్లా వేటపాలెం మండల పరిధిలోని పందిళ్లపల్లి ప్రధాన రహదారిలో మంగళవారం చోటుచేసుకుంది. అందిన వివరాల మేరకు.. వైసీపీపై తీవ్ర అసంతృప్తి చెందిన ప్రజలు ఊహించని విధంగా టీడీపీ కూటమికి భారీ మెజారిటీని కట్టబెట్టారు. ఫలితాలు వెలువడిన అనంతరం పందిళ్లపల్లికి చెందిన పెద్దిరెడ్డి శ్రీనివాసరెడ్డి నేరుగా ప్రధాన రహదారి మీదకు చేరుకున్నారు. ఒక్కసారిగా అక్కడ తన ద్విచక్ర వాహానాన్ని నిలిపి స్వయంగా దహనం చేశారు. అక్కడే నిల్చొని జైచంద్రబాబు, జైపవన్ కల్యాణ్ అంటూ నినాదాలు చేశారు. ఆయన ప్రభుత్వంపై అంత వ్యతిరేకతను తెలియజేస్తూ తన వాహనాన్ని సైతం తగులబెట్టుకోవడం అందరినీ ఆశ్చర్యపరిచింది.

మహిళా మార్ట్ బోర్డు తొలగింపు

అద్దంకి, జూన్ 4 : పేదలకు కడుపు నిండా అన్నం పెట్టిన అన్న క్యాంటీన్‌ను వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత మూసివేశారు. అంతటితో ఆగకుండా అన్న క్యాంటీన్ బోర్డును జగనన్న మహిళా మార్ట్‌ను ప్రారంభించారు. ఈనేపథ్యంలో టీడీపీ విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో టీడీపీ శ్రేణులు ఆగ్రహం ఆపుకోలేక మంగళవారం మహిళా మార్ట్‌కు ఉన్న బోర్డును తొలగించేందుకు ప్రయత్నించారు. జగనన్న మహిళా మార్ట్‌ను ఖాళీ చేసి అన్న క్యాంటీన్‌కు కేటాయించాలని నినాదాలు చేశారు. విషయం తెలుసుకున్న సీఐ కృష్ణయ్య సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఈ క్రమంలో టీడీపీ నేతలు వెళ్లిపోయారు.

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

బాపట్ల జిల్లా వార్తలు

1

బుధవారం 5 జూన్ 2024





గెలుపు ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న ఆనందబాబు, వేగేశన నరేంద్రవర్మ



కలెక్టర్ నుంచి గెలుపు ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న కృష్ణప్రసాద్

కూటమి.. జయహో



విజయచిహ్నం చూపుతున్న వేగేశన, కృష్ణప్రసాద్



ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న అనగాని సత్యప్రసాద్



ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న ఏలూరి సాంబశివరావు



ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న ఎంఎం కొండయ్య

జిల్లా మొత్తం టీడీపీ క్లీన్‌స్వీప్

- వైసీపీపై కసి తీర్చుకున్న ఓటర్లు
- రికార్డు మెజారిటీలతో సత్తా చాటిన అభ్యర్థులు
- బాపట్ల లోక్‌సభ సహా ఆరు స్థానాల్లో జయకేతనం
- రెండు దశాబ్దాల తర్వాత బాపట్లలో టీడీపీ గెలుపు
- పర్చూరు, రేపల్లెలో హ్యాట్రిక్.. వేమూరులో మూడోసారి
- అద్దంకిలో గొట్టిపాటి వరుస విజయాల రికార్డు కొనసాగింపు

బాపట్ల, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): ఓటింగ్‌కు పోటెత్తిన ఓటర్లు.. కూటమి అభ్యర్థులపై అభిమానం చాటారు. మంగళవారం బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో ఈవీఎంల లెక్కింపులో కూటమి ప్రభంజనం కనిపించింది. రాష్ట్రానికి అమరావతి రాజధాని లేకుండా చేసిన వైసీపీపై జిల్లా ఓటర్లు కసి తీర్చుకున్నారు. బాపట్ల లోక్‌సభ సహా ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలను కూటమి క్లీన్‌స్వీప్ చేసింది. జిల్లాలో సైకిల్ జోరుతో ఫ్యాన్ రెక్కలు విరిగిపోయాయి. ఓట్ల ప్రభంజనంతో తిరుగులేదని టీడీపీ అభ్యర్థులు నిరూపించారు. జిల్లాల విభజన అనంతరం ప్రస్తుత జిల్లాలో ప్రప్రథమంగా జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ సత్తా చాటింది. కక్ష సాధింపులు, బెదిరింపులు, ఓట్ల మాయ వరకు వైసీపీ కుయుక్తులు ప్రజా చైతన్యం ముందు నిలబడలేదు. మెజార్టీలలో రికార్డులు బద్దలు కొడుతూ కూటమి అభ్యర్థులకు ప్రజలు పట్టం కట్టారు. దాదాపు రెండు దశాబ్దాల నుంచి టీడీపీ విజయమెరుగని బాపట్ల అసెంబ్లీ స్థానంలో రికార్డు మెజారిటీని ఓటర్లు అందజేశారు. పర్చూరు, రేపల్లెలో సిట్టింగ్ ఎమ్మెల్యేలకు మరోమారు జై కొడుతూ హ్యాట్రిక్ విజయాన్ని అందించారు. మాజీ మంత్రి నక్కా ఆనందబాబును ముచ్చటగా మూడోసారి అసెంబ్లీకి పంపించారు. అద్దంకిలో తన వరుస విజయాల రికార్డును గొట్టిపాటి రవికుమార్ నిలబెట్టుకున్నారు. చీరాల అసెంబ్లీ బరిలో ఎంఎం కొండయ్య తొలి ప్రయత్నంలోనే విజయ దుందుభి మోగించారు. బాపట్ల పార్లమెంట్ స్థానంలో మాజీ ఐపీఎస్ అధికారి తెన్నేటి కృష్ణప్రసాద్ ఘన విజయం సాధించారు.

తొలి రౌండ్ నుంచే ఆధిక్యం...

ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ మొదలుకాగా 8:30కు ఈవీఎంల కౌంటింగ్ ప్రారంభమైంది. తొలి రౌండ్ నుంచే ప్రతి నియోజకవర్గంలో స్పష్టమైన ఆధిక్యాన్ని టీడీపీ అభ్యర్థులు కనబరిచారు. ఒక్క వేమూరులో మాత్రం తొలి 5 రౌండ్లపాటు టీడీపీ, వైసీపీల మధ్య మెజారిటీ దోబూచులాడింది. తర్వాత రౌండ్ నుంచి టీడీపీ అభ్యర్థి నక్కా ఆనందబాబు తన ఆధిక్యాన్ని కనబరిచారు. బాపట్ల అసెంబ్లీ స్థానంలో మొత్తం 15 రౌండ్లలో కౌంటింగ్ జరగ్గా 3, 8 రౌండ్లలో మాత్రమే స్వల్ప ఆధిక్యాన్ని వైసీపీ కనబరిచింది. మిగిలిన అన్ని రౌండ్లలోనూ టీడీపీ అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ పైచేయి కనబరిచారు. రేపల్లె, పర్చూరు, అద్దంకి, చీరాలలో తొలి రౌండ్ నుంచి తమ ఆధిక్యాన్ని కనబరిచారు

అత్యధిక మెజారిటీ రేపల్లెదే...

రేపల్లె అసెంబ్లీ స్థానం నుంచి టీడీపీ అభ్యర్థి అనగాని సత్యప్రసాద్ 40,018 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. జిల్లాలోని ఆరు అసెంబ్లీ స్థానాల్లో ఇదే అత్యధిక మెజారిటీ. ఇక వరుసగా నాలుగు పర్యాయలుగా ఓటమి పాలవుతూ వస్తున్న బాపట్ల స్థానంలో ఈ దఫా ఏకంగా 27,768 ఓట్ల మెజారిటీతో వేగేశన నరేంద్రవర్మ గెలుపొందారు. 1994 ఎన్నిక తర్వాత బాపట్ల స్థానంలో ఇదే అత్యధిక మెజారిటీగా నిలిచింది. చీరాలలో ఎంఎం కొండయ్య 20,558 ఓట్ల మెజార్టీతో విజయం సాధించగా, 24,138 ఓట్లతో పర్చూరులో ఏలూరి సాంబశివరావు, అద్దంకిలో గొట్టిపాటి 24,890 ఓట్లతో వరుసగా ఐదో సారి అసెంబ్లీలో అడు గుపెట్టనున్నారు. 21,923 ఓట్ల మెజారిటీతో వే మూరులో నక్కా ఆనందబాబు మూడో సారి విజయం సాధించారు.

ఫలితాలివ్వని జిమ్మిక్కులు..

ఓటమి నుంచి తప్పించుకోవడానికి వైసీపీ సరిగ్గా ఎన్నికలకు మూడు నెలల ముందు నుంచి రకరకాల జిమ్మిక్కులు చేసింది. వేమూరు నుంచి గెలిచి మంత్రిగా ఉన్న మేరుగ నాగార్జున దోపిడీ పతాక స్థాయికి చేరుకోవడంతో ఆయన్ను పొరుగు జిల్లా ప్రకాశానికి పంపించి ఇక్కడ వరికూటి అశోక్‌బాబును రంగంలోకి దింపింది. మార్పు వ్యూహాన్ని అమలు చేసి ఓటర్లను ఏమార్చాలని చూసినా వేమూరు ఓటర్లు వైసీపీ సమర్థంగా తిప్పికొట్టారు. రేపల్లెలో సామాజిక ఎత్తుగడకు తెరతీసి టీడీపీ అభ్యర్థి అనగానికి తొలి నుంచి అండగా ఉంటున్న సొంత సామాజిక ఓట్లను చెల్లాచెదురుచేసి రాజకీయ ప్రయోజనం పొందాలనే కుట్రకు వైసీపీ తెర లేపగా ఓటర్లు చెంప చెళ్లు మనిపించేటట్లుగా జిల్లాలోనే అత్యధికమెజారిటీని అనగానికి కట్టబెట్టారు. అద్దంకి, పర్చూరులోనూ అభ్యర్థుల మార్పు విషయంలో అనేక జిమ్మిక్కులకు వైసీపీ పాల్పడినా ఆ పాచిక లేవీ పారకపోగా ఆ రుస్థానాల్లోనూ టీడీపీ విజయం సాధించింది.



గొట్టిపాటి రవికుమార్

కౌంటింగ్ కేంద్రం నుంచి పలాయనం..

పదింటికే కూటమిదే హవా అని ట్రెండ్ అని తెలియడంతో వైసీపీ అభ్యర్థులు మధ్యలోనే పలాయనం చిత్తగించారు. టీడీపీ అభ్యర్థులకు రౌండ్‌రౌండ్‌కు మెజారిటీలు పెరుగుతుండడంతో గెలుపుపై ఆశలు వదిలేసుకుని విషాద వదనంతో కౌంటింగ్ కేంద్రాలను విడిచారు. బాపట్ల అసెంబ్లీ స్థానం పదో రౌండ్ కౌంటింగ్ సాగుతుండగానే వైసీపీ అభ్యర్థి కోన రఘుపతి వెళ్లిపోయారు. బాపట్ల ఎంపీ వైసీపీ అభ్యర్థి నందిగం సురేష్‌తో పాటు వేమూరు, రేపల్లె అభ్యర్థులు కూడా మధ్యలోనే కౌంటింగ్ కేంద్రాన్ని వీడారు.

తొలిసారి అసెంబ్లీకి..

తొలిసారి ఎమ్మెల్యే అభ్యర్థులుగా బరిలోకి దిగిన ఇద్దరినీ విజయం వరించింది. పూర్తి ప్రతికూలతల నడుమ పార్టీ పగ్గాలు చేపట్టి చీరాల నుంచి బరిలో నిలిచిన ఎంఎం.కొండయ్య ఒకరు కాగా ఏళ్ల తరబడి సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల్లో పరపతిని పెంచుకుని రాజకీయ ఎదుగుదలకు సోపానాలు వేసుకున్న బాపట్ల నుంచి టీడీపీ అసెంబ్లీ అభ్యర్థిగా గెలుపొందిన వేగేశన నరేంద్రవర్మ మరొకరు. కొండయ్య 2009లో టీడీపీ తరపున ఒంగోలు పార్లమెంట్ బరిలో నిలిచి పరాజయం పాలయ్యారు. మారిన రాజకీయ పరిస్థితుల్లో 2022లో చీరాల ఇన్‌చార్జిగా పార్టీ పగ్గాలు చేపట్టిన ఎంఎం.కొండయ్య టీడీపీని విజయతీరాలకు చేర్చడంలో సఫలీకృతులయ్యారు. ముక్కోణపు పోటీ జరిగిన చీరాలలో 20,558 ఓట్ల భారీ ఆధిక్యంతో కొండయ్య గెలుపొంది తొలిసారి అసెంబ్లీలో అడుగు పెట్టనున్నారు. బాపట్ల అసెంబ్లీ నియోజక వర్గంలో వరుసగా నాలుగు పర్యాయలుగా టీడీపీ ఓటమి చవిచూస్తూనే ఉంది. సామాజిక సమీకరణాల పరంగా కూడా ఈసీటు టీడీపీ ఖాతాలోకి వెళ్లడం కష్టమని రాజకీయ మేధావులు సైతం అంచనా వేస్తూ వచ్చారు. కానీ వీటన్నింటినీ పటాపంచలు చేస్తూ తొలి ప్రయత్నంలోనే 27,768 ఓట్ల మెజారిటీతో విజయం సాధించి అసెంబ్లీలోకి వేగేశన నరేంద్రవర్మ అడుగుపెట్టనున్నారు

ప్రశాంతంగా ముగిసిన కౌంటింగ్

బాపట్ల: బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్నికల కౌంటింగ్ ప్రశాంతంగా ముగిసింది. మంగళవారం ఉదయం 8గంటలకు ప్రారంభమైన కౌంటింగ్ ప్రక్రియ భారీ బందోబస్తు మధ్య సాయంత్రానికి పూర్తి చేశారు. ఓట్ల లెక్కింపును జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్‌బాషా, ఎస్పీ వకుల్ జిందాల్‌లు పర్యవేక్షించారు. కంట్రోల్ రూమ్ నుంచి జిల్లా వ్యాప్తంగా శాంతిభద్రతలను ఎస్పీ పర్యవేక్షించారు.

పటిష్ట బందోబస్తు మధ్య ఓట్ల లెక్కింపు

కౌంటింగ్ కేంద్రాలకు వెళ్లేదారులన్నీ ఉదయం నుంచే పోలీసులు తమ అధీనంలోకి తీసుకున్నారు.గడియార స్తంభం దగ్గర ఓ దశ తనిఖీలు చేపట్టిన పోలీసులు తర్వాత ఇంజనీరింగ్ కళాశాల సమీపంలో రెండు చోట్ల సోదాలు నిర్వహించిన తర్వాతనే కౌంటింగ్ కేంద్రంలోకి అనుమతించారు. పార్టీల ఏజెంట్లకు కేవలం ఐడీ కార్డు మాత్రమే మంజూరు చేశారు. కానీ పోలీసులు ఫాం18 అడగడంతో పోలీసులతో ఏజెంట్లు వాగ్వాదానికి దిగారు. అవి ఉన్న వారిని మాత్రమే అనుమతిస్తామని పోలీసులు చెప్పడం, తర్వాత సంబంధింత అధికారుల జోక్యంతో పరిస్థితి సద్దుమణిగింది

పోస్టల్ బ్యాలెట్ ఫలితాలు సాయంత్రం వరకు..

ఉదయం 8 గంటలకు మొదలైన పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ సాయంత్రం వరకు కొనసాగింది. 8:30కు ఈవీఎంలు ఓపెన్ చేసినప్పటికీ సమాంతరంగా పోస్టల్ కౌంటింగ్‌ను అధికారులు కొనసాగించారు. తొలుత ఈవీఎంల రౌండ్‌ల ఫలితాలనే అధికారులు విడుదల చేశారు. తర్వాత పోస్టల్ ఫలితాలను తెలిపారు. రేపల్లె నియోజకవర్గ పరిధిలోని మూడు ఈవీఎంలు సాంకేతిక కారణాలతో మొరాయించడంతో వాటిని పక్కన బెట్టి కౌంటింగ్ కొనసాగించారు. సాయంత్రం వాటిని టెక్నికల్ నిపుణుల సాయంతో తెరిచి కౌంటింగ్ చేపట్టారు



కౌంటింగ్ కేంద్రాల్లో కలెక్టర్, ఎస్పీ


అభినందనలు
శ్రీ నక్కా ఆనందబాబు గారు
శాసనసభ్యులు, వేమూరు
శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారు
శాసనసభ్యులు, అద్దంకి
శ్రీ ఏలూరి సాంబశివరావు గారు
శాసనసభ్యులు, పర్చూరు
శ్రీ యం.యం. కొండయ్య గారు
శాసనసభ్యులు, చీరాల
శ్రీ వేగేశన నరేంద్రవర్మ గారు
శాసనసభ్యులు, బాపట్ల
శ్రీ అనగాని సత్యప్రసాద్ గారు
శాసనసభ్యులు, రేపల్లె
శ్రీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ గారు
ఎంపి, బాపట్ల
ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన ఎన్నికల కురుక్షేత్రములు
ఘన విజయం సాధించిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థులకు
హృదయపూర్వక అభినందనలు
గుండ్రెడ్డి శివ
మాజీ మండల సర్పంచ్‌ల సంఘ అధ్యక్షులు,
G.S.R. డెవలపర్స్, బాపట్ల

24,890 ఓట్ల ఆధిక్యంతో గొట్టిపాటి విజయం

అద్దంకి, జూన్ 4 :అద్దంకి నియోజక వర్గంలో టీడీపీ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే గొట్టి పాటి రవికుమార్ 24,890 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. మొత్తం 22 రౌండ్లలో ఓట్ల లెక్కింపు జరగగా గొట్టిపాటి రవికు మార్ పోస్టల్ ఓట్లతో కలిపి 1,16,418 ఓట్లు సాధించగా, వైసీపీ అభ్యర్థి పాణెం చినహని మిరెడ్డి 91,528 ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థి అదు సుమల్లి కిషోర్ 4072 ఓట్లు సాధించారు.

కూటమి విజయంతో మొక్కుతీర్చుకున్న కార్యకర్త

మేదరమెట్ల , జూన్4 : టీడీపీ కూటమి భారీ విజయం సాధించడంతో తెలుగుదేశం కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. దేవాలయాల వద్ద ప్రత్యేక పూజలు చేశారు. మేదరమెట్లకు చెందిన చిన్నకత్తి గురు స్వామి స్థానిక వేంకటేశ్వరస్వామి గుడి వద్ద తలనీ లాలు సమర్పించి మొక్కు తీర్చుకున్నారు. దేవా లయం వద్ద 108 కొబ్బరికాయలు కొట్టి మొక్కు తీర్చుకున్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు మన్నె రామారావు తదితరులు స్థానిక బొడ్డురాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మేద రమెట్ల శ్రీనివాసరావు తదితర నాయకులు కార్యక ర్తలు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.



తలనీలాలు సమర్పిస్తున్న గురుస్వామి
















ఒంగోలులో టీడీపీ నేతల ఉత్సాహం

చరిత్ర సృష్టించిన ఏలూరి

నియోజకవర్గంలో టీడీపీ రికార్డ్ స్థాయి విజయం

హ్యాట్రిక్ సాధించిన సాంబశివరావు



ఎమ్మెల్యే ఏలూరి

పర్చూరు, జూన్ 4 : పర్చూరు నియోజకవర్గంలో 2024 సార్వత్రిక ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ 24,138 ఓట్లు సాధించి ఎమ్మెల్యే ఏలూరి చరిత్రను సృష్టించారు. పర్చూరు నియోజకవర్గం ఏర్పాటు అయిన తరువాత ఈ స్థాయిలో మెజార్టీ సాధించిన దాఖలాలు లేవు. కౌంటింగ్ ప్రారంభం నుంచి ప్రతి రౌండ్‌లో ఏలూరి హవా నడిచింది. రాజకీయ చైతన్యానికి ప్రతీకగా నిలిచే పర్చూరు నియోజకవర్గంలో ప్రతి ఎన్నికల్లో పోటీ నువ్వా నేనా అన్నట్లు ఉండేది. ఏ అభ్యర్థి గెలిచినా రెండు వేల ఓట్లు అటూ ఇటూ ఉండేది. అప్పటి కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ వెంకటేశ్వరావు టీడీపీ అభ్యర్థి బాచిన చెంచు గరటయ్యపై 15,546 ఓట్లు సాధించారు. 2014లో వైసీపీ అభ్యర్థి గొట్టిపాటి భరత్‌పై ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు 10,775 ఓట్లతో విజయం సాధించారు. ఈ రెండు ఎన్నికలు మినహా చెప్పుకోదగ్గ మెజార్టీ దాఖలు కాలేదు. ఈ తరుణంలో ప్రస్తుత ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఏలూరి అత్యధిక మెజార్టీలో ఓట్లు సాధించి చిత్రను కాలరాసారు.

ప్రతి మండలంలోనూ కూటమిదే హవా

పర్చూరు నియోజకవర్గంలో ఉన్న ఆరు మండలాలకు సంబంధించి ప్రతి మండలంలోనూ కూటమి అభ్యర్థి ఏలూరి సాంబశివరావు ఆధిఖ్యతను ప్రదర్శిస్తూ విజయం వైపు సాగారు. మార్టూరు, యద్దనపూడి, పర్చూరు, కారంచేడు, ఇంకొల్లు, చినగంజాం మండలాల్లో టీడీపీ అభ్యర్థి ఏలూరి మెజార్టీ సాధించి సత్తా చాటారు. 2014 ఎన్నికల్లో మొత్తం ఆరు మండలాలలో కూడా టీడీపీ హవానే సాగింది. తరువాత జరిగిన 2019 ఎన్నికల్లో యద్దనపూడి, పర్చూరు, కారంచేడు మండలాల్లో పూర్తిగా టీడీపీ హవా సాగింది. మార్టూరు, ఇంకొల్లు, చినగంజాం మండలాల్లో వైసీపీ ఆధిక్యత చూపినా విజయం మాత్రం ఏలూరికే దక్కింది. ప్రస్తుతం జరిగిన 2024 ఎన్నికల్లో ఆరు మండలాల్లో విజయం సాధించడంతోపాటు, ప్రతి మండలంలో ప్రత్యర్థి వైసీపీ అభ్యర్థిపై అనూహ్య మెజార్టీ సాధించి ఏలూరి సత్తాచాటారు.

మార్టూరు మండలంలో ఏలూరికి భారీ మెజారిటీ

మార్టూరు, జూన్ 4 : పర్చూరు నియోజకవర్గంలో టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు వైసీపీ అభ్యర్థి బాలాజీపై మార్టూరు మండలంలో భారీ మెజారిటీ సంపాదించారు. మంగళవారం బాపట్లలో జరిగిన ఓట్ల లెక్కింపులో మండలంలో టీడీపీ అభ్యర్థికి భారీ మెజారిటీ దక్కడంతో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. 2014, 2019లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కూడా టీడీపీకి మండలంలో ఇంత మెజారిటీ రాలేదు. 2019 ఎన్నికల్లో మండలంలో టీడీపీ, వైసీపీ కంటే 445 ఓట్లు వెనుకంజలో పడింది. ప్రస్తుత ఎన్నికల్లో ఏలూరి సాంబశివరావు మండలంలో వైసీపీపై 5398 ఓట్లు ఆధిక్యతను పొందారు. అంతేగాకుండా గత అసెంబ్లీ ఎన్నికల్లో మార్టూరుటౌన్‌లో టీడీపీ 44 ఓట్లు వెనుకంజలో ఉండగా, ప్రస్తుతం 2050 ఓట్లు ఆధిక్యతను ఏలూరి సాధించారు. టీడీపీ మండల మెజారిటీ భారీగా పెరగడానికి మార్టూరు టౌన్ మెజారిటీ సపోర్టుగా నిలిచిందని టీడీపీ శ్రేణులు బావిస్తున్నారు.

గ్రామాలవారీగా టీడీపీ మెజారిటీ

మండలంలో 16 గ్రామాలలో 14 చోట్ల టీడీపీకి వైసీపీ పార్టీపై మెజారిటీ లభించింది. వైసీపీకి కేవలం రెండు గ్రామాలలో మాత్రమే బొబ్బేపల్లి 29, లక్ష్యవరం 73 ఓట్లు ఆధిక్యత లభించింది. ఇక టీడీపీకి మెజారిటీ పరంగా గ్రామాలైన నాగరాజుపల్లి 213, రాజుపాలెం 34, డేగరమూడి 179, మార్టూరు 2050, ద్రోణాదుల 783, చిమ్మిరి బండ 148, జొన్నతాళి 64, ఇసుకదర్శి 163, వలపర్ల 944, కోలలపూడి 356, బొల్లాపల్లి 163, తాటివారిపాలెం 20, రాజుగారిపాలెం 223, కోనంకి 160 ఓట్లు ఆధిక్యత లభించింది.

యద్దనపూడి మండలంలో 2464 మెజారిటీ

యద్దనపూడి, (మార్టూరు) జూన్ 4 : యద్దనపూడి మండలంలో పర్చూరు శాసనసభ్యునిగా తెలుగుదేశం కూటమి అభ్యర్థిగా పోటీ చేసిన ఎమ్మెల్యే ఏలూరికి వైసీపీ పార్టీపై 2464 ఓట్లు ఆధిక్యత లభించింది. 2019లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మండలంలో టీడీపీకి 779 ఓట్లు ఆధిక్యత లభించింది. ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల్లో దాదాపుగా గత ఎన్నికల్లో వచ్చిన మెజారిటీ కన్న మూడు రెట్లు మెజారిటీ లభించడంతో టీడీపీ శ్రేణులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మండలంలో అనంతవరం గ్రామంలో టీడీపీకి 669 ఓట్లు ఆధిక్యత లభించింది. మండలంలో మెజారిటీ రావడంలో అనంతవరం గ్రామం సపోర్టుగా నిలిచిందని నాయకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

గ్రామాలవారీగా

యద్దనపూడి మండలంలో 14 గ్రామాలు ఉండగా వాటిలో 11 చోట్ల టీడీపీకి మెజారిటీ రాగా మిగిలిన మూడు గ్రామాలలో వైసీపీకి ఆధిక్యత లభించింది. ఇక టీడీపీకి మెజారిటీ వచ్చిన గ్రామాలవారీగా సూరవరపుపల్లెలో 134 ఓట్లు, అనంతవరం 669, చింతపల్లిపాడు 391, యద్దనపూడి 198 యనమదల 234, వింజనంపాడు 74, పోలూరు 372, జాగర్లమూడి 248, గన్నవరం 311, పూనూరు 38, చిమటావారిపాలెం 120 ఓట్లు మెజారిటీ లభించింది. ఆదేవిధంగా వైసీపీకి శ్యామలవారిపాలెంలో 123 ఓట్లు, మున్నంగివారిపాలెంలో 90, తనుబొద్దివారిపాలెంలో 112 ఓట్లు ఆధిక్యత లభించింది.

ఎమ్మెల్యేగా ధ్రువీకరణపత్రం అందుకున్న కొండయ్య

చీరాల, జూన్ 4 : టీడీపీ కూటమి అభ్యర్థి ఎంఎం కొండయ్య తన కుమారులు గౌరీఅమర్‌నాథ్, మహేంద్రనాథ్‌లతో కలసి మంగళవారం రిటర్నింగ్ అధికారి సూర్యనారాయణరెడ్డి నుంచి ఎమ్మెల్యే గెలుపొందినట్లు ధ్రువీకరణ పత్రం అందుకున్నారు. ఓట్ల లెక్కింపు అనంతరం ఆర్‌వో నిబంధనల మేరకు కొండయ్యకు ఎమ్మెల్యేగా గెలుపొందినట్లు ధ్రువీకరణ పత్రం అందజేశారు. అనంతరం కొండయ్య మాట్లాడుతూ తన గెలుపునకు, కూటమి గెలుపు కృషి చేసిన, సహకరించిన పార్టీల శ్రేణులకు, నాయకులకు, కార్యకర్తలకు, శ్రేయోభిలాభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు.

కృతజ్ఞతలు తెలిపిన గొట్టిపాటి

టీడీపీ కూటమికి ఘన విజయం అందించిన రాష్ట్ర ప్రజలకు, అద్దంకి నియోజకవర్గంలో 4వ సారి భారీ మెజార్టీతో తనను గెలిపించిన ప్రజలకు, టీడీపీ, జనసేన, బిజేపీ శ్రేణులకు ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ కృతజ్ఞతలు తెలిపారు. తన శక్తి మేర అద్దంకి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తానని గొట్టిపాటి తెలిపారు.

ఆనందంలో టీడీపీ శ్రేణులు

మార్టూరు, జూన్ 4 : తెలుగుదేశం కూటమి ఎమ్మెల్యేగా ఏలూరి సాంబశివరావు భారీ మెజారిటీతో గెలుపొందడంపై మంగళవారం మండలంలో పార్టీ నాయకులు కార్యకర్తలు, జనసేన పార్టీనాయకులు, బీజేపీ కార్యకర్తలు ఆనందంలో మునిగిపోయారు. లెక్కింపు ప్రారంభమైన నుంచీ ప్రతి రౌండ్‌లో ఏలూరికి మెజారిటీ రావడం, దానికి తోడు రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి హవా కొనసాగడంతో పార్టీ శ్రేణులు సంతోషంలో మునిగిపోయారు. శ్రేణులు కార్యకర్తలు పోలీసు నిబంధనలను అతిక్రమించకూడదని ర్యాలీలు వాటిని చేయకుండా మిఠాయిలు పంచిపెట్టుకున్నారు. మార్టూరు బద్దురాయి సెంటర్‌లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద నాయకులు నివాళులర్పించారు. తెలుగుదేశం పార్టీ చరిత్రలో ఈ గెలుపు లిఖించదగ్గదని నాయకులు వ్యాఖ్యానించారు. ఆదేవిధంగా మండలంలో ఎలాంటి గొడవలు జరగకుండా సీఐ రాజశేఖర్ రెడ్డి పర్యవేక్షణలో గ్రామాలలో పర్యటించారు. మార్టూరు లో పెద్ద అండరు పాస్ వద్ద పోలీసు సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. మంగళవారం రాత్రి కూడా గ్రామాలలో పోలీసుల పర్య వేక్షణ ఉంటుందని సీఐ తెలిపారు. కార్యక్రమాలలో ఏఎస్ఐ సైదా, బాషా పాల్గొన్నారు.



నీలాయపాలెంలో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న శ్రేణులు

కట్టుదిట్టంగా.. ప్రశాంతంగా..



రైజ్ కాలేజీ వద్ద పోలీసులు

రైజ్ ఇంజనీరింగ్ కళాశాల వద్ద పోలీస్ బందోబస్తు

భారీ భద్రత మధ్య సాగిన ఓట్ల లెక్కింపు

కలెక్టర్, ఎస్పీ నిరంతర పర్యవేక్షణ

రైజ్ కళాశాల పరిసరాలలో మోహరించిన పోలీసులు

అడుగడుగునా తనిఖీలు, ట్రాఫిక్ నియంత్రణ

జిల్లా అంతటా ఆంక్షలు.. ఒంగోలులో మరింత అధికం, సంబరాలు నిషేధం

మందకొడిగా ప్రారంభమై ఊపందుకున్న కౌంటింగ్, రాత్రి వరకు సాగిన ప్రక్రియ

ఒంగోలు, జూన్ 4 (ఆంధ్రజ్యోతి) : సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు కట్టుదిట్టంగా, ప్రశాంతంగా సాగింది. ఒంగోలు నగర సమీపంలో ఉన్న రైజ్ కళాశాల ప్రాంగణంలో మంగళవారం రోజంతా ఓట్ల లెక్కింపు కొనసాగింది. భారీగా పోలీస్ బందోబస్తు, అడుగడుగునా లోపల తనిఖీలు మొదలు నిరంతరం నిఘా, ట్రాఫిక్ మళ్లింపుతో పాటు కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్, జిల్లా ఎస్పీ గరుడ్ సుమిత్‌సునీల్ స్వీయ పర్యవేక్షణలో రాత్రివరకు ప్రక్రియ సాగింది. జిల్లాలోని ఎనిమిది అసెంబ్లీ అలాగే ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గంతో పాటు బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని సంతనూతలపాడు సెగ్మెంట్‌కు సంబంధించి పార్లమెంట్ పరిధిలోని ఓట్ల లెక్కింపును కూడా ఇక్కడ నిర్వహించారు. అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గాల వారీ ఓట్ల లెక్కింపునకు అధికారులు విడివిడిగా హాళ్లను ఏర్పాటు చేశారు. ఒక్కొక్క హాలులో 14 టేబుళ్లను ఉంచారు. ఒక్కో టేబుల్‌కు ముగ్గురేసి సిబ్బందిని నియమించారు. అలాగే పోస్టల్ బ్యాలెట్ లెక్కింపునకు ఒక్కొక్క హాలుకు ఐదు టేబుళ్లను ఏర్పాటు చేసి నలుగురు సిబ్బందిని నియమించారు. గత నెల 13న పోలింగ్ జరిగిన అనంతరం ఆయా నియోజకవర్గాల నుంచి ఈవీఎంలను తెప్పించి రైజ్ కాలేజీలో స్ట్రాంగ్ రూములలో భద్రపరిచిన అధికారులు లెక్కింపు హాళ్లను వాటి పక్కనే ఏర్పాటు చేశారు. రిటర్నింగ్ అధికారి పర్యవేక్షణలో భద్రత నడుమ ఈవీఎంలను హాలులోకి తీసుకొచ్చి ఒక్కో రౌండ్‌కు 14 ఈవీఎంలను లెక్కించారు. ఉదయం 8గంటలకు తొలుత పోస్టల్ బ్యాలెట్‌లను, 8.30 గంటలకు ఈవీఎంలలో ఓట్ల లెక్కింపును చేపట్టారు. తొలి రెండు రౌండ్లు కాస్తంత మందకొడిగా సాగినా అనంతరం ఊపందుకొని మధ్యాహ్నానికి సగానికి పైగా లెక్కింపు పూర్తయింది. ఆయా నియోజకవర్గాల్లోని పోలింగ్ కేంద్రాల సంఖ్యను బట్టి 19నుంచి 22 రౌండ్లలో లెక్కింపు సాగగా మధ్యాహ్నం మూడు గంటలకు సంతనూతలపాడు అసెంబ్లీ ఫలితాన్ని తొలిగా అధికారులు ప్రకటించారు. సాయంత్రం ఐదు గంటలకు ఒంగోలు, కనిగిరి, కొండపి, మార్కాపురం నియోజకవర్గాల ఫలితాలు వెల్లడించగా అనంతరం గిద్దలూరు, దర్శి, వైపాలెం ఫలితాలు వచ్చాయి.

ఒంగోలు పార్లమెంట్ స్థానం ఓట్ల లెక్కింపు రాత్రి వరకు సాగింది. ఈవీఎంలలో ఓట్ల లెక్కింపు ఒకటి, రెండు చోట్ల కాస్తంత జాప్యం మినహా ఒకింత వేగంగానే సాగినా పోస్టల్ బ్యాలెట్ల ఓట్ల లెక్కింపు కొంత మేర ఆలస్యంగా సాగింది. ఉదయం ఐదు గంటల నుంచే ఒక వైపు సిబ్బంది, మరో వైపు కౌంటింగ్ ఏజెంట్లు వందలాది మంది వచ్చారు. అప్పటికే పూర్తి బందోబస్తు చర్యలలో ఉన్న పోలీసులు వారందరినీ అడుగడుగునా తనిఖీలు చేసి లోపలకు అనుమతించారు. రైజ్ కళాశాలకు రెండు కిలోమీటర్ల దూరం నుంచే ట్రాఫిక్‌ను మళ్లించి కేవలం లెక్కింపు కేంద్రాల పాసులు ఉన్నవారినే అనుమతించారు. వారి వాహనాలకు ప్రత్యేక పార్కింగ్‌లు ఏర్పాటు చేశారు. లెక్కింపు కేంద్రాలు, ప్రాంగణాల్లోనూ భారీగా బ్యారికేడ్లు పెట్టి రాకపోకలు నియంత్రించారు. కలెక్టర్, ఎస్పీలు నిరంతరం ప్రాంగణంలో కలియతిరుగుతూ పర్యవేక్షిస్తూ కనిపించగా మీడియా ప్రతినిధులను మినహా ఎవ్వరిని ప్రాంగణంలోకి సెల్‌ఫోన్లను తీసుకురానివ్వలేదు. అలా రాత్రి వరకు కౌంటింగ్ ప్రక్రియ కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు మధ్య ప్రశాంతంగా సాగింది.

ఇదిలా ఉండగా కౌంటింగ్ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. ఒంగోలులో ఆంక్షలు మరింత అధికంగా అమలు చేశారు. జిల్లా అంతటా 144 సెక్షన్ అమలుతోపాటు దుకాణాలు, వ్యాపార సంస్థలు మూత నుంచి ఒంగోలుకు జనం తరలిరాకుండా చర్యలు తీసుకున్నారు.



ఒంగోలు నగరంలో మూసివేసిన దుకాణాలు






ఒంగోలు నగరంలో టీడీపీ శ్రేణుల కేరింతలు

సంతనూతలపాడులో బీఎన్ ఘన విజయం

30,385 ఓట్ల మెజార్టీ కట్టబెట్టిన ఓటర్లు

అన్ని రౌండ్లలోనూ ఆధిక్యం


పలుచోట్ల వైసీపీ కోటలు బద్దలు, నాలుగు మండలాల్లో అనూహ్య స్పందన

జిల్లాలో తొలి ఫలితంగా వెల్లడి

బీఎన్ కార్యాలయం వద్ద కోలాహలం

ఒంగోలు, జూన్ 4(ఆంధ్రజ్యోతి): సంతనూతలపాడు అసెంబ్లీ నియోజకవవర్గం నుంచి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసిన బీఎన్ విజయ్‌కుమార్ ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించారు. ఊహించిన దాని కన్నా నియోజకవర్గ ఓటర్లు అనూహ్యంగా స్పందించి 30,385 ఓట్ల భారీ మెజార్టీ కట్టబెట్టారు. వైసీపీ తరఫున బరిలో దిగిన రాష్ట్ర మంత్రి మేరుగ నాగార్జునను ఓటర్లు పూర్తిగా తిరస్కరించారు. అన్ని రౌండ్లలోను, అలాగే పోస్టల్ బ్యాలెట్‌లోను బీఎన్‌కే ఆధిక్యం లభించింది. చీమకుర్తి పట్టణ, ఆయా మండలంలోని దక్షిణ ప్రాంత గ్రామాలు, అలాగే పేర్నమిట్ట మరికొన్ని వైసీపీకి గట్టి పట్టు ఉండే కోటలు. ఈ ఎన్నికల్లో ఆ కోటలు బద్దలయ్యాయి. నియోజకవర్గంలో మొత్తం 2,14,638 మంది ఓటర్లు ఉండగా, 1,87,714 ఓట్లు పోలయాయ్యాయి. అలాగే 2,304 బ్యాలెట్ ఓట్లు వచ్చాయి. చెల్లిన 2202 బ్యాలెట్ ఓట్లలో బీఎన్‌కు 1431 ఓట్లు రాగా, నాగార్జునకు 720 మాత్రమే వచ్చాయి. ఇక ఈవీఎంలలో నిక్షిప్తమైన ఓట్లను 19 రౌండ్లలో లెక్కింపు జరగ్గా అన్ని రౌండ్లలోను విజయ్‌కుమార్‌కే ఆధిక్యం లభించింది. విజయ్‌కుమార్‌కు మొత్తం 1,04,326 ఓట్లు రాగా, నాగార్జునకు 74,652 ఓట్లు వచ్చాయి. అలాగే పోస్టల్ బ్యాలెట్ ఓట్లు 1431తో కలిసి మొత్తం మీద 30,385 భారీ మెజార్టీతో బీఎన్ గెలుపొందారు. ఒంగోలులోని రైజ్ ఇంజనీరింగ్ కళాశాలలోని కౌంటింగ్ కేంద్రంలో రిటర్నింగ్ అధికారి అయిన జేసీ గోపాలకృష్ణ నేతృత్వంలో ఎస్ఎన్‌పాడు నియోజకవర్గ ఓట్లు లెక్కింపు జరిగింది. జిల్లాలోనే తొలి ఫలితంగా ఎస్ఎన్‌పాడు వెల్లడయింది. మధ్యాహ్నం 3 గంటల సమయానికి మొత్తం లెక్కింపు ప్రక్రియను పూర్తిచేసి 30,385 ఓట్ల మెజార్టీతో విజయ్‌కుమార్ గెలుపొందినట్లు ప్రకటించిన రిటర్నింగ్ అధికారి గోపాలకృష్ణ ఆ మేరకు ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు.

గత 2014, అలాగే 2019 సార్వత్రిక ఎన్నికలలో వరుసగా 1,280, 9,086 ఓట్లతో ఓటమి చెందిన బీఎస్.విజయ్‌కుమార్ ఆ ఓటములతో కుంగిపోకుండా ప్రజల మధ్యనే ఉంటూ, కార్యకర్తలకు నిరంతరం అందుబాటులో ఉండి పని చేశారు. నియోజకవర్గంలోని గ్రామగ్రామాన ఈ ఐదేళ్లలో అనేక మార్లు పర్యటించి ప్రజలతో మమేకమై ఆయన తిరిగి ఈ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిగా పోటీ చేశారు. మొత్తం పార్టీ క్యాడర్‌ను సమన్వయంతో నడిపించడంతోపాటు ఆర్థికపరమైన అంశాలలో ఏమాత్రం వెనుకబడకుండా సాగారు. ప్రత్యర్థిగా వైసీపీ తరఫున మంత్రి మేరుగ నాగార్జున బరిలో దిగినా ఏమాత్రం లెక్క చెయ్యకుండా తనదైన శైలిలో బీన్ ప్రచారపర్వంలో సాగిపోయారు. ఇవన్నీ ఈ ఎన్నికల్లో బీఎన్‌కు కలిసిరాగా, వైసీపీ ప్రభుత్వ తీరు, ముఖ్యమంత్రి జగన్ పోకడపై ప్రజల్లో ఉన్నా తీవ్ర వ్యతిరేకత తోడై భారీ మెజార్టీతో గెలుపొందారు. అనేకచోట్ల వైసీపీకి పట్టు ఉన్న ప్రాంతాల్లోనూ బీఎన్ భారీ మెజార్టీ సాధించారు. కాగా చీమకుర్తి పట్టణంలో మూడున్నర వేలు, ఇదే మండలంలో రెండు వేలు వెరసి ఐదున్నవేలు చీమకుర్తి మండలంలో వైసీపీకి మెజార్టీ లభించింది. అలాగే పేర్నమిట్టలోను 1800 ఓట్లకు పైగా వైసీపీకి వచ్చాయి. అయితే ఈసారి ఆ ప్రాంతంలో పరిస్థితి తల్లకిందులైంది. చీమకుర్తి మండలంలో 7,640 ఓట్లు టీడీపీ ఆధిక్యం వచ్చింది. అలాగే పేర్నమిట్టలోను ఈసాది దాదాపు 2 వేల మెజార్టీ లభించింది. ఆ రెండు చోట్లనే కాక పలు ఇతర ప్రాంతాలలోను ఆధిక్యం లభించింది. గత ఎన్నికల్లో మైనంపాడులో వైసీపీకి 500 మెజార్టీ రాగా ఈసారి టీడీపీకి 900పైగా మెజార్టీ అభించింది. సంతనూతలపాడులో గతంలో 600 వైసీపీకి మెజార్టీ రాగా, ఈసారి టీడీపీకి 800 మెజార్టీ వచ్చింది. అలాగే ఇతర గ్రామాలలోను భారీ మెజార్టీలు వచ్చాయి. పేర్నమిట్టలాంటి చోట్ల జనసేన మద్దతు బాగా లభించింది. ఆయా మండలాలు వారీగా చూస్తే టీడీపీకి పట్టు ఉండే నాగులుప్పలపాడులో దాదాపు 10వేల మెజార్టీ రాగా, సంతనూతలపాడులో సుమారు 8వేలు, చీమకుర్తిలో ఏడున్నర వేలు, అలాగే మద్దిపాడు మండలంలో ఇంచుమించు 5 వేలకు పైగా మెజార్టీ బీఎన్‌కు వచ్చింది. నియోజకవర్గంలోని అన్ని స్థాయిల్లోని కార్యకర్తలు, నాయకులు ఐక్యంగా పని చేయ్యడం కూడా భారీ మెజార్టీకి కారణంగా కనిపిస్తున్నది.



బీఎన్‌కు స్వీటు తినిపిస్తున్న నేతలు



విక్టరీ సింబల్ చూపిస్తున్న దామచర్ల

ఒంగోలులో దామచర్ల భారీ గెలుపు

బాలినేనిపై 34,100 మెజారిటీ

నియోజకవర్గంలో తెలుగు తమ్ముళ్ల సంబరాలు

ఒంగోలు (కార్పొరేషన్), జూన్ 4 : సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ కూటమి ఒంగోలు అభ్యర్థి దామచర్ల జనార్దన్ ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో విజయాన్ని సాధించారు. ప్రత్యర్థి వైసీపీ అభ్యర్థి బాలినేని శ్రీనివాసరెడ్డిపై 34,100 మెజారిటీతో గెలుపొందారు. గత నెల 13న పోలింగ్ జరగ్గా, జూన్ 4వ తేదీ వరకు అటు అభ్యర్థులు, ఇటు ఓటర్లు ఉత్కంఠతతో ఎదురుచూశారు. ఇదిలా ఉండగా, స్థానిక రైజ్ ఇంజనీరింగ్ కాలేజీలో మంగళవారం జరిగిన ఓట్ల లెక్కింపులో ఒంగోలు నియోజకవర్గం నుంచి పోటీ చేసిన దామచర్ల ఊహించిన విధంగానే భారీ మెజారిటీ సాధించి విజయం కైవసం చేసుకున్నారు. మొత్తం 19 రౌండ్‌లు జరగ్గా, తొలి రౌండ్‌లో వైసీపీపై 35 ఓట్ల తేడాతో వెనుకబడ్డారు. ఆ తర్వాత జరిగిన వరుస రౌండ్‌లలో దామచర్ల తిరుగులేని ఆధిక్యతను ప్రదర్శించారు. మధ్యాహ్నం వరకు జరిగిన లెక్కింపులో ఎప్పటికప్పుడు రౌండ్‌ల ఆధిక్యతను తెలుసుకోవడంతోపాటు, నియోజకవర్గంలో తెలుగు తమ్ముళ్ల సంబరాలలో మునిగిపోయారు. అటు వైసీపీ శ్రేణుల్లో నిరుత్సాహానికి గురయ్యారు. పూర్తి స్థాయిలో ఫలితాలు వెలువడకముందే తెలుగు తమ్ముళ్ల సంబరాల్లో మునిగితేలారు. ఒకవైపు దామచర్లతోపాటు, ఆ పార్టీ ముఖ్య నేతలు ఒంగోలులో విజయంపై ముందే అంచనాలు వేసుకోగా, ఆధిక్యంవైపే అందరి దృష్టి నెలకొంది. ఎప్పటికప్పుడు ఎవరికి పరిధిలో వారు మెజారిటీని తెలుసుకోవడంతో ప్రతి రౌండ్‌కు ఆధిక్యం పెరగడంతో సంతోషాలలో మునిగి తేలారు. మూడో రౌండ్ ముగిసే సమయానికి దామచర్ల ఆధిక్యతలో ఉండటంతో కౌంటింగ్ కేంద్రానికి విచ్చేసిన వైసీపీ అభ్యర్థి బాలినేని పరిస్థితిపై అంచనా వేసి బయటకు వెళ్లిపోవడం చర్చనీయాంశమైంది. ఆ తర్వాత కొనసాగిన రౌండ్లలో దామచర్ల దూకుడు పెంచారు. 19 రౌండ్లకు గాను భారీ మెజారిటీ సాధించారు. ఒంగోలు నియోజకవర్గంలో మొత్తం 2,40,242 ఓట్లు ఉండగా, 2,40,143 ఓట్లు పోలయ్యాయి. దామచర్ల 34,100 మెజారిటీతో గెలుపు సాధించారు. ఇప్పటి వరకు ఒంగోలులో చరిత్రలో అత్యధిక మెజారిటీ సాధించిన తొలినేతగా దామచర్ల ప్రజల ప్రశంసలు అందుకుంటున్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా అత్యధిక మెజారిటీ రావడంతో నియోజకవర్గంలో ప్రజలు అంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

కడుపు'మంట'!

బైక్‌ను తగులబెట్టి వైసీపీపై కసి తీర్చుకున్న వ్యవసాయ కూలీ

పందిళ్లపల్లి (చీరాలటౌన్), జూన్ 4 : అసెంబ్లీ ఫలితాలను చూసి ఓ వ్యవసాయ కూలీ తన బైక్‌ను తగులబెట్టి వినూత్న రీతిలో హర్షం వ్యక్తం చేశాడు. టీడీపీ విజయంతో ఆనందం, వైసీపీపై తనకున్న వ్యతిరేకతను ఈ విధంగా ఆయన తెలియజేశారు. ఈ ఘటన బాపట్ల జిల్లా వేటపాలెం మండల పరిధిలోని పందిళ్లపల్లి ప్రధాన రహదారిలో మంగళవారం చోటుచేసుకుంది. అందిన వివరాల మేరకు.. వైసీపీపై తీవ్ర అసంతృప్తి చెందిన ప్రజలు ఊహించని విధంగా టీడీపీ కూటమికి భారీ మెజారిటీని కట్టబెట్టారు. ఫలితాలు వెలువడిన అనంతరం పందిళ్లపల్లికి చెందిన పెద్దిరెడ్డి శ్రీనివాసరెడ్డి నేరుగా ప్రధాన రహదారి మీదకు చేరుకున్నారు. ఒక్కసారిగా అక్కడ తన ద్విచక్ర వాహనాన్ని నిలిపి స్వయంగా దహనం చేశారు. అక్కడే నిల్చొని జైచంద్రబాబు, జైపవన్ కల్యాణ్ అంటూ నినాదాలు చేశారు. ఆయన ప్రభుత్వంపై అంత వ్యతిరేకతను తెలియజేస్తూ తన వాహనాన్ని సైతం తగులబెట్టుకోవడం అందరినీ ఆశ్చర్యపరిచింది.

మహిళా మార్ట్ బోర్డు తొలగింపు

అద్దంకి, జూన్ 4 : పేదలకు కడుపు నిండా అన్నం పెట్టిన అన్న క్యాంటీన్‌ను వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత మూసివేశారు. అంతటితో ఆగకుండా అన్న క్యాంటీన్ బోర్డును జగనన్న మహిళా మార్ట్‌ను ప్రారంభించారు. ఈనేపథ్యంలో టీడీపీ విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో టీడీపీ శ్రేణులు ఆగ్రహం ఆపుకోలేక మంగళవారం మహిళా మార్ట్‌కు ఉన్న బోర్డును తొలగించేందుకు ప్రయత్నించారు. జగనన్న మహిళా మార్ట్‌ను ఖాళీ చేసి అన్న క్యాంటీన్‌కు కేటాయించాలని నినాదాలు చేశారు. విషయం తెలుసుకున్న సీఐ కృష్ణయ్య సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఈ క్రమంలో టీడీపీ నేతలు వెళ్లిపోయారు.

నెల్లూరు నగరం



విజేత : పొంగూరు నారాయణ
పార్టీ : టీడీపీ
మెజారిటీ : 72,489
2014లో 19,087 (వైసీపీ)
2019లో 1,988 (వైసీపీ)

కోవూరు



విజేత : వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి
పార్టీ : టీడీపీ
మెజారిటీ : 54,583
2014లో 7,937 (టీడీపీ)
2019లో 39,769 (వైసీపీ)

నెల్లూరు రూరల్



విజేత : కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి
పార్టీ : టీడీపీ
మెజారిటీ : 34,480
2014లో 25,653 (వైసీపీ)
2019లో 19,804 (వైసీపీ)

కావలి



విజేత : డి.వెంకటకృష్ణారెడ్డి
పార్టీ : టీడీపీ
మెజారిటీ : 30,948
2014లో 4,969 (వైసీపీ)
2019లో 13,789 (వైసీపీ)

కందుకూరు



విజేత : ఇంటూరి నాగేశ్వరరావు
పార్టీ : టీడీపీ
మెజారిటీ : 17,818
2014లో 3,806 (వైసీపీ)
2019లో 14,936 (వైసీపీ)



బుచ్చిరెడ్డిపాళెం : ఖాజానగర్‌లో ఫ్యాన్‌కు టపాసులు కట్టి కాలుస్తున్న టీడీపీ శ్రేణులు



నెల్లూరు : కావలి టీడీపీ అభ్యర్థి ఇంటూరి ఆనందం



నెల్లూరు : ప్రియదర్శిని ఇంజనీరింగ్ కాలేజీలో ఈవీఎం యంత్రాలను ఏజెంట్లకు చూపిస్తున్న అధికారులు

కూటమి సునామి

జిల్లా తెలుగుదేశం చరిత్రలో అరుదైన ఘట్టం ఆవిష్కృతమైంది. కూటమి సునామికి వైసీపీ చిత్తుచిత్తుగా ఓటమిపాలయ్యింది. బ్యాలెట్ పోరులో రెక్కలు తెగిన పక్షిలా ఫ్యాన్ గిలగిలలాడిపోయింది. ఉప్పెనలా సైకిల్ దూసుకెళ్లింది. టీడీపీ ఆవిర్భావం నుంచి ఇప్పటివరకు ఎప్పుడూ కనీవినీ ఎరుగని రీతిలో అన్ని స్థానాల్లో ఆ పార్టీ అభ్యర్థులు జయకేతనం ఎగరవేశారు. వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని ఏవగించ కున్నారో.. అప్పుల పాలైన రాష్ట్రానికి చంద్రబాబు అవసరం అని గుర్తించా రో.. కారణం ఏదైనా సింహపురీయులు టీడీపీకి బ్రహ్మరథం పట్టారు. జిల్లా పరిధిలోని ఒక పార్లమెంట్, ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాల్లో భారీ విజయాన్ని కట్టబెట్టారు. సీనియర్లు, జూనియర్లు అనే తేడా లేకుండా అందరికీ భారీ మెజారిటీలు కట్టబెట్టారు. ఉద్దండులైన వైసీపీ అభ్య ర్థులను సైతం మట్టి కరిపించి టీడీపీ అభ్యర్థులను సింహాసనం ఎక్కించారు. రాజకీయ పార్టీల ఊహకు అందని విధంగా తెలుగుదేశం పార్టీకి అఖండ విజయం కట్టబెట్టారు. మంగళవారం కౌంటింగ్ మొదలు పెట్టినప్పటి నుంచి ఆఖరు వరకు తెలుగుదేశం అభ్యర్థుల ప్రభంజనం కొనసాగింది.

- నెల్లూరు (ఆంధ్రజ్యోతి)

జిల్లాలో కనీవినీ ఎరుగని విధంగా 72,489 ఓట్ల భారీ మెజారిటీ సాధించడం ద్వారా పొంగూరు నారాయణ తన సత్తా చాటుకున్నారు. 2014 ఎన్నికల్లో కేవలం 1988 ఓట్ల తేడాతో పరాజయం పాలయ్యారు. ఓడిన చోటే గెలవాలనే పట్టుదలతో ఈ ఎన్నికల్లో నెల్లూరు సిటీ నుంచే మళ్లీ బరిలో నిలిచి, గెలిచారు. నెల్లూరు రూరల్‌లో టీడీపీ అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి హ్యాట్రిక్ సాధించారు. 31,971 ఓట్ల భారీ మెజారిటీతో ఆదాల ప్రభాకరరెడ్డిపై గెలిపిందారు. కోవూరు అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి 54,583 ఓట్ల మెజారిటీ సాధించారు. రాజకీయ కుటుంబం నలపరెడ్డి కుటుంబానికి చెందిన సీనియర్ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డిని భారీ ఓట్ల తేడాతో ఓడించడం మరో రికార్డు. సర్వేపల్లిలో రాష్ట్ర మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిపై సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అనూహ్య విజయం సాధించారు. ఆత్మకూరులో టీడీపీ అభ్యర్థి ఆనం హవా మొదలయ్యింది. ఈవీఎంల చివరి రౌండ్ ముగిసే సమయానికి ఆనం రామనారాయణరెడ్డి 7,648 ఓట్ల మెజారిటీ సాధించి ఆత్మకూరుపై జయకేతనం ఎగురవేశారు. గత ఎన్నికల్లో ఇక్కడి నుంచి వైసీపీ అభ్యర్థి మేకపాటి గౌతంరెడ్డి 22,276 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. కావలిలో వైసీపీ ప్రభుత్వం పట్ల వ్యతిరేకత, ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌రెడ్డి అవినీతి, అరాచకాలపై తిరుగుబాటు, పోల్‌మేనేజ్‌మెంట్‌లో టీడీపీ అభ్యర్థి దగుమాటి కృష్ణారెడ్డి సమర్థతలు కావలిలో టీడీపీకి భారీ మెజారిటీతో విజయం సాధించిపెట్టాయి. ఉదయగిరిలో కాకర్ల సురేష్ కష్టం, ఇతర ముఖ్యనాయకుల కృషి ఫలించింది. 9వేల పైచిలుకు ఓట్లతో గెలుపొందారు.

● కదం తొక్కిన ఇంటూరి

బలమైన రాజకీయ కుటుంబాల ఆధిపత్యం కొనసాగుతున్న కందుకూరు నియోజకవర్గంలో తొలిసారిగా అడుగుపెట్టిన ఇంటూరి నాగేశ్వరరావు చరిత్ర తిరగరాశారు. రియల్ వ్యాపారాన్ని పక్కనపెట్టి రెండేళ్లుగా జనం మధ్య గడిపిన ఇంటూరిని కందుకూరు ప్రజలు ఆదరించారు. తెలుగుదేశం పార్టీలో ఇంత కాలం చక్రం తిప్పిన బలమైన కుటుంబాల సరసన తను స్థానం సంపాదించుకున్నాడు. తెలుగుదేశం పట్ల కందుకూరు ప్రజల అభిమానం ఏడాదిన్నర క్రితమే బహిర్గతం అయ్యింది. చంద్రబాబు పర్యటన సందర్భంగా పోటెత్తిన జనం అక్కడ టీడీపీ గెలుపు ఖాయమనే అభిప్రాయాన్ని అందరిలో కలిగించాయి. కందుకూరు ప్రజలు ఈ రోజు దానిని నిజం చేశారు. 17,813 ఓట్ల మెజారిటీతో ఇంటూరి నాగేశ్వరరావును గెలిపించారు. గత ఎన్నికల్లో ఇక్కడి నుంచి వైసీపీ అభ్యర్థి 14,936 ఓట్ల మెజారిటీ రాగా ఇప్పుడు టీడీపీకి అంతకన్నా ఎక్కువ వచ్చింది.

విజయసాయికి ఘోర పరాజయం

వైసీపీలో నెం.2గా గుర్తింపు పొందిన విజయసాయిరెడ్డికి నెల్లూరు ఎంపీ ఎన్నికల్లో ఘోర పరాజయం జరిగింది. కూటమి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర రెడ్డి చేతిలో 2,45,902 ఓట్ల తేడాతో ఓడిపోయారు. ఈయనకు 5,20,300 ఓట్లు రాగా వీపీఆర్‌కు 7,66,202 ఓట్లు వచ్చాయి. మొత్తం ఓట్లలో వీపీఆర్‌కు 55.5 శాతం విజయ సాయికి 38.02 శాతం ఓట్లు మాత్రమే పడ్డాయి.

సర్వేపల్లి



విజేత : సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి
పార్టీ : టీడీపీ
మెజారిటీ : 16,288
2014లో 5,446 (వైసీపీ)
2019లో 13,866 (వైసీపీ)

ఉదయగిరి



విజేత : కాకర్ల సురేష్
పార్టీ : టీడీపీ
మెజారిటీ : 9,621
2014లో 3,622 (టీడీపీ)
2019లో 36,081 (వైసీపీ)

ఆత్మకూరు



విజేత : ఆనం రామనారాయణరెడ్డి
పార్టీ : టీడీపీ
మెజారిటీ : 7,648
2014లో 31,412 (వైసీపీ)
2019లో 22,963 (వైసీపీ)

చివరి వరకూ ఉత్కంఠ !

- ఆత్మకూరులో ఆనం, ఉదయగిరిలో కాకర్లదే విజయం
- ఆనంకు 7,576 ఓట్లు, కాకర్లకు 9,566 ఓట్ల మెజార్టీ
- గట్టిపోటీనే ఇచ్చిన బాబాయ్.. అబ్బాయ్‌లు

ఆత్మకూరు, ఉదయగిరి జూన్ 4: ఉత్కంఠభరితంగా సాగిన ఆత్మకూరు, ఉదయగిరి నియోజకవర్గాల కౌంటింగ్‌లో టీడీపీ అభ్యర్థులు ఆనం రామనారాయణరెడ్డి, కాకర్ల సురేష్‌లు ఎట్టకేలకు విజయకేతనం ఎగురవేశారు. ఆనం తన ప్రత్యర్థి వైసీపీ అభ్యర్థి మేకపాటి విక్రమ్‌రెడ్డిపై 7,576ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. 20రౌండ్లులో 8రౌండ్లు స్వల్ప తేడాతో వెనుకబడినా, తదనంతరం తన ఆధిక్యత పరంపరను కొనసాగించారు. ఉదయగిరిలో కాకర్ల సురేష్ 24రౌండ్లలో వైసీపీ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి మధ్య పోటాపోటీగా ఫలితాలు వెలుబడ్డాయి. చివరికి టీడీపీ అభ్యర్థి కాకర్ల సురేష్‌కు విజయం వరించింది. కాకర్లకు 101,589 ఓట్లు పోలవగా, వైసీపీ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డికి 92,023 ఓట్లు వచ్చాయి. 9,566ఓట్లతో టీడీపీ అభ్యర్థి కాకర్ల సురేష్ విజయం సాధించారు. వైసీపీ ప్రభుత్వ పాలనపై ప్రజల్లో ఉన్న తీవ్ర వ్యతిరేకత, ఆత్మకూరులో ఆయన చేపట్టిన అభివృద్ధి, కూటమి ప్రాబల్యమే విజయానికి బ్రహ్మాస్త్రంగా మారింది. టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడుపై ప్రజల్లో ఉన్న నమ్మకం, సూపర్‌సిక్స్ పథకాలు, సానుభూతి పవనాలే వీరికి విజయానికి అనుకూలంగా మారాయి.



గెలిచినట్లు ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న ఆనం



ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న కాకర్ల సురేష్

● ఆత్మకూరులో 83.49 శాతం పోలింగ్

నియోజకవర్గంలో 2,15,401 మంది ఓటర్లలో 1,79,829 మంది ఓటర్లు తమ ఓటుహక్కు. వేయడంతో 83.49శాతం పోలింగ్‌గా నమోదు అయ్యింది. అందులో టీడీపీ అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డికి 87,106ఓట్లు, వైసీపీ అభ్యర్థి మేకపాటి విక్రమ్‌రెడ్డికు 80,226ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థి చేవూరు శ్రీధర్‌రెడ్డికి 2812ఓట్లు, బీఎస్‌పీ అభ్యర్థి తోటగిరి కృష్ణయ్య 1066 ఓట్లు పడ్డాయి. మిగిలిన పార్టీల అభ్యర్థులకు చెప్పుకోదగ్గ ఓట్లు పోల్ కాలేదు. టీడీపీ అగ్రనేతలు, మాజీ ఎమ్మెల్యేలు కొమ్మి లక్ష్మయ్యనాయుడు, మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, కంభం విజయరామిరెడ్డితో పాటు మాజీ ఎమ్మెల్యే బొల్లినేని కృష్ణయ్య మేనల్లుడు తాళ్లూరు గిరినాయుడు, టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి గూటూరు మురళీ కన్నబాబు వర్గీయులు ఐక్యంగా ఆనం విజయానికి కృషి చేశారు.

● వైసీపీ ఆధిపత్య మండలాల్లో ఆధిక్యతకు గండి

ఈ ఎన్నికల్లో వైసీపీ ఆధిపత్యం ఉన్న అనంతసాగరం, మర్రిపాడు, సంగం మండలాల్లో ఆధిక్యతకు గండి పడింది. ఆత్మకూరు, సంగం, చేజర్ల మండలాల్లో ఆనం తన ఆధిక్యతను కొనసాగించారు. సంగం మండలంలో 3,446 ఓట్లు, చేజర్ల మండలంలో 2,321, ఆత్మకూరు మున్సిపాల్టీ పరిధిలో 1,869 ఓట్లు, ఆత్మకూరు రూరల్‌లో 1,007ఓట్లు ఆధిక్యతను సాధించాడు. వైసీపీ అభ్యర్థి మేకపాటి విక్రమ్‌రెడ్డికి తన సొంత మండలమైన మర్రి పాడులో 934 ఓట్లు, అనంత సాగరంలో 493, ఏఎస్‌పేట మండలంలో 691 ఓట్లు వచ్చాయి.

● ఉదయగిరిలో 81.92 శాతం పోలింగ్

ఉదయగిరి నియోజకవర్గంలో 2,41,861 మంది ఓటర్లు ఉండగా అందులో 1,20,108 మంది పురుషులు, 1,21,743 మంది మహిళలు, 10మంది ఇతర ఓటర్లు ఉన్నారు. 1,97,970 మంది ఓటు వినియోగించుకున్నారు. అందులో 99,413మంది పురుషులు, 98,554 మంది మహిళలు, 3 ఇతరులు తమ ఓటు హక్కు వినియోగించుకొన్నారు

● ప్రతిరౌండ్‌లోనూ పోటాపోటీ..

సీతారామపురం మండలంలో 14,715, ఉదయగిరిలో 24,238 ఓట్లు, దుత్తలూరు మండలంలో 18,152 ఓటు, వరికుంటపాడు మండలంలో 22,177 ఓట్లు, వింజమూరులో 26,093 ఓట్లు పోలయ్యాయి. కలిగిరి 31,637 ఓట్లు, కొండాపురంలో 28,455 ఓట్లు, జలదంకిలో 32,503 ఓట్లు పోలయ్యాయి.

టీడీపీ నాయకుల సంబరాలు

ఉదయగిరి రూరల్, జూన్ 4: ఓట్ల లెక్కింపులో టీడీపీ కూటమి రాష్ట్రంలో ప్రభంజనం సృష్టించడంతో పట్టణంలో టీడీపీ నాయకులు వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఎస్సీ కాలనీ, చెంచలబాబు అతిథిగృహంలో కేక్‌లు కట్ చేసి పంచిపెట్టారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర మైనారిటీ సెల్ ఉపాధ్యక్షుడు రియాజ్, బొజ్జా నరసింహులు, నల్లిపోగు రాజా, నరసింహ పాల్గొన్నారు.

కలిగిరి: స్థానిక పాతూరు ప్రాంతంలో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి నాయకులు కేకు కట్ చేసి చిన్నారులకు, మహిళలకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఊసా మాల్యాద్రి, నిశ్శంకర సురేష్, బండారు మల్లికార్జున, గంగిశెట్టి నాగేంద్ర, కొండపల్లి వెంకట్రావు, కొండపల్లి వెంకటేశ్వర్లు, నిశ్శంకర రామయ్య, గొబ్బిళ్ల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

కొండాపురం : ఎన్డీఏ కూటమి అఖండ మెజారిటీతో గెలవడంతో టీడీపీ శ్రేణులు రంగులు చల్లుకొని, బాణసంచా కాల్చి సంబరాలు చేసుకొన్నారు. గానుగపెంట పంచాయతీలోని ఆదిమూర్తిపురంలోని శివాలయంలో టీడీపీ కార్యకర్తలు కొబ్బరికాయలు కొట్టి మొక్కు తీర్చుకున్నారు.

ఆత్మకూరు: టీడీపీ అభ్యర్థి ఆనం గెలుపుతో పట్టణం, గ్రామాల్లో నేతలు, కార్యకర్తలు బాణాసంచా కాల్చి, స్వీట్లు పంచిపెట్టారు.

ఏఎస్ పేట: పార్టీ నాయకుడు ఖాజామియ్యా దర్గా సెంటర్‌లో భక్తులు, స్థానికులకు లడ్డూలు పంపిణీ చేశారు. పార్టీ మండలాధ్య క్షుడు అబ్బూరి రమేష్‌నాయుడు, కాటంరెడ్డి రవీంద్రరెడ్డి, కాటంరెడ్డి నర సిం హారెడ్డి, షేక్ షబ్బీర్, షేక్ జిలాని బాషా, వాకిచర్ల వీరప్రతాప్, యస్థానీ పాల్గొన్నారు.

సంగం: మండలంలో టీడీపీ నాయకులు కేక్‌లు కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టారు, బాణా సంచి కాల్చి మేళ తాళాలలతో సందడి చేశారు.

మర్రిపాడు: స్థానిక అంజనేయస్వామి ఆలయంలో టీడీపీ నేతలు 108టెంకాయలు కొట్టారు. బస్టాండ్ సెంటర్‌లో కొండలరావు, వెంకటేశ్వర్లు, పుల్లయ్య, ఎరుకలయ్య మిఠాయిలు పంచారు.

అనంతసాగరం: మండలకేంద్రంతో పాటు సోమశిల, చిలకలమర్రిలో పెద్ద ఎత్తున బాణసంచా కాల్చి ప్రజలకు మిఠాయిలు పంచిపెట్టారు. నెల్లూరుకు వెళ్లి ఆనం రామనారాయణరెడ్డిని అభినందనలు తెలిపారు.

కలువాయి: వెంకటగిరి టీడీపీ అభ్యర్థి కురుగొండ్ల రామకృష్ణ విజయం సాధించడంతో నాయకులు కేక్ కట్‌చేసి సంబరాలు జరుపుకొన్నారు.

సీతారామపురం: మండల పార్టీ అధ్యక్షుడు దేవర వెంకటేశ్వర్లు పార్టీ కార్యాలయం ఆవరణలో బాణసంచా పేల్చి, మిఠాయిలు తినిపించుకున్నారు. కార్యక్రమంలో పెద్దగోస్, రాజ శేఖర్, తోట మనోజ్, తోటమాల్యాద్రి, జయరాములు, మధు, నాగేశ్వరరావు, ఖాజామొద్దీన్ పాల్గొన్నారు.

వింజమూరు: మండలంలోని నాయకులు ప్రతి సెంటర్‌లో టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు.



కలిగిరిలో సంబరాలు జరుపుకుంటున్న తెలుగు తమ్ముళ్లు



కొండాపురం : పార్లపల్లిలో ర్యాలీ చేస్తున్న టీడీపీ కార్యకర్తలు



మర్రిపాడులో పూజలు చేస్తున్న టీడీపీ నేతలు

కావ్యకు ఊహకందని మెజారిటీ

- ప్రతి రౌండ్‌లోనూ ఆధిక్యం

కావలి, జూన్4: కావలి ఎమ్మెల్యేగా దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి ఊహకందని మెజార్టీతో విజయం సాధించారు. వైసీపీ ప్రభుత్వంపై ప్రజలలో ఉన్న వ్యతిరేకతతోపాటు కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆయన అనుచర వర్గంపై ఉన్న అవినీతి, ఆరోపణలు ఓటర్ల మనసుకు ఎక్కటంతో వారు ఓటు రూపంలో చూపించి క్రిష్ణారెడ్డికి అత్యధిక మెజార్టీ ఇచ్చారు. కౌంటింగ్ ప్రారంభమైన నాటి నుంచి 23 రౌండ్‌లలో క్రిష్ణారెడ్డి మెజార్టీ కొనసాగింది. ఇప్పటి వరకు ఎవరికీ రాని మెజార్టీ కావలిలో క్రిష్ణారెడ్డికి వచ్చింది. వ్యాపార వర్గాలు, యువత, ఉద్యోగులు, పింఛనర్లు, చిరువ్యాపారులు అధికంగా ఉండే కావలిలో ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆయన అనుచరుల ప్రవర్తన వేధింపులతో విసుగుచెందిన ప్రజలు కూటమి అభ్యర్థికి ఓట్లు వేయటంతో తిరుగులేని మెజార్టీ వచ్చింది. అలాగే నియోజకవర్గంలోని కావలి, కావలి రూరల్, బోగోలు, దగదర్తి,అల్లూరు మండలాల్లో ఎక్కువగా బీసీ సామాజికవర్గాలు ఉండటంతో వారంతా టీడీపీ వైపు మొగ్గు చూపారు. దాంతో క్రిష్ణారెడ్డికి తిరుగులేని మెజార్టీ వచ్చింది. జనసేన, బీజేపీ మద్దతుతో కూటమి అభ్యర్థిగా పోటీచేయటంతో ఆ పార్టీల ఓట్లు కలిసి వచ్చాయి కావలిలో టీడీపీకి దిక్కులేని సమయంలో ఇన్‌చార్జి బాధ్యతలు స్వీకరించిన మాలేపాటి సుబ్బానాయుడు సహకారాలు అందించటం క్రిష్ణారెడ్డి విజయానికి సోపానాలుగా నిలిచాయి.



ఆర్వో శీనానాయక్ నుంచి ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న కావ్య క్రిష్ణారెడ్డి

కావలి ఎమ్మెల్యే ప్రొఫైల్

పేరు: దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి(కావ్య కృష్ణారెడ్డి)
పుట్టిన తేదీ: 7-8-1967, పుట్టిన ఊరు : కావలి
విద్యార్హతలు: మాస్టర్స్ ఆఫ్ కామర్స్, ఎస్వీయూ, తిరుపతి
తల్లిదండ్రులు: దగుమాటి లక్ష్మీరెడ్డి, రమణమ్మ
కుటుంబ నేపథ్యం: భార్య శ్రీలత, కుమార్తెలు సంహిత, వెన్నెల
రాజకీయ అనుభవం: 2005-2006లో జలదంకి సొసైటీ ప్రెసిడెంట్. 2006-2011లో జలదంకి ఎంపీపీ.
వృత్తి : గురురాఘవేంద్ర ఇన్‌ఫ్రాస్టక్చర్ మేనేజింగ్ పార్టనర్, కేకేఆర్‌టీసీ ట్రస్ట్ యజమాని

కావలిలో అంబరాన్నంటిన సంబరాలు

కావలి, జూన్4: కావలి ఎమ్మెల్యేగా టీడీపీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి తిరుగులేని మెజార్టీతో గెలుపొందటంతో నెల్లూరులోని కౌంటింగ్ కేంద్రం వద్ద, కావలిలోనూ టీడీపీ కార్యకర్తల సంబరాలు అంబరాన్నంటాయి. ఇప్పటివరకు కావలిలో ఎవరు సాధించలేని మెజార్టీ సాధించడంతో అభిమానులు సంబరాలు చేసుకున్నారు. నెల్లూరు కౌంటింగ్ కేంద్రం వద్ద టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, క్రిష్ణారెడ్డికి మిఠాయి తినిపించి అభినందించారు. కావలిలో గతంలో ఎన్నడూ లేని విధంగా మూడు,నాలుగు వార్డులు తప్ప అన్ని వార్డుల్లో మెజార్టీలు రావటంతో వార్డుల వారీగా టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు కార్యకర్తలు మిఠాయిలు పంచుకుంటూ బాణసంచా కాల్చారు. వైకుంఠపురం, జనతాపేటలో మహిళలు, పురుషులు వేర్వేరుగా కేక్‌లు కట్ చేసుకుని సంబరాలు జరుపుకున్నారు. బీజేపీ ఆధ్వర్యంలో కూడా సంబరాలు జరిపారు.

కావలిటౌన్ : కావ్య విజయంతో టీడీపీ జిల్లా రైతు ఉపాధ్యక్షుడు బొట్లగుంట శ్రీహరి నాయుడు ఆధ్వర్యంలో మంగళవారం ముసునూరులో పెద్దఎత్తున విజయోత్సవాలు నిర్వహించారు. బాణసంచా కాల్చి 30కేజీల కేక్‌ను కట్ చేసి నేతలు, కార్యకర్తలకు తినిపించారు. కార్యక్రమంలో నేతలు శశినాయుడు, మాల్యాద్రి, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

కావలి రూరల్: టీడీపీ నేత కావ్య క్రిష్ణారెడ్డి గెలుపుతో మండలంలోని 17 పంచాయతీల్లో పార్టీ నేతలు మంగళవారం సంబరాలు చేసుకున్నారు. కొత్తపల్లిలో తెలుగు యువత ఆధ్వర్యంలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్, కావ్య క్రిష్ణారెడ్డి ఫొటోలు, పార్టీ జెండాలతో తయారు చేసిన కేక్‌ను కట్ చేశారు. అనంతరం మిఠాయిలు పంచిపెట్టారు. అలాగే ముసునూరులోని బ్రహ్మంగారిగుడి ఎదురుగా ఉన్న ఫ్యాన్సీ షాపు నిర్వా హకుడు కోడెల క్రిష్ణ కేక్ కట్ చేసి సంబరాలు చేశా రు. ముసునూరు కమ్మపాలెంలోని నేతలకు విందు భోజనాలు ఏర్పాటు చేశారు.అనేక చోట్ల బైక్ ర్యాలీల తో విజయోత్సవాలు జరిపారు.

అల్లూరు : మంగళవారం వెలువడిన ఎన్నికల ఫలితాల్లో ఊహించని విజయాన్ని కైవసం చేసుకోవడంతో తెలుగు తమ్ముళ్ల సంతోషానికి అవధులు లేవు. కావలి అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి గెలుపొందడంతో సంతోషం మరింత రెట్టింపయింది. కూటమి అభ్యర్థులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కావ్య కృష్ణారెడ్డిలకు మండలంలో మెజార్టీని తీసుకురావడంలో బీద రవిచంద్ర, బీద గిరిధర్‌ల కృషి మరువలేనిదని కార్యకర్తలు పేర్కొన్నారు.

బిట్రగుంట : బోగోలు మండల టీడీపీ కార్యాలయ ఆవరణంలో మండల కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరావు ఆధ్వర్యంలో స్థానిక టీడీపీ నేతలు కావ్య క్రిష్ణారెడ్డి గెలుపొందిన సందర్భంగా మంగళవారం సం బరాలు జరుపుకున్నారు. తెలుగు తమ్ముళ్లు ఒకరికి ఒకరు మిఠాయిలు పంచుకున్నారు. ఓట్ల లెక్కింపు సందర్భంగా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కావలి రూరల్ సీఐ నాగభూషణం, ఎస్సై బోజ్యా, సిబ్బందితో ఉదయం నుంచి 144 సెక్షన్ విధించారు. పలు పంచాయతీల్లో టీడీపీ నేతలు మిఠాయిల పంపిణీ చేసి, బాణసంచా కాల్చుతూ సంబరాలు జరుపుకున్నారు.కావ్య విజయంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు.



కావలిలో సంబరాలు చేసుకుంటున్న కార్యకర్తలు



అల్లూరులో విజయోత్సవాలు



బిట్రగుంటలో...

కందుకూరు చరిత్రను తిరగరాసిన టీడీపీ

- రెండు దశాబ్దాల తరువాత 'దేశం' జెండా రెపరెపలు
- భారీ మెజారిటీతో ఇంటూరి ఘనవిజయం
- అన్ని మండలాల్లోనూ ఆధిక్యత
- పట్టణ ఓటర్ల మద్దతు కూడా నాగేశ్వరరావుకే..

కందుకూరు, జూన్ 4: కందుకూరు ఎమ్మెల్యేగా టీడీపీ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు ఘనవిజయం సాధించారు. యువకుడిగా రాజకీయ ప్రవేశంచేసి తొలిసారి ఎమ్మెల్యేగా పోటీచేసిన ఇంటూరి నియోజకవర్గ చరిత్రను తిరగరాసేలా అన్ని రికార్డులను బద్దలుకొట్టారు ఓట్ల లెక్కింపు ప్రారంభమైనప్పటి నుంచి టీడీపీ స్పష్టమైన ఆధిక్యతను కొనసాగిస్తూ రౌండ్‌రౌండ్‌కు మెజారిటీ పెంచుకుంటూ ఘనవిజయం వైపు దూసుకుపోయింది. వైసీపీకి పట్టున్న ప్రాంతాలుగా అంచనా వేసిన చోట్ల కూడా టీడీపీ ఆధిక్యతను ప్రదర్శించటం ద్వారా కందుకూరు మున్సిపాలిటీలోను, ఐదు మండలాల్లోను ఆధిక్యత సాధించింది.



● పలు రికార్డులు బద్దలు

నియోజకవర్గ చరిత్రలో పలు రికార్డులను ఈ ఎన్నికల్లో ఇంటూరి బద్దలు కొట్టారు. నియోజకవర్గంలో ఇప్పటివరకు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీగా తాజా మాజీఎమ్మెల్యే మానుగుంట మహీధరరెడ్డికి లభించిన 14936 ఓట్ల మెజారిటీ నమోదై ఉండగా, ఈ ఎన్నికల్లో పోస్టల్ బ్యాలెట్లను మినహాయించి ఇంటూరికి 17813 ఓట్ల మెజారిటీ లభించింది. పోస్టల్ బ్యాలెట్లలో నాగేశ్వరరావుకు 745 మెజారిటీ వచ్చింది. ఈ మెజారిటీ నియోజకవర్గ చరిత్రలో రికార్డు మెజారిటీగా నిలిచింది. ఇక టీడీపీ ఆవిర్భావం తర్వాత ఏ అసెంబ్లీ ఎన్నికల్లోను కందుకూరు మున్సిపాలిటీలో టీడీపీకి ఆధిక్యత రాలేదు. చరిత్రను తిరగరాస్తూ ఈ ఎన్నికల్లో మున్సిపాలిటీలో 7333 ఓట్ల భారీ ఆధిక్యత లభించగా, అలాగే ఎన్నడూ టీడీపీకి మెజారిటీ రాని గుడ్లూరు మండలంలో కూడా ఈ విడత 440 ఓట్ల మెజారిటీని పార్టీ కైవసం చేసుకుంది. పార్టీ ఆవిర్భావం తర్వాత 1994,1999లో రెండు విడతలు మినహా ఎన్నడూ విజయం సాధించకపోగా 20 ఏళ్ల తర్వాత ఇంటూరి ఘనవిజయం సాధించారు. ఈ నియోజకవర్గంలో ఇంతవరకు మూడు కుటుంబాల మధ్యే ఎమ్మెల్యే పదవి దోబూచులాడగా మొదటిసారిగా రాజకీయనేపథ్యం లేని కుటుంబం నుంచి ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చిన ఇంటూరి ఘనవిజయం సాధించటం మరో రికార్డుగా నిలిచింది.

కందుకూరు ఎమ్మెల్యే ప్రొఫైల్

పేరు : ఇంటూరి నాగేశ్వరరావు, **భార్య :** ఇంటూరి సౌజన్య
సంతానం : ఇద్దరు కుమారులు, **వయసు :** 47 సంవత్సరాలు
వృత్తి : కన్‌స్ట్రక్షన్స్ రంగం
ప్రత్యక్ష రాజకీయ ప్రవేశం : 2009 నుంచి క్రియాశీల రాజకీయాల్లో ఉన్నారు. 2013లో ఆయన సతీమణి ఇంటూరి సౌజన్య వలేటివారిపాలెం మండలం బడేవారిపాలెం పంచాయతీ సర్పంచిగా విజయం సాధించారు. 2022లో ఇంటూరి కందుకూరు టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జిగా బాధ్యతలు చేపట్టారు.

ఊరూరా టీడీపీ విజయోత్సవాలు

కందుకూరు, జూన్ 4: నియోజకవర్గంలో రెండు దశాబ్దాల తర్వాత టీడీపీ ఘనవిజయం సాధించటంతో గ్రామగ్రామాన, వీధివీధినా సంబరాలు అంబరాన్నంటాయి. ఎవరికి వారు ఎక్కడికక్కడ కేకులు కట్‌చేసి, బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. స్థానిక టీడీపీ కార్యాలయం వద్ద మంగళవారం సాయంత్రం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. పట్టణంలోని అనేక ప్రాంతాలలో పెద్దఎత్తున యువకులు బాణసంచా కాల్చి స్వీట్లు పంచిపెట్టారు. పట్టణంలోని కోవూరు రోడ్డు, సాయినగర్, తూర్పుపాలెం, పోతురాజుమిట్ట సెంటర్, త్యాగరాజస్వామి గుడి, కోటారెడ్డి నగర్ తదితర ప్రాంతాలలో విజయోత్సవాలు మిన్నంటాయి. పోతురాజుమిట్ట వద్ద గుర్రంవారిపాలెం, వరపర్లపాలెం యూత్ ఆధ్వర్యంలో 101 కొబ్బరికాయలు కొట్టి విజయోత్సవం జరుపుకున్నారు. విప్పగుంట రోడ్డులోని అంజనేయస్వామి గుడి, పంచాయతీరాజ్ ఆఫీసు బైపాస్ రోడ్డులోని ఆంజనేయ స్వామి గుడివద్ద స్థానికులు కొబ్బరికాయలు కొట్టి సంబరాలు చేసుకున్నారు.

లింగసముద్రం : టీడీపీ కూటమి విజయం సాధించడంతో స్థానిక టీడీపీ నేతలు అడపా రంగయ్య, అడపా నర్సయ్య, కిలారి రమణయ్య, కె యశ్వంత్, పెద సత్యం, గోపి, విష్ణు, రాఖీ తదితరులు మంగళవారం సాయంత్రం బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. జై చంద్రబాబు, జై పవన్ కళ్యాణ్ అంటూ నినాదాలు చేశారు.అలాగే జంపాలవారిపాలెంలో టీడీపీ నాయకులు జంపాల శివప్రసాద్, జంపాల శ్రీనివాసులు ఆధ్వర్యంలో గ్రామం నుంచి లింగసముద్రం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు.అలాగే మండలంలోని పలు గ్రామాలలో టీడీపీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు.

ఉలవపాడు : మండలంలో టీడీపీకి ఊహించని మెజారిటీ వచ్చింది. 20 ఏళ్ల తరువాత టీడీపీ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు భారీ మెజారిటీతో గెలవడంతో మండలంలోని తెలుగు తమ్ముళ్లు రంగులు చల్లుకుంటూ, బాణసంచా కాల్చారు. ఉలవపాడు ఎస్సీ కాలనీలోని మహిళలు, యువకులు ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద టెంకాయలు కొట్టారు. కొల్లూరుపాడు ఎస్సీ కాలనీలో కూడా టీడీపీ శ్రేణులు పోలేరమ్మ గుడి వద్ద టెంకాలు కొట్టారు.

లింగసముద్రం: మండలంలోని 16 గ్రామ పంచాయతీల్లో ప్రజలు కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావుకు బ్రహ్మరథం పట్టారు. మండలంలోని మొత్తం 30,953 ఓట్లకుగాను 28,015 ఓట్లు పోలయ్యాయి. ఇందులో కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు 15,020 ఓట్లు సాధించగా, వైసీపీ అభ్యర్థి బుర్రా మధుసూదన్ 12,129 ఓట్లను దక్కించుకున్నారు.దీంతో నాగేశ్వరరావుకు 2,891 ఓట్ల మెజారిటీ వచ్చింది. మండలంలో టీడీపీకి భారీ మెజారిటీ రావడంతో పార్టీ శ్రేణులు సంబరాల్లో మునిగిపోయారు.



లింగసముద్రంలో బాణసంచా కాలుస్తూ సంబరాలు చేసుకుంటున్న టీడీపీ శ్రేణులు

వలేటివారిపాలెం: మండలంలో ఎన్డీఏ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరావుకు 2756 ఓట్ల మెజారిటీ లభించింది. మండలంలోని 21 గ్రామ పంచాయతీల్లో మొత్తం 35,265 ఓట్లకు గానూ 31,992 ఓట్లు పోలయ్యాయి. అందులో నాగేశ్వరరావుకి 15996 ఓట్లు రాగా, వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బుర్రా మధుసూదన్‌యాదవ్‌కు 13246 ఓట్లు లభించాయి దీంతో నాగేశ్వరావుకు 2756 ఓట్ల మెజారిటీ లభించింది. చుండి గ్రామ చరిత్రలో ఇప్పటివరకూ టీడీపీకి మెజారిటీ లభించలేదు. ఇప్పుడు జరిగిన ఎన్నికలల్లో 170 ఓట్లు టీడీపీకి మెజారిటీ రావడం విశేషం. కాగా ఎన్డీఏ కూటమి విజయకేతనం ఎగురవేయడంతో వలేటివారిపాలెంలో టీడీపీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు టీడీపీ కార్యకర్తలు టపాసులు కాల్చి హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.

గుడ్లూరు : కందుకూరు ఎమ్మెల్యేగా ఇంటూరి నాగేశ్వరరావు అత్యధిక మెజారిటీ గెలవడంతోపాటు రాష్ట్రంలో కూటమి అధికారంలోకి రావడంతో గుడ్లూరు మండలంలో మంగళవారం రాత్రి తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. బాణసంచాకాల్చి విజయోత్సవాలు జరిపారు. గుడ్లూరు మండలం మొత్తంలో 2150 ఓట్ల ఆధిక్యత టీడీపీకి వచ్చింది. మునుపెన్నడూలేని విధంగా మెజార్టీ మండల టీడీపీ నాయకులు ఆనందం వ్యక్తంచేశారు.



ఉలవపాడు అంబేడ్కర్ నగర్‌లో విజయోత్సవం జరుపుకుంటున్న టీడీపీ శ్రేణులు



గుడ్లూరులో సంబరాలు చేసుకుంటున్న కూటమి నాయకులు

ఐదోసారి గొట్టిపాటి విజయదుందుభి

● అద్దంకిని అడ్డాగా మార్చుకున్న రవికుమార్



అద్దంకి, జూన్ 4 : గత ఐదు సార్వత్రిక ఎన్నికలను పరిశీలిస్తే ప్రత్యర్థి ఎవరైనా, పార్టీ ఏదైనా విజయం మాత్రం గొట్టిపాటి రవికుమార్‌దేగా మారింది. 2004లో రాజకీయ ప్రవేశం చేసిన గొట్టిపాటి రవికుమార్ ఇప్పటికి ఐదు సార్లు పోటీ చేసి ఐదు సార్లు విజయం సాధించారు. రెండు సార్లు కాంగ్రెస్ పార్టీ తరపున, ఒక సారి వైసీపీ తరపున, రెండుసార్లు టీడీపీ తరపున పోటీ చేసి విజయం సాధించారు. 2004లో మార్టూరు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున తొలిసారి పోటీ చేసి పెద్దనాన్న గొట్టిపాటి హనుమంతరావు కుమారుడు నర్సయ్యపై 13,806 ఓట్ల మెజార్టీతో తొలివిజయం సాధించారు. 2009 నాటికి మార్టూరు నియోజకవర్గం రద్దు కావడంతో కాంగ్రెస్ పార్టీ తరపున అద్దంకి నియోజకవర్గం నుంచి పోటీ చేసిన అప్పటి సిట్టింగ్ ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తిపై 15,764 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 2014లో వైసీపీ తరపున గొట్టిపాటి పోటీచేసి టీడీపీ తరపున పోటీ చేసిన కరణం వెంకటేష్‌పై 4,235 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 2015లో వైసీపీకి రాజీనామా చేసి అప్పటి అధికారపార్టీగా ఉన్న టీడీపీలో చేరారు. 2019లో టీడీపీ తరపున పోటీ చేసిన గొట్టిపాటి రవికుమార్ వైసీపీ తరపున పోటీ చేసిన బాచిన చెంచుగరటయ్యపై 12,991 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి గొట్టిపాటి రవికుమార్ ఆర్థిక మూలాలపై దెబ్బకొట్టినా బెదరకుండా నిలబడ్డారు. 2024లో టీడీపీ తరపున రెండవ సారి పోటీ చేసి వైసీపీ అభ్యర్థి పాణెం హనిమిరెడ్డిపై భారీ మెజార్టీ తో విజయాన్ని కైవసం చేసుకున్నారు.

గత ఐదు సార్వత్రిక ఎన్నికలను పరిశీలిస్తే ఐదుసార్లు కొత్త అభ్యర్థులతో తలపడడం విశేషం. 2004లో మార్టూరు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసి వరుసకు సోదరుడైన గొట్టిపాటి నర్సయ్య, 2009లో అద్దంకి నియోజకవర్గం నుంచి అప్పటి టీడీపీ సిట్టింగ్ ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తిపై, 2014లో కరణం కుమారుడు వెంకటేష్‌పై, 2019లో వైసీపీ తరపున పోటీ చేసిన బాచిన గరటయ్యపై విజయం సాధించారు. 2024లో పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గం నుంచి వచ్చి పోటీ చేసిన పాణెం చినహనిమిరెడ్డిపై విజయం సాధించారు. ఇలా పోటీ చేసి గెలిచిన ఐదు సార్లు ప్రత్యర్థులు మాత్రం వేర్వేరుగా ఉన్నారు.

పార్టీ ఏదైనా విజయం గొట్టిపాటిదే

గొట్టిపాటి రవికుమార్ ఏ పార్టీ తరపున పోటీ చేసినా గెలుపు మాత్రం గత ఐదు సార్లూ ఆయననే వరించింది. ఐదు సార్లులో రెండు సార్లు కాంగ్రెస్, ఒక సారి వైసీపీ, రెండు సార్లు టీడీపీ తరపున విజయం సాధించారు. కాంగ్రెస్ పార్టీ తరపున 2004లో మార్టూరు నుంచి పోటీ చేసి గెలుపొందిన గొట్టిపాటి రవికుమార్, మార్టూరు నియోజకవర్గం రద్దు కావటంతో అద్దంకి నుంచి 2009లో కాంగ్రెస్ పార్టీ తరపునే పోటీ చేసి విజయం సాధించారు. అప్పటి నుంచి అద్దంకి నియోజకవర్గంలో తనకంటూ ప్రత్యేకంగా ఒక వర్గంను తయారు చేసుకున్న గొట్టిపాటికి ఎదురు లేకుండా పోయింది. నియోజకవర్గం మొత్తం మీద అన్ని గ్రామాలలో తనకంటూ వ్యక్తిగతం గా ఓ వర్గం ఉన్నారు. ఈ నేపథ్యంలోనే 2014లో వైసీపీ తరపున పోటీ చేసినా, 2019లో టీడీపీ తరపున పోటీ చేసినా, 2024లో రెండవసారి టీడీపీ తరపున పోటీ చేసినా విజయం సాధించరని చెప్పవచ్చు. ఏ పార్టీలో ఉన్నా ఆ పార్టీ నేతలు, కార్యకర్తలతో పాటు తనవర్గానికి చెందిన నేతలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతుండటంతో గొట్టిపాటి వరుస విజయాలను సులువు గా సొంతం చేసుకునే విధంగా దోహదపడిందన్న అభిప్రాయం నెలకొంది.



ధ్రువీకరణపత్రం అందుకుంటున్న దామచర్ల

నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకుంటా

● ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల

ఒంగోలు(కార్పొరేషన్), జూన్ 4: ఎన్నికల్లో తనపై న మ్మకముంచి అత్యధిక మెజారిటీతో గెలిపించిన ఒంగోలు నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని, ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి రుణం తీర్చుకుంటానని ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక రైజ్ ఇంజనీరింగ్ కళాశాలలోని కౌంటింగ్ కేంద్రంలో ఓట్లు లెక్కింపు ప్రక్రియ ముగిసిన తర్వాత ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో సైకో పాలనకు ప్రజలు చరమ గీతం పాడారన్నారు. గడిచిన ఐదేళ్ళలో అనేక అ రాచకాలు చేసిన వైసీపీకి, ఆ పార్టీ అభ్యర్థులకు ప్రజలు డిపాజిట్‌లు కూడా దక్కనీయలేదని, కనీసం ప్రతిపక్ష పాత్ర కూడా పోషించే పరిస్థితి లేదని దామచర్ల చెప్పారు. విజ్ఞులైన ఓటర్లు ఇచ్చిన తీర్పు వైసీపీకి తగిన గుణపాఠమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ విజయం సాధించడం విజన్ కలిగిన చంద్రబాబు పాలనకు నిదర్శనమన్నారు. సీఎంగా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో నియోజకవర్గ అభివృద్ధికి శక్తి వంచనలేకుండా కృషి చేస్తానని, తనపై నమ్మకముంచి గెలిపించిన ప్రతి ఓటరుకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు దామచర్ల వెల్లడించారు.



విజయసంకేతం చూపుతున్న బీఎన్

అరాచక పాలనపై తిరగబడ్డ జనం : ఎమ్మెల్యే బీఎన్

ఒంగోలు, జూన్ 4(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో జగ న్ నేతృత్వంలో సాగిన వైసీపీ అరాచక పాలనపై జనం తిరగబడ్డారని టీడీపీ ఎస్ఎన్‌పాడు నియో జకవర్గ ఎమ్మెల్యే బీఎన్.విజయ్‌కుమార్ పేర్కొన్నా రు. అందుకు నిదర్శనమే ఈ ఎన్నికల్లో టీడీపీ కూటమి ఘన విజయమని, అదేకోవలో తాను భారీ మెజార్టీతో సంతనూతలపాడు ప్రజలు తనను గెలి పించారన్నారు. మంత్రి మేరుగ నాగార్జునపై 30,385 ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొందిన అనంత రం స్థానిక రైజ్ ఇంజనీరింగ్ కళా శాలలోని కౌంటింగ్ కేంద్రం వద్ద బీఎన్ మీడియాతో మాట్లాడారు. ఐదేళ్లపాటు రాష్ట్రంలో అవినీతి, అరాచక పాలన రాజ్యమేలిందన్నా రు. తాము అంచనా వేసిన దాని కన్నా చాలా ఎక్కువ ఆగ్రహం ప్రజల్లో ఉందన్న విషయం ఈ ఫలితాలతో స్పష్టంగా అర్థం అయి oదన్నారు. నియోజకవర్గ ప్రజల తో నిరంతరం తాను కలిసిమెలిసి ఉండటం, టీడీపీ కార్యకర్తల శ్ర మ, జనసేన మద్దతు తన విజ యానికి కారణమని పేర్కొన్నారు. ఘనవిజయం చేకూర్చిన ప్రజల కోసం మరింత ఉత్సాహంగా పని చేస్తానని, నియోజకవర్గ అభివృ ద్ధి, ప్రజాసమస్యలు పరిష్కారాని కి కృషి చేస్తానన్నారు. కార్యకర్తల శ్రమ, ప్రజల అభిమానం మరిచి పోలేనన్నారు. కాగా ఒంగోలులోని బీఎన్ కార్యాలయానికి భారీగా పార్టీ శ్రేణులు తరలివచ్చి ఆయన కు శుభాకాంక్షలు తెలిపారు.

మాగుంట కార్యాలయం వద్ద కోలాహలం

ఒంగోలు(కలెక్టరేట్), జూన్ 4 : ఒంగోలు పార్లమెంట్ తెలుగు దేశం పార్టీ అభ్యర్థి మాగుంట శ్రీ నివాసులురెడ్డి కౌంటింగ్‌లో అ ధిక్యంతో కొనసాగుతుండటంతో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఆయన అభిమానులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలతో స్థానిక రామనగర్‌లోని మాగుంట కార్యా లయం వద్ద కోలహలం నెలకొం ది. ఓట్ల లెక్కింపులో ప్రతి రౌం డ్‌లో మాగుంట అధిక్యంతో కొన సాగడం, జిల్లాలోని పలు నియో జకవర్గాల్లో టీడీపీ అభ్యర్థులు గె లుపొందడంతో మాగుంట కార్యా లయంలో సంబరాలు అంబరా న్ని అంటాయి. ఓట్ల లెక్కింపు జ రుగుతున్న రైజ్ కళాశాల వద్ద శాసనసభ్యులుగా గెలుపొందిన వారు మాగుంటను కలిసి అభిన oదించారు. అంతకుముందు విజయం సాధించి ఎమ్మెల్యేలను మా గుంట అభినందించారు.



డిక్లరేషన్ ఫాం అందుకుంటున్న అశోక్‌రెడ్డి

వైసీపీ కంచుకోటలో టీడీపీ పాగా

● ఉత్కంఠ పోరులో అశోక్‌రెడ్డి జయకేతనం ● 25 ఏళ్ల తరువాత గెలిచిన టీడీపీ ● పోస్టల్‌బ్యాలెట్ ఆధిక్యతతో గెలుపు

గిద్దలూరు, జూన్ 4 : వైసీపీ కంచుకోట గిద్దలూరు నియోకవర్గంలో టీడీపీ పాగా వేసింది. ఆ పార్టీ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి ఉత్కంఠ పోరులో విజయం సాధించారు. 25 ఏళ్ల తరువాత నియోజకవర్గంలో మళ్లీ టీడీపీ జెండా రెపరెపలాడింది. 1999లో పిడతల విజయ్‌కుమార్‌రెడ్డి టీడీపీ తరపున గెలుపొంది కొద్ది కాలానికే గుండెపోటుతో మృతిచెందగా ఆ తరువాత ఆయన సతీమణి సాయికల్పనరెడ్డి ఉపఎన్నికలో గెలుపొందారు. ఆ తరువాత పోటీ జరిగిన ప్రతిసారి తెలుగుదేశం అభ్యర్థులు పరాజయం పాలవుతూనే ఉన్నారు. 1999 తరువాత మళ్లీ 2024లో వైసీపీ కంచుకోటను బద్దలు కొట్టి ముత్తుముల అశోక్‌రెడ్డి టీడీపీ జెండాను రెపరెపలాడించారు. స్థానిక నినాదంతో బరిలోకి దిగిన అశోక్‌రెడ్డి గత టీడీపీ హయాంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నపుడు చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించి ఓట్లు అడిగారు. భవిష్యత్తులో తాను చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు తెలియజేసి వారి మెప్పు పొందారు. అందుకే గత ఎన్నికలలో ఇక్కడి నుంచి 81వేల భారీ మెజారిటీతో ఓటమి పాలైనప్పటికీ ఈ పర్యాయం ఆ లోటు పూడ్చుకొని విజయం సాధించారు. మూడేళ్లుగా నియోజకవర్గంలోని ప్రతి పంచాయతీ నుంచి వైసీపీ నుంచి టీడీపీలోనికి వలసల పరంపర కొనసాగింది. ఆయన గతంలో ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో కేవలం రూ.6 కోట్లు వెచ్చించి గుండ్లమోటు ప్రాజెక్టు వద్ద 15 డీప్‌బోర్లు వేయించి అక్కడి నుంచి ప్రత్యేక పైపులైన్ ద్వారా గిద్దలూరు పట్టణ ప్రజలకు నీరు అందించే ప్రాజెక్టును అశోక్‌రెడ్డి తన హయాంలోనే పూర్తి చేశారు. ఆ ప్రాజెక్టు పుణ్యమా అని పట్టణంలోని చాలా ప్రాంతాలకు నేటికీ నీటి సమస్య రాకుండా ప్రజల గొంతు తడుస్తోంది. పట్టణంలోని 1408 పేద కుటుంబాలకు సొంత ఇంటి కలను నెరవేర్చేందుకు కెఎస్‌పల్లి రోడ్డులో టిడ్కో హౌస్‌ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. 90శాతం పనులు కూడా పూర్తయ్యాయి. ఇంతలో వైసీపీ ప్రభుత్వం రావడం, టీడీపీ పథకాలకు నిధులు ఆపివేయడంతో నేడు అవి మొండి గోడలుగా మిగిలాయి. దాంతో ఈ గృహాల లబ్దిదారులందరూ కసిగా వైసీపీని వ్యతిరేకించి అశోక్‌రెడ్డికి ఓట్లు వేశారు. అలాగే నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు వీలుగా తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో రూ.200 కోట్లు మంజూరు చేయించగా వైసీపీ ప్రభుత్వం ఈ నిధుల ను కూడా ఆపివేసింది. రూ.80 కోట్ల వ్యయంతో గిద్దలూరు పట్టణ ప్రజలకు రామన్నకతువ ద్వారా నీరు అందించే ప్రాజెక్టుకు అరకొర నిధులు కేటాయించడంతో ఈ ఐదేళ్లుగా నత్తనడకన పనులు జరుగుతూనే ఉన్నాయి. సగిలేరు ముంపు నుంచి పట్టణ ప్రజలను కాపాడేందుకు రూ.14 కోట్లు మంజూరు చేయించగా ఈ నిధులను కూడా వైసీపీ ప్రభుత్వం రద్దు చేసింది. బీసీభవన్‌లు, అంబేద్కర్ భవన్‌లు, కాపు భవన్‌లు మంజూరు చేయించగా నిధులను రద్దు చేయించింది. దీంతో వైసీపీకి వ్యతిరేకంగా ప్రజలు అశోక్‌రెడ్డికి జైకొట్టారు.

131 పోలింగ్ కేంద్రాలలో మెజారిటీ

గిద్దలూరు టౌన్ : నియోజకవర్గంలో టీడీపీ అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి 131 పోలింగ్ బూతులలో మెజారిటీ సాధించారు. మొత్తం 284 పోలింగ్ బూతులు ఉండగా ఇందులో 131 కేంద్రాల్లో ముత్తుముల అశోక్‌రెడ్డికి మెజారిటీ లభించింది. ఇందులో నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలలో అత్యధిక కేంద్రాల్లో అశోక్‌రెడ్డిని ప్రజలు అపూర్వంగా ఆదరించారు. కేవలం రెండు బూతులలో మాత్రమే సమాన ఓట్లు వచ్చాయి.

అంబరాన్నంటిన సంబరాలు

టీడీపీ అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి విజయం సాధించినట్లు ఒంగోలు నుంచి సమాచారం అందగానే టీడీపీ శ్రేణులు గిద్దలూరులో టపాసులు కాల్చి తమ ఆనం దం పంచుకున్నారు. ఒకరికొకరు స్వీట్లు తినిపించుకుంటూ తమ ఆనందాన్ని పంచుకున్నారు. నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలలో, ముఖ్యగ్రామాలలో ప్రజలతో కలిసి టీడీపీ శ్రేణులు విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు.

విజయంలో పాత్ర

టీడీపీ అభ్యర్థి అశోక్‌రెడ్డి విజయంలో ప్రధానంగా గిద్దలూరు మున్సిపాలిటీ, అలాగే కంభం మండల మెజారిటీలే విజయతీరాలకు చేర్చాయి. మిగిలిన మండలాల్లో వైసీపీకి మెజారిటీలు వచ్చినప్పటికీ గిద్దలూరు మున్సిపాలిటీ, అలాగే కంభం మండలంతోపాటు కొమరోలు, రాచర్ల, బేస్తవారపేట, కంభం పట్టణాల్లో మెజారిటీ కూడా ఆయన గెలుపుకు దోహదం చేశాయి. పట్టణ ప్రాంతంలో టీడీపీ హవా కొనసాగగా గ్రామీణ ప్రాంతాల్లో మాత్రం వైసీపీ, టీడీపీలు పోటాపోటీగా నిలిచాయి. చివరకు పోస్టల్ బ్యాలెట్లు, సర్వీసు ఓటర్ల మద్దతుతో అశోక్‌రెడ్డి రెండవ పర్యాయం విజయం సాధించారు.

ప్రతి రౌండ్‌లోనూ ఉత్కంఠ

గిద్దలూరు : గిద్దలూరు అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి 21 రౌండ్లు ఉండగా 11 రౌండ్లలో టీడీపీ అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డికి ఆధిక్యత లభించింది. తీవ్ర ఉత్కంఠగా సాగిన ఈ పోటీలో ఇరుపార్టీల నాయకులు, కార్యకర్తలతోపాటు ప్రజలు కూడా విజయం కోసం ఎదురు చూశారు. పార్టీ శ్రేణులైతే నరాలు తెగే టెన్షన్‌తో ఉదయం నుంచి సాయంత్రం వరకు గడిపారు. చివరకు విజయం అశోక్‌రెడ్డిని వరించింది. 1వ రౌండ్‌లో వైసీపీకి 692 ఓట్లు, 2వ రౌండ్‌లో 1722 ఓట్లు వైసీపీకి లభించగా 3వ రౌండ్‌లో టీడీపీకి 11 ఓట్లు, 4వ రౌండ్‌లో 658 ఓట్లు, 5వ రౌండ్‌లో 611 ఓట్లు, 6వ రౌండ్‌లో 1581 ఓట్లు, 7వ రౌండ్‌లో 324 ఓట్లు టీడీపీకి ఆధిక్యత లభించింది. 8వ రౌండ్‌లో వైసీపీకి 1389 ఓట్లు, 9వ రౌండ్‌లో 963 ఓట్లు, 10వ రౌండ్‌లో 820 ఓట్లు ఆధిక్యత లభించింది. 11వ రౌండ్‌లో టీడీపీకి 138 ఓట్లు మెజారిటీ లభించగా 12వ రౌండ్‌లో వైసీపీకి 778 ఓట్ల మెజారిటీ వచ్చింది. 13వ రౌండ్‌లో టీడీపీకి 1082 ఓట్లు, 14వ రౌండ్‌లో 1964 ఓట్లు, 15వ రౌండ్‌లో 1115 ఓట్లు, 16వ రౌండ్‌లో 463 ఓట్లు మెజారిటీ లభించింది. 17వ రౌండ్‌లో వైసీపీకి 358 ఓట్లు, 18వ రౌండ్‌లో 354 ఓట్లు, 19వ రౌండ్‌లో 1315 ఓట్ల మెజారిటి వైసీపీకి లభించడంతో ఉత్కంఠ పరిస్థితులు నెలకొన్నాయి. 20వ రౌండ్‌లో టీడీపీకి 79 ఓట్ల మెజారిటీ లభించగా 21వ రౌండ్‌లో వైసీపీకి 27 ఓట్లు మెజారిటీ వచ్చింది.

పోస్టల్ బ్యాలెట్లు, హోం ఓటింగ్, సర్వీసు ఓట్ల లెక్కింపులో అత్యధిక ఓట్లు టీడీపీకి రావడంతో 973 ఓట్ల మెజారిటీతో టీడీపీ అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి విజయం సాధించారు. రౌండ్ రౌండ్‌కు మెజారిటీలు ఇరుపార్టీల వైపు దోబూచులాడాయి. ఒక దశలో 14వ రౌండ్ పూర్తయ్యే వరకు టీడీపీ, వైసీపీ అభ్యర్థుల మధ్య గెలుపు వ్యత్యాసం కేవలం ఐదు ఓట్లే ఉన్నాయి. దీంతో అందరిలోనూ టెన్షన్ నెలకొంది. ఆ తరువాత టీడీపీ పుంజుకొని వరసగా మెజారిటీలు సాధించడం, పోస్టల్ బ్యాలెట్లలోనూ మెజారిటీ రావడంతో అశోక్‌రెడ్డి విజయం సాధించారు.

నారాయణరెడ్డి ఘన విజయం

● మార్కాపురం నుంచి మరోసారి జయకేతనం ● మూడు రౌండ్లు మినహా అన్నిటా ఆధిక్యం



మార్కాపురం, జూన్ 4: మార్కాపురం అసెంబ్లీ నియోజక వర్గంలో టీడీపీ అభ్యర్థి కందుల నారాయణరెడ్డి ఘన విజయం సాధించారు. ఒంగోలులోని రైజ్ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం ఓట్ల లెక్కింపు నిర్వహించారు. మొత్తం 27 మంది అభ్యర్థులు పోటీ పడ్డారు. టీడీపీ అభ్యర్థి కందుల నారాయణరెడ్డి, వైసీపీ అభ్యర్థి అన్నా రాంబాబు మధ్య ప్రధాన పోటీ నెలకొంది. నియోజకవర్గంలోని మార్కాపురం మున్సిపా లిటీ, మండలం, తర్లుపాడు, కొనకనమిట్ల, పొదిలి నగర పంచాయతీల పరిధిలో 257 పోలింగ్ కేంద్రాలలో 2,14,608 ఓట్లకు గాను 1,87,952 ఓట్లు పోలయ్యాయి. 14 టేబుళ్లపై మొత్తం 19 రౌండ్లలో ఓట్ల లెక్కింపు నిర్వహించగా, నారాయణరెడ్డి 16 రౌండ్లలో ఆధిక్యత ప్రదర్శించారు. కేవలం 3 రౌండ్లలో మాత్రమే వైసీపీ అభ్యర్థి అన్నా వెంకట రాంబాబు ఆధిక్యత కనబర్చారు.

మొత్తం 1,87,952ఓట్లు పోల్‌కాగా టీడీపీ అభ్యర్థి కందుల నారాయణ రెడ్డికి 97,365 ఓట్లు పోలయ్యాయి. వైసీపీ అభ్యర్థి అన్నా వెంకట రాంబాబుకు 83,948 ఓట్లు పోలయ్యాయి. పోస్టల్ ఓట్లలో కూడా స్వల్ప ఆధిక్యం టీడీపీకి దక్కింది. దీంతో టీడీపీ అభ్యర్థి కందుల నారాయణ రెడ్డి వైసీపీ అభ్యర్థి అన్నా వెంకట రాంబాబుపై 13,979 ఓట్ల మెజార్టీతో విజయం సాధించాడు. పోస్టల్ జాతీయ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సయ్యద్ జావిద్ అన్వర్‌కు 2088 ఓట్లు పోలయ్యాయి. నోటాకు 1327 ఓట్లు పోలయ్యాయి. రౌండ్ల వారీగా అభ్యర్థులకు పోలైన ఓట్లు, మెజార్టీలను పరిశీలిస్తే ఇలా ఉన్నాయి.

కందులకు జై కొట్టిన పట్టణ ఓటర్లు

● రెండు మినహా అన్ని బూతుల్లోనూ సైకిల్ హవా
● పట్టణంలో టీడీపీకి 8,196 ఓట్ల మెజార్టీ

మార్కాపురం, జూన్ 4: మార్కాపురం పట్టణం టీడీపీకి మళ్లీ కంచుకోటలా నిలిచింది. గత సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ ఈ సార్వత్రిక ఎన్నికల్లోనూ పురప్రజలు టీడీపీకే పట్టంకట్టారు. టీడీపీ అభ్యర్థి కందుల నారాయణరెడ్డి విజయంలో సింహభాగం మెజార్టీ పట్టణం నుంచే వచ్చింది. పట్టణంలోని అన్ని వార్డుల్లోనూ టీడీపీ స్పష్టమైన మెజార్టీ సాధించింది. ముఖ్యంగా వైసీపీకి కంచుకోటల్లాంటి వార్డుల్లోనూ తెలుగుదేశం పాగా వేసింది. మంత్రి, ఎమ్మెల్యేలు, చైర్మన్‌లు ఉన్న వార్డుల్లోనూ టీడీపీ వందల ఓట్ల మెజార్టీ సాధించడం గమనార్హం. మొత్తం 58 పోలింగ్ కేంద్రాలు పట్టణ పరిధిలో ఉంటే 56 కేంద్రాల్లో టీడీపీ మెజార్టీ సాధించింది. వైసీపీకి 31, 50 పోలింగ్ కేంద్రాల్లో మాత్రమే వందలోపు మెజార్టీ వచ్చింది. మున్సిపాలిటీ పరిధిలో 45,473 ఓట్లు పోల్‌కాగా టీడీపీ అభ్యర్థి కందుల నారాయణరెడ్డి 25,762 ఓట్లు సాధించారు. వైసీపీ అభ్యర్థి అన్నా రాంబాబుకు 17,566 ఓట్లు వచ్చాయి. కందుల నారాయణరెడ్డికి 8,196 ఓట్ల మెజార్టీ వచ్చింది. పోలైన ఓట్లలో నారాయణరెడ్డికి 56.65 శాతం ఓట్లు రాగా, రాంబాబుకు 38.62 శాతం ఓట్లు వచ్చాయి. అదే విధంగా పట్టణ పరిధిలో కాంగ్రెస్ అభ్యర్థి జావిద్ అన్వర్ 636 ఓట్లు సాధించారు. ముస్లింలు అధికంగా ఉన్న ఆరు వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థికి ఓట్లు పడ్డాయి. నోటాకు 271 మంది ఓటేశారు. అంతేకాక ఇతర ఇండిపెండెంట్ అభ్యర్థులకు 1,238 ఓట్లు పోలయ్యాయి.

టీడీపీకే మద్దతిచ్చిన ఆర్యవైశ్యులు

మొదటి నుంచి మార్కాపురం పట్టణంలోని ఆర్యవైశ్య సామాజిక ఓటర్లు టీడీపీ అండగా ఉండేవాళ్లు. 14 వార్డుల్లో ఆర్యవైశ్యుల ఓట్లు అధికంగా ఉన్నాయి. కానీ ఈ సారి ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా ఆర్యవైశ్య సామాజిక వర్గానికి చెందిన అన్నా రాంబాబు బరిలో ఉండటంతో ఆర్యవైశ్య ఓటర్లు ఎటు మొగ్గుచూపుతారో అని అందరూ ఉత్కంఠతో ఉన్నారు. సొంత సామాజికవర్గం వ్యక్తి పోటీలోవున్నా ఆర్యవైశ్యులు టీడీపీ అభ్యర్థి కందుల నారాయణరెడ్డి వైపే నిలిచారు.

ప్రధానంగా మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ ప్రాతినిధ్యం వహిస్తున్న 6వ వార్డు పరిధిలోని పోలింగ్ కేంద్రంలో 300 పైచిలుకు మెజార్టీ టీడీపీకి వచ్చింది.

ముస్లింల వార్డుల్లోనూ సత్తాచాటిన కందుల

పట్టణంలో అందరికంటే ముస్లింల ఓట్లే అధికం. మొదటి నుంచి కాంగ్రెస్‌కు, తర్వాత వైసీపీ వైపు వారంతా మొగ్గుచూపారు. కానీ ఈ పర్యాయం ఎన్నికల్లో బీజేపీతో టీడీపీ జతకట్టినా కూడా ముస్లింలు కందుల నారాయణ రెడ్డికే మొగ్గుచూపారు.

కనిగిరిలో ఉగ్ర ఘనవిజయం

● అంబరాన్నంటిన శ్రేణుల సంబరాలు
● బాణసంచా కాల్చి, పసుపుతో గులాంలు చల్లుకున్న శ్రేణులు

కనిగిరి, జూన్ 4: కనిగిరి నియోజకవర్గంలో టీడీపీ కూటమి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి గెలుపొందారు. టీడీపీ అభ్యర్థి డాక్టర్ ఉగ్రకు 1,05,060 ఓట్లు రాగా, 1742 పోస్టల్ ఓట్లు వేశారు. వైసీపీ అభ్యర్థి దద్దాల నారాయణకు 91,140 ఓట్లు రాగా, 923 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు వేశారు. దీంతో 14,739 ఓట్లు మెజార్టీతో టీడీపీ అభ్యర్థి డాక్టర్ ఉగ్ర తన సమీప అభ్యర్థిపై విజయం సాధించారు. టీడిపి విజయం సాధించటంతో డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి కనిగిరి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జాన్‌ఇర్విన్ డిక్లరేషన్ పారం అందచేశారు.

కనిగిరిలో సంబరాలు

టీడీపీ విజయం సాధించటంతో కనిగిరి పట్టణంతో పాటు నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో టీడీపీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. స్థానిక అమరావతి గ్రౌండ్, వైఎస్సార్ రోడ్డులోని ఎన్టీఆర్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో, పట్టణంలోని ప్రతివీధిలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, శ్రేణుల సంబరాలతో పండుగ వాతావరణం చోటుచేసుకుంది. అమరావతి గ్రౌండ్‌లో తెలుగు మహిళలు, టీడీపీ నాయకులు భారీ కేకును కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టారు. బాణసంచా కాలుస్తూ, పసుపు రంగులు చల్లుకున్నారు. స్థానిక వైఎస్సార్‌రోడ్డులో ఎన్టీఆర్ అభిమానం సంఘం నాయకులు, అమరావతి గ్రౌండ్‌లో టీడీపీ శ్రేణులుకేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

కనిగిరి నగర పంచాయతీ, పామూరులో సైకిల్‌దే పైచేయి

కనిగిరి నియోజకవర్గంలో టీడీపీ కూ టమి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఘనవిజ యం సాధించారు. 15 రౌండ్లలో టీడీపీ ఆధిక్యత సాధించగా, ఐదు రౌండ్లలో మాత్రమే వైసీపీకి స్వల్ప మెజార్టీ వచ్చింది. కనిగిరి నగర పంచాయతీతో పాటు పామూరు మండలంలో సైకిల్ హవా కొనసాగింది. వైసీపీ అభ్యర్థి దద్దాల నారాయ ణకు 91,140 ఓట్లు, పోస్టల్ ఓట్లు 923 రాగా మొత్తం 92, 063 ఓట్లు వచ్చాయి. టీడీపీ అభ్యర్థి డాక్టర్ ఉగ్రనరసింహా రెడ్డికి 1,05,060 ఓట్లు, పోస్టల్ ఓట్లు 1742, మొత్తం 1,06,802 వచ్చాయి. 14,739 ఓట్ల మెజార్టీతో టీడీపీ అభ్యర్థి ఉగ్ర విజయం సాధించారు.

రౌండ్లవారీగా ఓట్ల వివరాలు ..

రౌండ్	టీడీపీ	వైసీపీ	అధిక్యత
1	4593	4668	75 (వైసీపీ)
2	4551	5138	587 (వైసీపీ)
3	5593	5412	181 (టీడీపి)
4	4605	4714	109 (వైసీపీ)
5	5266	4806	460 (టీడీపీ)
6	5157	4035	1112 (టీడీపీ)
7	4411	4107	304 (టీడీపీ)
8	4083	4266	183 (వైసీపీ)
9	6201	4595	1606 (టీడీపీ)
10	6377	3246	3131 (టీడీపీ)
11	6475	5047	1428 (టీడీపీ)
12	4984	5116	132 (వైసీపీ)
13	3525	4574	1049 (వైసీపీ)
14	4794	3702	1092 (టీడీపీ)
15	4580	3603	977 (టీడీపీ)
16	4626	4260	366 (టీడీపీ)
17	4869	4044	825 (టీడీపీ)
18	4093	3707	386 (టీడీపీ)
19	4338	3724	614 (టీడీపీ)
20	5646	4166	1480 (టీడీపీ)
21	5362	3064	2298 (టీడీపీ)
22	952	1126	174 (వైసీపీ)